ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
28-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 148 పేజీలు : 10+4 వెల : 6.5

ఎమ్మెల్యే ఈటలకు వై కేటగిరీ భద్రత 2లో

ఇక ఎరువుల బస్తాపై సబ్సిడీ వివరాలు తప్పనిసరి 7లో


మంగళవారం మధ్యప్రదేశ్ భోపాల్‌లోని రాణికమలాపతి రైల్వేస్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

## కెసిఆర్ కుమార్తె కోసమైతే బిఆర్‌ఎస్‌కు ప్రజల బాగుకోసమైతే బిజెపికి
# ఓటు వేయండి..
### 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్'లో ప్రధాని మోడీ

**భోపాల్,జూన్ 27:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె బాగుండాలంటే బిఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని, ప్రజలు బాగుండాలంటే మాత్రం బిజెపికి ఓటువేయాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లోనిర్వహించిన మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమంలో ప్రధానిమోడీ పాల్గొన్ని దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. కుటుంబ పార్టీలపై మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. అలాగే విపక్షాల భేటీపైనా ధ్వజమెత్తారు. అవినీతిపై చర్యలు తీసుకోవడంతోపాటు 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న భయంతోనే ప్రతిపక్షాలన్నీ ఒకేచోటకు చేరాయని, ఆపార్టీలన్నీ అవినీతి కుంభ కోణాలకు హామీ ఇస్తాయన్నారు. తాను మాత్రం అవినీతిపరులను వదిలిపెట్టే ప్రశ్నేలేదని ≫2

# విభేదాలతో వీధినపడొద్దు
## ఎవరెవరు ఏం చేస్తున్నారో తెలుసు..


మంగళవారం ఖర్గే, రాహుల్‌తో భేటీ అయిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు

### పార్టీ నేతలను హెచ్చరించిన రాహుల్
### కెసిఆర్‌ను గద్దె దించడమే లక్ష్యం
### రాష్ట్రంలో గెలుపుకోసం 120 రోజుల కార్యాచరణ
### తెలంగాణలోనూ కర్ణాటక వ్యూహమే
### స్ట్రాటజీ కమిటీ సమావేశంలో దిశానిర్దేశం చేసిన రాహుల్ గాంధీ

**హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల గెలుపే లక్ష్యంగా నేతలందరికి ఒక్కతాటిపై తెచ్చేందుకు ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో స్ట్రాటజీ కమిటీ సమావేశం జరిగింది. దాదాపు రెండున్నర గంటల పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చిచారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు థాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ నేతలకు దిశానిర్దేశనం చేశారు. తెలంగాణలో నేతలను ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం ఎవరెవరూ ఏం చేశారో తనకు తెలుసునన్నారు. పార్టీ అంతర్గతగ విషయాల గురించి ఎట్టి పరిస్థితుల్లో బయట మాట్లాడవద్దని నేతలకు సూచించారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. విభేదాలు ఉంటే రాష్ట్ర ఇంచార్జ్ లేదంటే తనతో మాట్లాడాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక అధిష్టానానిదే తుది నిర్ణయం అని స్పష్టం చేశారు. పార్టీ కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలన్నారు. ఢిల్లీలో గత రెండు రోజులుగా తెలంగాణ నేతలతో సమావేశం అవుతున్నారు. అన్ని విషయాలను కులంకషంగా చర్చిస్తున్నారు. పార్టీలో పదవులు, వచ్చే ఎన్నికల వ్యూహాలు, టికెట్లు, పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఇలా ప్రతి అంశంపై నేతలకు దిశానిర్దేశనం చేశారు. ఐక్యంగా పోరాడి అధికారంలోకి తీసుకురావాలని ప్రత్యేకంగా సూచించారు. ప్రతి ఒక్క ≫2


మంగళవారం మహారాష్ట్రలోని సర్కోలి సభలో సిఎం కెసిఆర్

## మాది పేదలు, దళితులు
# రైతుల టీం
### మేము ఎవరికీ ఎ లేదా బి టీం కానేకాదు
### మహారాష్ట్రలో తెలంగాణ పథకాలు అమలు చేస్తాం
### దేశంలో రైతు ప్రభుత్వం రావాలి
### సర్కోలి సభలో బిఆర్‌ఎస్ అధినేత, సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్27:** భారత రాష్ట్ర సమితి దేశంలోని రైతులందరికీ ప్రతినిధి అని బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ ఏ పార్టీకి ఏ టీమ్,బీ టీమ్ కాదని... పేద,దళిత,బీసీ,రైతుల టీమ్ అని స్పష్టం చేశారు. భారత్ పరివర్తన కోసం పుట్టిన పార్టీ బిఆర్‌ఎస్ అని, దేశాన్ని తప్పకుండా మారుస్తామని అన్నారు. ఎన్నికలలో పార్టీలు గెలవడం కాదు,ప్రజలు గెలవాలని అన్నారు. దేశంలో రైతుల ప్రభుత్వం రావాలని ఆకాక్షించారు. మహారాష్ట్ర పర్యటనలో రెండో రోజైన మంగళవారం సిఎం కెసిఆర్ పండరిపూర్‌లోని విఠలేశ్వరస్వామి.రుక్మిణీదేవిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్కోలిలో బిఆర్‌ఎస్ అధినేత,సిఎం కెసిఆర్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే దివంగత భరత్ బాల్కే కుమారుడు స్థానిక ఎన్సీపీ నేత భగీరథ బాల్కే తన అనుచరులతో కలిసి బిఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు సిఎం కెసిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సిఎం కెసిఆర్ మాట్లాడుతూ.... తెలంగాణ మాదిరిగా దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఎందుకు అభివృద్ధి సాధ్యం కాలేదని ప్రశ్నించారు. తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యం అయినప్పుడు మహారాష్ట్రలో ఎందుకు కాదని అడిగారు. వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ మహారాష్ట్ర ఇలా ఉండాల్సింది కాదని, మరింత అభివృద్ధి చెందాల్సి ఉండాలని అభిప్రాయపడ్డారు. దశాబ్దాల పాటు మహారాష్ట్రను పాలించిన కాంగ్రెస్,బిజెపిపై విరుచుకపడ్డారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు గడిచిపోయాయని,అభివృద్ధి ఎలా ఉందో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. అభివృద్ధి విషయంలో పొరుగు దేశం చైనా ఎక్కడున్నది? భారత్ ఎక్కడున్నదో చూడాలని కోరారు. తెలంగాణ సంక్షేమ ≫2

## దసరా తర్వాత అసెంబ్లీ ఎన్నికల నోటిపికేషన్?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్27:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ దసరా పండుగ రానుందని తెలుస్తోంది. ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు వారం రోజుల క్రితం రాష్ట్రంలో పర్యటించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి సహా జిల్లాల కలెక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్‌పై సంకేతాలిచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అక్టోబర్‌లో 24న దసరా పండుగ ముగిసిన తర్వాత వచ్చే అవకాశం ఉందని ఆ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల గడువు సమీపిస్తున్న వేళ అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగంలో మార్పులు,చేర్పులు జరగనున్నాయి. అధికారులు,ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌ల అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణా విధుల్లో ఉండే అధికారుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసింది. సొంత జిల్లాల్లో పని చేయరాదని, మూడేళ్లకు మించి అక్కడే కొనసాగరాదని ≫2

## పంచాయతీరాజ్ పేపర్
# గుజరాత్‌లో లీక్ హైదరాబాద్‌లో సోదాలు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** గుజరాత్ రాష్ట్ర పంచాయతీరాజ్ సెలక్షన్ బోర్డు ప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారం హైదరాబాద్‌లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రం హైదరాబాద్‌లోని బొల్లారంలో ఓ ప్రైవేట్ ప్రింటింగ్ ప్రెస్‌లో ముద్రించడంతో అక్కడ వెలుగుచూసిన పేపర్ లీక్ వ్యవహారంలో ఇక్కడి వ్యక్తులకు సంబంధాలున్నాయనే నేపథ్యంలో గుజరాత్ ఎటిఎస్ పోలీసులు మంగళవారం నగరంలోని పాతబస్తీలో పలుచోట్ల సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరి వాంగ్మూలం కూడా తీసుకున్నారని తెలిసింది. గుజరాత్‌లో సంచలనం రేపిన పంచాయితీరాజ్ సెలక్షన్ బోర్డు ప్రశ్నా పత్రం లీకేజి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజి తరహాలో ఆ రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. సాధారణంగా ఒకరాష్ట్రం నిర్వహించే కీలక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు మరో రాష్ట్రంలో ముద్రించడం ఎప్పటి నుంచో జరుగుతోంది. ఇంతకు ముందు ఉమ్మడి ఎపి హయాంలో అనేక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు కర్ణాటక, ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో ముద్రించారు. ఇందులో కొన్ని ≫2



# టమోటా @ 120!
### భారీగా పెరిగిన ధరలు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** మార్కెట్‌లో టమాటా ధరలు దారెత్తిస్తున్నాయి. రెండు వారాలుగా టమాటా ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఇటీవల కాలం వరకూ మార్కెట్‌లో కిలో టమాటా ధర 30 రూపాయలు ఉండగా, తాజాగా వీటి ధరలు భారీగా పెరిగాయి. కొన్ని ప్రాంతాల్లో కిలో 80 రూపాయలు ఉండగా, రిటైల్ మార్కెట్‌లో మాత్రం 100 రూపాయల నుండి 120 రూపాయలకు మించి విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలకు టమాటా కొనుగోలు చేయడం తలకు మించిన భారంగా తయారైంది. తెలంగాణకు ≫2

# వరద ముంపు రానివ్వొద్దు
### వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి కెటిఆర్ ఆదేశం
### హైదరాబాద్, ఇతర పట్టణాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలపై సమీక్ష జరిపిన మంత్రి



**హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పట్టణాల్లో ఆయా పురపాలికలు చేపట్టిన వర్షాకాల సన్నదత ప్రణాళికపైన పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పురపాలకలతో పాటు హైదరాబాద్ నగరంలో వర్షాకాలంలో ఓఎదురయ్యే ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండా లని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రాణ నష్టం జరగకుండా చూడటంమే అధికారుల ప్రథమ ప్రాధాన్యత ఉండాలని మంత్రి సూచించారు. ఇప్పటికే వర్షాకాల ప్రణాళికకు సంబంధించిన గత కొంతకాలంగా పురపాలికలు అన్ని ఏర్పాట్లను చేసుకుంటున్నాయని ఈ సందర్భంగా అధికా రులకు మంత్రి కెటిఆర్ తెలిపారు. ఇప్పటికే జిహెచ్‌ఎంసితో పాటు, రాష్ట్రంలోని ఇతర పురపాలికల్లో నాలాల సేఫ్టీ ఆడిట్‌ను పూర్తిచేయాలన్నారు.
ఈ సమావేశంలో హైదరాబాద్ నగరంలో వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో నగరంలోఎదురయ్యే వరదలు, భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన అంశాలను చర్చించారు. జిహెచ్‌ఎంసి చేపట్టిన ఎన్‌డిపి ప్రాజెక్టు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే చేపట్టిన పనుల్లో మెజారిటీ పనులు పూర్తయ్యాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే వరద ప్రమాదం అనేక కాలనీలకు తప్పుతుందన్నారు. లోతట్టు ప్రాతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో అవసరమైన డివాటరింగ్ పంపులు, ఇతర ఏర్పాట్లను చేసుకుని సన్నద్ధంగా ఉండాలని అధికారులను మంత్రి కెటిఆర్ ఆదేశించారు. నగరవ్యాప్తంగా ఉన్న చెరువులలో నీరు, ఫుల్ ట్యాంక్ లెవల్ చేకుండా వాటి నీటి నిల్వస్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నగర వ్యాప్తంగా ప్రారంభించిన వార్డు కార్యాలయాల పనితీరుపైన మంత్రి కెటిఆర్ ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాల వ్యవస్థ ప్రారంభదశలోనే ఉందని, ఈదశలో ఎదురయ్యే సవాళ్లను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందుకుపోవాలని అధికారులకు సూచించారు. ఈ దిశగా జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతి రోజు వార్డు కార్యాలయ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కోరారు. వార్డు కార్యాలయ వ్యవస్థను నగర పౌరులు విస్తృతంగా వినియోగించుకునేలా ప్రయత్నాలు చేయాలన్నారు. వార్డు కార్యాలయ వ్యవస్థను ≫2



# ఈటలను చంపేస్తారట!
### 20కోట్లయినా ఖర్చు చేస్తారట!
### ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై ఈటల భార్య జమున ఆరోపణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను 20కోట్ల రూపాయలు ఖర్చు చేసి అయినా చంపేస్తానని ఎమ్మెల్సీ కౌశిరెడ్డి పేర్కొనటంపై ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున మండి పడ్డారు. కెసిఆర్ అండతోనే ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అరాచకాలు పెరిగాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ కుటుంబానికి ఏమి జరిగినా సిఎం కెసిఆర్ బాధ్యత వహించాలని ఈటల జమున స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని ఈటల రాజేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ≫2



# అదో పెద్ద జోక్
### ఈటల దంపతులు చెప్పేవన్నీ అబద్ధాలే
### హుజురాబాద్‌లో బహిరంగ చర్చకు సిద్ధమా?: కౌశిక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు హత్య చేసేందుకు కుట్ర పన్నాననడం పెద్ద జోక్ అని ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈటల దంపతులు చెప్పినవన్నీ అబద్ధాలేనని,తనపై చేసిన ఆరోపణలపై హుజురాబాద్‌లో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్‌చేశారు. బిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను హత్య చేసే ఉద్దేశంతోనే ముందే బట్టకాల్చి మీదేస్తున్నారన్నారు. హత్యా రాజకీయాలు చేసేది ఈటల రాజేందరేనని కౌశిక్‌రెడ్డి ≫2

### తెలంగాణలో వర్షాభావం
### 10 జిల్లాల్లో భారీ లోటు
### 6 జిల్లాల్లో సాధారణ వర్షపాతం

# ముఖం చాటేస్తున్న వాన మబ్బులు



**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు బలపడి విస్తారంగా వర్షాలు కురుస్తాయని రాష్ట్ర ప్రజలు ఆశత ఎదురు చూస్తుండగా, వానాకాలం తొలి నెలలోనే భారీగా లోటు ఏర్పడి పలు జిల్లాల్లో వర్షాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. రుతుపవనాలు ప్రవేశించిన తొలుత కొన్ని జిల్లాల్లో అడపాదడపా వర్షాలు పడినా పలు జిల్లాలు మరింత వర్షపాతం కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుత ప్రస్తుత వానాకాలం సీజనులో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మరో మూడు రోజుల్లో ముగియనున్న జూన్ నెలలో మంగళవారం వరకూ 45 శాతం మేర లోటు వర్షపాతం నమోదైంది. జూన్ నెలలో సగటు వర్షపాతానికి పేరుగాంచిన తెలంగాణలో ఈ సారి లోటు రికార్డయింది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 111.4 మిల్లీ మీటర్ల నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 61.1 శాతం మాత్రమే నమోదైంది. కేవలం 6 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం రికార్డయింది. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో వర్షపాతంలో భారీ లోటు నమోదైంది. పలు జిల్లాలోలన 71 నుండి 78 శాతం వరకూ లోటు ఏర్పడింది. మరో 17 జిల్లాల్లో సైతం లోటు ≫2



3లో
## మాజీ ఎంపి సోలిపేట
# రామచంద్రారెడ్డి కన్నుమూత
### తెలంగాణ రైతాంగ పోరాట యోధుడుగా ప్రసిద్ధి




గౌహతి హైకోర్టు తరలింపును వ్యతిరేకిస్తూ మంగళవారం గువాహతిలో ఆందోళన చేస్తున్న లాయర్లు

# విభేదాలతో వీధినపడొద్దు

≫ నేతతో మాట్లాడిన రాహుల్, వారి ఇచ్చిన సలహాలను నోట్ చేసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి దిశానిర్దేశనం చేశారు. పార్టీ అంతర్గాతన కుమ్ములాటలను తావ్వివకుండా తెలంగాణలో ఏం జరుగుతుందో తనకు తెలుసునని నేతలను సుతి మెత్తగా హెచ్చరించారు.

120 రోజులు పాటు కష్టపడి పనిచేయాలని, కర్ణాటక స్టాటజీని ఇక్కడ అవలంబించాలని పార్టీ అధినాయకత్వం సూచించినట్లు తెలిపారు. కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. దీంతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి, ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో జరిగిన భూ దందాలను ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్, బిజెపికి బీ టీమ్ అన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. ఇందుకు సాక్షంగా గతంలో టిఎంసి అధినేత మమతా బెనర్జీ, మల్లిఖార్జున ఖర్గే నిర్వహించిన సమావేశాలకు బిఆర్ఎస్ గైర్హాజరైన విషయాలను ప్రస్తావించాలన్నారు. ఇటీవల పాట్నాలతో జరిగిన విపక్షాల సమావేశానికి బిఆర్ఎస్ హాజారు కాలేదనే విషయాన్ని నొక్కి చెప్పాలన్నారు.

**అందరూ ఒక్కతాటిపైకి రావాలి: ఠాక్రే**

రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల మధ్య ఉన్న విభేదాలపై మాణిక్‌రావు ఠాక్రే స్పందిచంగరు. రెండున్నర గంటల సమావేశంలో అన్ని విషయాలను చర్చించినట్లు తెలిపారు. అందరు అభ్యర్థులను ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే, రాహుల్‌గాంధీ ఓపికగా విన్నారని, పరిష్కారమార్గాలను సూచించారని ఠాక్రే చెప్పారు. బిఆర్ఎస్‌ను గద్దె దించేందుకు అందరూ కలిసి పనిచేస్తారన్నారు. ఐదాను నెలల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేవని వందశాతం నేతలంతా ఒక్కతాటిపై వచ్చారని, తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

**కార్యాచరణ మొదలైంది: రేవంత్**

తెలంగాణలో ఎన్నికల కార్యాచరణ మొదలైందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. కర్ణాటకలో పాటించిన సూత్రాలనే తెలంగాణలోనూ అనుసరిస్తామన్నారు. బూతుస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న పార్టీ పదవులను భర్తీ చేస్తామన్నారు. ముఖ్యనేతంతా కలిసి పనిచేయాలని నిర్ణయించినటు తెలిపారు.

# అదో పెద్ద జోక్

≫ ఆరోపించారు. ఈటల రాజేందర్ 2018లో తనను చంపేందుకు కుట్ర చేశారని కౌశిక్ ఆరోపించారు. ఈటల రాజేందర్ సతీమణి ముదిరాజ్‌లను చిన్న కులంగా సంబోధించి అవమానించారని,ఆమె క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు ఇల్లు కూడా సరిగాలేని ఈటల రాజేందర్... రూ.వందల కోట్లతో ఐదు ఎకరాల గడీని ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. దళితులు,బీసీలు,గిరిజనుల భూములు లాక్కున్నారని విమర్శించారు. ఈటలను ఓడించే వరకు తాను విశ్రమించేది లేదని పేర్కొన్నారు. ఓటమి తప్పదని ఈటల ఆగమవుతున్నారని,అందుకే అన్ని పార్టీలతో సంప్రదింపులు చేస్తున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు.

# చంపేస్తారట!

≫ సందర్భంగ విలేకరులతో ఈటల జమున మాట్లాడుతూ బెదిరింపులకు భయపడేది లేదని, ఉద్యమకారునిగ పనిచేసిన ఈటల రాజేందర్‌ను చంపించటానికే, ఉద్యమంలో అమరులైన వారి స్థూపాన్ని కూల్చటానికి, దాడులు చేయటానికే,ఉద్యమకారులను చంపించటానికే ఎమ్మెల్సీ పదవిని కౌశిక్‌రెడ్డికి ఇచ్చారా అంటూ సిఎం కెసిఆర్‌ను ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు అనుకుంటే ఏ పార్టీతో అయినా కెసిఆర్‌ను ఓడించటం సాధ్యమేనన్నారు. ఈటల రాజేందర్ ఏ పార్టీలో ఉన్నా సంతృప్తిగ ఉంటారని, ప్రజల కోసం పనిచేస్తారని అన్నారు. తాము ఎపుడు పదవుల కోసం పాకులాడలేదన్నారు. కాళ్ల మొక్కటం తమ రక్తంలో లేదని అన్నారు. ఈటల రాజేందర్ ప్రతిష్ట దిగజారిందని అనటం వాట్సప్‌లలో పెడుతున్నారని, సిఎం కెసిఆర్ మెప్పుకోసం కొందరు పెడుతున్నారని, ఈటల ప్రతిష్ట ఏనాడు దిగజారదని అన్నారు. ఈటల ఉద్యమకారుడు అని, ప్రజలే మమ్మల్ని కాపాడుకుంటారని ఏనాడు లంగ,దొంగ పనులు చేయలేదన్నారు. చిల్లర పిచ్చికుక్కను ఎమ్మెల్సీగా చేసి హుజూరాబాద్ మీదకు కెసిఆర్ వదిలారని ఆమె విమర్శించారు. మహిళలను కించపరిచే విధంగ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి పిచ్చి మాటలు సిఎం నేర్పించారా ఆమె ధ్వజమెత్తారు. తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నామని, ఎంతో మంది ప్రాణాలు త్యాగాలు చేశారని, ఉద్యమకారునిగ పనిచేసిన చరిత్ర ఈటల రాజేందర్‌ది అని ఆమె అన్నారు. తెలంగాణ కోసం అమరులైన వారి కోసం 2014లో అమరవీరులు స్థూపాన్ని అందరి చేయూతతో నిర్మిస్తే తన పేరు లేదని ఈటల రాజేందర్ పేరు ఉండకుండ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి స్థూపాన్ని జెసిబి పెట్టి కూల్చివేయటం దారుణమని, ఆ స్థూపాన్ని తాకే అర్హత కూడ ఆయనకు లేదన్నారు. వెంటనే ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.వచ్చే ఎన్నికల్లో హుజూరాబాద్ నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికే అని సిఎం కెసిఆర్ ప్రకటించాక హుజూరాబాద్‌లో ఎమ్మెల్సీ ఆగడాలు, దాడులు, అరాచకాలు పెరిగాయని ఈటల జమున ఆరోపించారు. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని మహిళలందరం కలిసి ఇంటికి పంపాల్సిన అవసరం ఉందని ఈటల జమున అన్నారు. ఎమ్మెల్సీగా ఉండి రైతులను, అధికారులను, మహిళలపట్ల దురుసుగ మాట్లాడటాన్ని ఆమె వివరించారు. ఇక ఓటు ఆయుధంతోనే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని ఈటల జమున స్పష్టం చేశారు. దీనిలో ఆమెతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 527136
2nd Prize Rs.7000/- 56734
3rd Prize Rs.3500/-
08770 09659 24861 34212 36014
49542 52602 66329 71728 90822
4th Prize Rs.200/-
1072 1353 1646 1962 4623 5178 6632
7155 8460 9086
5th Prize Rs.100/-
1061 1377 1470 1638 2895 4915 5030
6021 6246 8559
6th Prize Rs.50/-
0103 2234 3272 4476 6020 7492 8432
0164 2250 3310 4642 6081 7560 8569
0246 2367 3354 4774 6203 7604 8738
0339 2430 3445 4942 6250 7614 8840
0354 2462 3482 5062 6307 7733 9319
0380 2551 3559 5064 6579 7750 9393
0716 2639 3582 5116 6641 7973 9416
0781 2875 3642 5159 6671 7991 9565
0827 2962 3645 5169 6731 8021 9569
1045 2999 3678 5200 7183 8028 9611
1099 3053 3886 5310 7198 8056
1154 3087 4057 5710 7248 8105
1349 3162 4301 5713 7266 8134
1726 3243 4321 5725 7388 8215
1920 3252 4469 5904 7403 8404

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 126245
2nd Prize Rs.7000/- 62012
3rd Prize Rs.3500/-
12838 24086 24825 32052 35183
41595 53197 77456 85556 87876
4th Prize Rs.200/-
0284 2315 3054 3283 5485 5970 7144
8328 8718 8846
5th Prize Rs.100/-
0786 2121 2345 3943 4456 5037 5432
9157 9214 9613
6th Prize Rs.50/-
0058 2529 3862 5489 6771 7931 8774
0159 2536 3923 5729 6781 7961 8921
0396 2702 4163 5747 7045 7963 9064
0417 2758 4409 5830 7145 8078 9499
0595 2773 4450 5968 7160 8081 9555
0819 2857 4547 5976 7196 8106 9773
0915 3090 4551 6000 7312 8189 9824
1004 3169 4691 6081 7404 8326 9882
1061 3260 4694 6165 7428 8424 9912
1104 3308 4967 6186 7445 8536 9990
1335 3355 5018 6273 7481 8560
1386 3404 5127 6283 7670 8568
1795 3592 5150 6442 7706 8606
1881 3744 5293 6601 7788 8661
2503 3764 5309 6622 7900 8675

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:27/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 687255
2nd Prize Rs.7000/- 45003
3rd Prize Rs.3500/-
03283 18765 21586 22614 29499
31417 55738 71397 79699 82110
4th Prize Rs.200/-
0304 2550 3483 6335 6411 6709 6976
8288 8304 9708
5th Prize Rs.100/-
0222 0246 0655 2981 4219 6341 6440
6583 8902 9773
6th Prize Rs.50/-
0034 1809 3149 4858 6616 7561 8689
0104 1845 3250 4929 6649 7602 8706
0400 1944 3373 5262 6809 7690 9029
0404 2074 3431 5274 6834 7759 9046
0566 2215 3750 5558 6919 7784 9309
0585 2329 3773 5712 6953 7853 9435
0667 2495 3910 5728 7091 7855 9492
0959 2508 3930 5780 7096 7882 9543
0992 2526 3993 5801 7153 7901 9611
1042 2576 4036 5808 7191 7923 9674
1084 2725 4078 6004 7230 7985
1640 2814 4100 6095 7266 8147
1667 2835 4184 6163 7303 8440
1732 2883 4491 6372 7310 8584
1736 2918 4685 6458 7423 8672

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 256471
2nd Prize Rs.7000/- 08667
3rd Prize Rs.3500/-
05083 06647 07326 08059 08390
30993 51877 58338 93381 95169
4th Prize Rs.200/-
0896 1544 4093 4375 4428 5191 5350
5857 6188 6753
5th Prize Rs.100/-
0205 0267 0752 1039 2996 3781 5117
5450 6041 9211
6th Prize Rs.50/-
0112 1520 2833 4538 5650 7614 9285
0258 1690 2896 4581 5784 7713 9336
0289 1710 2900 4711 5938 7745 9339
0404 1724 2990 4839 5954 7818 9505
0623 2011 3298 4889 6151 7991 9512
0657 2035 3315 4905 6268 8024 9725
0658 2089 3515 4907 6417 8105 9788
0659 2174 3621 4983 6670 8165 9795
0834 2178 3789 5011 6921 8172 9947
0886 2265 3847 5014 6933 8384 9954
1023 2276 3893 5039 6957 8489
1073 2459 4018 5172 7042 8705
1177 2644 4124 5400 7060 8915
1230 2764 4444 5465 7361 9006
1470 2824 4537 5613 7556 9089

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 764283
2nd Prize Rs.7000/- 15413
3rd Prize Rs.3500/-
03967 24749 41625 47337 54284
64122 77604 84484 97128 97988
4th Prize Rs.200/-
1339 1791 2606 3414 5028 5079 5966
7065 8624 9880
5th Prize Rs.100/-
1753 1970 2486 3106 4205 5447 7430
7702 7883 9047
6th Prize Rs.50/-
0067 1754 2978 4055 5626 7296 9337
0243 1810 3042 4061 5657 7346 9463
0413 1842 3101 4329 5952 7598 9542
0463 2102 3125 4337 5953 7650 9663
0621 2128 3181 4423 6064 7719 9786
0769 2195 3211 4540 6152 7723 9813
0774 2205 3286 4609 6185 7760 9893
0833 2227 3295 4646 6226 7930 9911
0989 2232 3393 4701 6298 7949 9959
0991 2334 3486 4707 6380 8264 9989
1253 2567 3517 4715 6508 8702
1278 2694 3523 4732 6958 8868
1536 2716 3794 5029 6997 8992
1700 2767 3915 5036 7287 9258
1711 2800 4006 5197 7291 9328

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 728859
2nd Prize Rs.7000/- 38337
3rd Prize Rs.3500/-
16880 34382 35624 40774 41378
57886 65121 76455 78480 83641
4th Prize Rs.200/-
1696 2066 2836 4078 4472 5310 7970
8112 8517 9849
5th Prize Rs.100/-
1159 2398 2492 3828 3935 4955 6226
7312 8428 8873
6th Prize Rs.50/-
0038 1557 2953 4337 5963 8100 9284
0244 1565 3154 4440 6078 8137 9301
0248 1613 3181 4750 6170 8271 9367
0286 1713 3204 4752 6276 8287 9435
0331 1729 3273 4791 6583 8348 9447
0442 1781 3470 4796 6629 8409 9494
0694 1953 3646 4877 6816 8438 9524
0981 2110 3724 5044 7037 8474 9629
0985 2189 3738 5161 7256 8597 9632
0993 2494 3756 5295 7405 8700 9936
1026 2678 3825 5406 7483 8775
1125 2732 3831 5424 7717 9006
1164 2786 3837 5584 7842 9012
1196 2800 4010 5663 7866 9127
1415 2917 4038 5781 7955 9237

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 638892
2nd Prize Rs.7000/- 46476
3rd Prize Rs.3500/-
12647 15349 18076 57793 60260
69177 69675 72719 73785 87862
4th Prize Rs.200/-
0857 0897 1261 1611 6941 8433 8521
8532 9221 9893
5th Prize Rs.100/-
0573 1358 2616 3070 5023 6007 7387
8602 9181 9882
6th Prize Rs.50/-
0188 1873 3174 4578 5990 7491 9099
0296 2137 3277 4596 6063 7497 9241
0362 2139 3296 4597 6224 7889 9257
0369 2151 3370 4665 6327 8139 9318
0500 2369 3500 4722 6422 8299 9479
0501 2423 3502 4755 6644 8301 9542
0630 2561 3618 5009 6650 8303 9757
0700 2646 3666 5156 6830 8548 9878
0729 2703 3672 5243 6857 8553 9909
0886 2716 3959 5334 6872 8624 9956
0946 2915 4006 5342 6878 8751
1086 3020 4047 5448 7168 8914
1267 3045 4240 5756 7305 8968
1357 3056 4530 5819 7380 9024
1463 3104 4561 5913 7456 9067

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 847645
2nd Prize Rs.7000/- 69391
3rd Prize Rs.3500/-
00260 03374 03748 03800 07153
08857 24723 26308 68900 73607
4th Prize Rs.200/-
0302 0925 4164 5338 6265 6532 7263
8008 9347 9954
5th Prize Rs.100/-
3898 4414 5738 5840 6542 6658 6941
7884 8659 8821
6th Prize Rs.50/-
0005 1836 2432 3526 4907 6871 9040
0052 1856 2442 3584 4933 7276 9045
0113 1887 2625 3726 5033 7418 9127
0303 1979 2627 3730 5059 7530 9387
0530 2064 2704 3776 5216 7589 9483
0594 2124 2717 3941 5601 7610 9506
0624 2190 2834 4054 5698 7638 9542
0961 2200 2939 4069 5822 7676 9607
0971 2219 3021 4264 6053 7703 9771
0972 2249 3116 4310 6101 7856 9924
1268 2346 3199 4383 6195 8056
1336 2358 3232 4609 6325 8161
1492 2359 3368 4709 6454 8265
1599 2370 3370 4748 6643 8507
1697 2372 3380 4848 6827 8768

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 483303
2nd Prize Rs.7000/- 77409
3rd Prize Rs.3500/-
21987 49220 50236 55917 63243
65810 68572 79782 83501 90821
4th Prize Rs.200/-
0998 1180 3508 4698 4875 5136 6031
6976 7380 9374
5th Prize Rs.100/-
0587 0785 1650 3172 3221 3621 3647
5930 6401 9248
6th Prize Rs.50/-
0036 1209 2672 4491 5692 7459 8737
0041 1485 2796 4506 5857 7566 8787
0059 1563 2876 4548 6028 7614 8863
0146 1718 2977 4669 6346 7719 9285
0200 1860 3007 4763 6416 7780 9437
0336 1926 3198 4847 6530 7904 9501
0389 2035 3257 4899 6568 8046 9607
0443 2043 3678 4914 6767 8115 9692
0453 2128 3763 5184 6861 8374 9826
0460 2221 3796 5248 7051 8384 9865
0493 2245 3880 5256 7167 8390
0779 2330 4073 5297 7272 8418
0827 2500 4133 5554 7304 8631
0918 2510 4460 5670 7342 8653
1021 2577 4486 5681 7420 8735

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 936301
2nd Prize Rs.7000/- 42465
3rd Prize Rs.3500/-
06607 14290 34128 37476 79240
83217 83256 86520 91658 91779
4th Prize Rs.200/-
0759 3184 3568 4071 4276 4805 4912
6508 6580 8152
5th Prize Rs.100/-
2626 2697 3486 4891 5311 6202 6231
6572 7177 9287
6th Prize Rs.50/-
0038 1274 2702 4272 6293 7446 8943
0056 1278 2744 4460 6389 7629 9068
0135 1375 2776 4474 6499 7670 9096
0153 1540 2790 4633 6525 7806 9198
0224 1565 2998 4649 6573 7957 9383
0238 1595 3078 4862 6581 8260 9394
0331 1765 3302 5034 6647 8295 9423
0334 1849 3376 5039 6651 8318 9525
0555 1853 3383 5211 6715 8431 9739
0739 1943 3637 5419 6757 8510 9830
0949 2073 3864 5500 6811 8555
0977 2360 3991 5636 6864 8628
1097 2482 4006 5884 6917 8727
1156 2501 4088 5976 7207 8873
1196 2616 4188 6015 7317 8932

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 546718
2nd Prize Rs.7000/- 81106
3rd Prize Rs.3500/-
13723 24135 24857 35901 46235
57688 68377 79502 81911 92496
4th Prize Rs.200/-
0625 1373 2684 3067 3688 4352 7440
7751 8072 9850
5th Prize Rs.100/-
0655 0686 1049 1172 2599 4106 5070
8564 9053 9318
6th Prize Rs.50/-
0224 1672 3354 4697 6016 7126 8912
0290 1828 3424 4809 6062 7628 8924
0363 2016 3426 5062 6068 7671 8965
0370 2025 3572 5104 6113 7842 9054
0514 2308 3715 5366 6151 7933 9215
0674 2314 3761 5392 6189 7979 9306
0680 2576 3777 5414 6232 8022 9447
0993 2658 4036 5499 6275 8062 9630
1071 2759 4221 5504 6512 8095 9795
1176 2778 4249 5571 6532 8168 9852
1224 2934 4377 5641 6562 8196
1277 2989 4562 5750 6622 8264
1354 3068 4611 5844 6956 8579
1426 3118 4648 5898 6983 8699
1612 3260 4667 5972 6985 8869

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 434531
2nd Prize Rs.7000/- 45966
3rd Prize Rs.3500/-
12249 23541 34924 45480 56448
67236 78342 89459 91521 91818
4th Prize Rs.200/-
2462 4056 4255 4641 5025 6101 6104
7554 7644 7991
5th Prize Rs.100/-
1111 1429 1532 4082 4925 5325 5752
6129 6178 6374
6th Prize Rs.50/-
0115 1746 3077 4438 5703 7655 8722
0121 1758 3097 4471 6052 7670 8797
0182 1785 3223 4532 6282 7687 8832
0361 1793 3305 4768 6290 7697 8886
0580 1822 3503 4821 6327 7715 8887
0818 1936 3601 4891 6567 7718 9027
0864 1942 3639 4941 6651 7729 9241
1038 1993 3821 4950 6747 7749 9441
1058 2247 3837 4956 6823 7802 9571
1061 2402 4049 5096 7036 8015 9781
1125 2473 4103 5287 7159 8068
1308 2639 4164 5292 7163 8104
1522 2915 4320 5338 7303 8244
1535 2941 4329 5497 7348 8464
1626 3040 4435 5561 7615 8566

# వరద ముంపు రానివ్వొద్దు

≫ మరింత మెరుగుపరిచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా ప్రత్యేకంగా ఒక ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. వార్డు కార్యాలయ వ్యవస్థలో భాగసాములుగా ఉన్న అన్ని విభాగాల అధికారులు రానున్న రోజుల్లో కొన్ని వారాల పాటు ప్రత్యేకంగా అంతర్గత సమీక్షలు నిర్వహించుకుని, వార్డు కార్యాలయ వ్యవస్త పనితీరును బలోపేతం చేసేందుకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ నగరంలో పలువురు నగర పౌరులతో ఫోన్‌లో మాట్లాడారు. జిహెచ్ఎంసికి వివిధ సమస్యలపైన ఫిర్యాదు చేసిన వీరికి, ఆయా సమస్యల పరిష్కారం జరిగిన తీరు, ఈ విషయంలో జిహెచ్ఎంసి నుంచి ఎదురైన అనుభవనాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాల విషయంలో జిహెచ్ఎంసికి ఫిర్యాదు చేసిన తరువాత, ఆ సమస్యను పరిష్కరించి, అందుకు సంబంధించిన ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకున్నట్లు గాజుల రామారావుకు చెందిన రామ్ మంత్రి కెటిఆర్‌కి తెలిపారు. మంత్రి కెటిఆర్ స్వయంగా ఫోన్ చేసి ఆరా చేసిన తీరుపై హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కెటిఆర్ జిహెచ్ఎంసితో పాటు, జలమండలి చేపట్టిన ప్రాజెక్టులు ఉచిత నీటి సరఫరా, ఫిర్యాదుల పరిష్కారం వంటి జలమండలి కార్యక్రమాలపై సమీక్షించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పురపాలక శాఖ, జిహెచ్ఎంసి, జలమండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దసరా తర్వాత అసెంబ్లీ ఎన్నికల నోటిపికేషన్?

≫ స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా రెవెన్యూ,పోలీస్ సహా ఇతర అధికారులు తమ విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. అధికారులు,ఉద్యోగుల బదిలీలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన కసరత్తుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే ఐఎఎస్,ఐపిఎస్ అధికారఉల బదిలీ కసరత్తు ఉన్నత స్థాయిలో జరుగుతున్నట్లు సమాచారం. ఈసీ మార్గదర్శకాలకు లోబడి ఉండేలా బదిలీలు చేయడంతో పాటు మరికొంత మందిని కూడా బదిలీ చేయవచ్చని అంటున్నారు. మహారాష్ట్ర పర్యటన నుంచి సిఎం కెసిఆర్ మంగళవారం రాత్రి తిరిగి రాగానే బదిలీలకు సంబంధించిన ప్రక్రియ జరుగుతుందని తెలుస్తోంది. ఎన్నికల సమయం అయినందున పాలనా,రాజకీయ పరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని బదిలీ ప్రక్రియ పూర్తయి, కొత్త పోస్టింగ్‌లు ఇస్తారని చర్చ జరుగుతోంది.

రాష్ట్ర అసెంబ్లీ గడువు 2024 జనవరి 16తో ముగియనుండగా.. మధ్యప్రదేశ్ గడువు జనవరి 6,మిజోరం అసెంబ్లీ గడువు డిసెంబర్ 17,చత్తీస్‌గఢ్ గడువు జనవరి 3,రాజస్తాన్ అసెంబ్లీ గడువు జనవరి 14తో పూర్తి కానుంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారులకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణ విధుల్లో నేరుగా ఉండే అధికారులను సొంత జిల్లాల్లో... ఎక్కువ కాలం పనిచేసిన ప్రాంతాల్లో ఉండరాదని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఒకేచోట మూడేళ్ల గడువు మించరాదని స్పష్టం చేసింది. శాసనసభను రద్దు చేసి 2018లో ముందస్తు ఎన్నికలు జరిగినప్పుడు ఆ ఏడాది నవంబర్ ఈనెల 12న నోటిఫికేషన్ వెలువడింది. ఈ దఫా ఒక నెల ముందే ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించాలన యోచన ఎన్నికల సంఘం చేస్తున్నట్లు తెలుస్తోంది.

2018 నవంబర్ 12న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగా నామినేషన్ల స్వీకరణకు నవంబర్ 19వ గడువు తేదీగా నిర్ణయించింది. నామినేషన్ల పరిశీలన 20వ తేదీ కాగా నామినేషన్ల ఉపసంహరణకు 22వ తేదీ వరకు గడువు ఇచ్చింది. డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు పోలింగ్ నిర్వహించగా నాలుగు రోజుల తర్వాత డిసెంబర్ 11న ఓట్ల లెక్కింపు జరిగింది. 2018 సెప్టెంబర్ 6వ తేదీన బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంకా 9 నెలలు అధికారంలో కొనసాగే అవకాశం ఉన్నా ఆయన ముందస్తు ఎన్నికలకు వెళ్లే రెండోసారి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. 2014లో 63 స్థానాల్లో గెలిచి తెలంగాణ రాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కెసిఆర్, రెండో దఫా ఎన్నికల్లో 88 సీట్లు సాధించి సత్తా చాటారు.



మంగళవారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌తో భేటీ అయిన ఒమన్ విదేశాంగ మంత్రి అబ్బుసైది

# గుజరాత్‌లో లీక్.. హైదరాబాద్‌లో సోదాలు

≫ ప్రశ్నా పత్రాలు లీక్ అవడం కూడా జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలిదశలో లీక్ అయిన ఎంసెట్ ప్రశ్నా పత్రాలు ఢిల్లీలో ముద్రించడం ఈ కోవలోకే వస్తుంది. ఇక తాజాగా తెలంగాణ లో వెలుగుచూసిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నా పత్రాల లీకేజి వ్యవహారంలో ప్రశ్నా పత్రాలను ఎక్కడ ముద్రించారనేది అధికారులు వెల్లడించలేదు. గుజరాత్ రాష్ట్ర పం చాయితీరాజ్ సెలక్షన్ బోర్డు ప్రశ్నా పత్రాలను ఆ రాష్ట్ర సర్కారు నగరంలోని బొల్లారంలో గల ఓ ప్రైవేట్ ప్రింటింగ్ ప్రెస్‌లో ముద్రించింది. ఇటీవల జరిగిన ఈ పరీక్ష ల్లో అక్రమాలు జరిగినట్లు వార్తలు రాగా దీనిపై ఆ రాష్ట్రంలో నిరుద్యోగులతో పాటు ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. దీనిపై విచారణ చేబట్టిన గుజరాత్ యాంటి టె ర్రరిస్టు విభాగం (ఎటిఎస్) మొదట వారం రోజుల క్రితం నగరానికి వచ్చింది. ఈ సందర్భంగా బొల్లారంలో పరీక్ష పత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులను విచారించడంతో పాటు ఇద్దరు వ్యక్తులను విచారణ పేరిట తమతో గుజరాత్‌కు తీసుకు వెళ్లింది. వారిని ఓవైపు విచారణ చేస్తున్న క్రమంలో వెలుగుచూసిన వివరాల ఆధా రంగా మంగళవారం నాడు పాతబస్తీలోని పలుచోట్ల సోదాలు నిర్వహించి కొందరి వాంగ్మూలం నమోదు చేసినట్లు తెలిసింది. దీనిపై గుజరాత్ పోలీసులు కానీ హైదరా బాద్ పోలీసులు కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా గుజరాత్‌లో పంచాయితీరాజ్ పేపర్ లీక్‌లో హైదరాబాద్‌లో కొందరు అరెస్టయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మాది పేదలు, దళితులు, రైతుల టీం

≫ పథకాలను అమలు చేస్తుంటే దివాళా తీస్తామని కొందరు అంటున్నారని... కానీ,దివాళా తీసేది నేదలు,దివాళి పండుగ చేసుకునేది రైతులని సిఎం కెసిఆర్ అన్నారు. రైతు సంక్షేమ పథకాలు అమలైతే దేశంలోని రైతులంతా బిఆర్ఎసన వెంట నడుస్తారని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు భయం పట్టుకున్నదని ఎద్దేవా చేశారు. అందుకే బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేశంలో 70వేల టిఎంసీల నీరు అందుబాటులో ఉన్నదని... అందులో మనం ఎన్ని టిఎంసీలు వాడుకుంటున్నాం? దేశంలో ఇంత నీరుండగా ఎందుకు వాడుకోలేకపోతున్నామని ప్రశ్నించారు. వ్యవసాయ యోగ్యమైన భూమిలో ఎంత మేర మనం సాగు చేయగలుగుతున్నామన్నారు. ప్రభుత్వంలో సత్తా ఉంటే ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చని పేర్కొన్నారు. బిజెపికి దమ్ము ఉంటే దేశంలోని ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని సవాల్ విసిరారు. భారత్ జల్ నీతిని మార్చాలని,నీల్లుండగా మోసపోకూడదని పిలుపునిచ్చారు. విద్యుత్ ఉత్పత్తి 5 రకాలుగా జరుగుతుందని,థర్మల్ విద్యుత్ మాత్రమే సరియైన విధానమని పేర్కొన్నారు. దేశంలో 150 ఏండ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఎందుకు వాటిని సరిగా ఉపియోగించుకోకూడదని ప్రశ్నించారు. మనం ఐక్యం కానంత వరకు మన సమస్యలు పరిష్కారం కావని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే కిసాన్ సర్కార్ ఏర్పాటు చేసి,రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ప్రతి సంవత్సరం ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని సిఎం కెసిఆర్ తెలిపారు. దేశంలో పండుతున్న ధాన్యాన్ని కేంద్రం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం రైతులు ఆందోళన బాట ఎందుకు పట్టాల్సి వస్తున్నదని అడిగారు. ఇలాంటి పరిస్థితుల నుంచి బయటపడాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పనిచేయని ప్రభుత్వాన్ని తరమికొట్టాలని, రైతుల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. భగీరథ బాల్కే... ఈయన పేరులోనే భగీరథుడి పేరు ఉన్నది. ఈ ప్రాంతానికి నీళ్లు తెస్తాడని సిఎం కెసిఆర్ అన్నారు. భగీరథ బాల్కేను గెలిపిస్తే మంత్రిని చేస్తానని ప్రకటించారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలయ్యే ప్రతి పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఆసరా పింఛన్లు, దళితబంధు,రైతుబంధు,రైతుబీమా, కల్యాణలక్ష్మీ తదితర పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# ఈటలకు కేంద్ర వై కేటగిరీ భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్27:** హుజురాబాద్ ఎమ్మెల్యే,బిజెపి నేత ఈటల రాజేందర్‌కు కేంద్ర భద్రత కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు కేంద్ర హోం శాఖ వై కేటగిరీ భద్రతను కల్పించనున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనలు కేంద్రానికి చేరాయని సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

ఈటల రాజేందర్ హత్యకు కుట్ర జరుగుతోందని ఆయన భార్య జమున మంగళవారం సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ.20 కోట్లు ఇచ్చి ఈటలను చంపిస్తానంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నట్లు తెలిసిందని ఆమె మీడియాకు వెల్లడించారు.

## వారం - వర్జ్యం

28-6-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర

దశమి రా.10-44; చిత్త మ.12-20

వర్జ్యం సా.06-06 ల 07-45

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు శుభ యోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు.

**తుల:** ప్రయత్నాలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభం.

**ధనస్సు:** వృత్తి వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**మకరం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు యథాతథం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్**

# ప్రజల బాగుకోసమైతే బిజెపికి ఓటు వేయండి..

≫ హామీ ఇస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. బిజెపికి కార్యకర్తలే అతిపెద్ద బలమని మోడీ అన్నారు. తాము ఎసి గదుల్లో కూర్చుని ఆదేశాలు జారీచేయబోమని, ప్రజలతో మమేకం అయ్యేందుకు కఠిన వాతావరణపరిస్థితులను ఎదుర్కొంటామని తెలిపారు. పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు దేశప్రయోజనాలేప్రధానమని, పార్టీకన్నా దేశమే పెద్దదని ప్రధాని అన్నారు. బుజ్జగింపులు, ఓటుబ్యాంకు రాజకీయాలు చేయకూడదని బిజెపినిర్ణయించిందని మోడీ అన్నారు. ఉమ్మడిపౌరస్మృతి, ట్రిపుల్ తలాక్‌పై ప్రతిపక్షాలు ఓటుబ్యాంకు రాద్ధాంతం చేస్తున్నాయని, రాజ్యాంగం సమానహక్కులగురించి చెపుతోందని అందుకే ఉమ్మడిపౌరస్మతిని తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.

# ముఖం చాటేస్తున్న వాన మబ్బులు

≫ వర్షపాతం నెలకొంది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం ఈ నెల 1వ తేదీ నుండి 27వ తేదీ వరకూ రాష్ట్రంలోని భారీ లోటు వర్షపాతం నమోదైన జిల్లాల్లో పెద్దపల్లిలో 78 శాతం, కరీంనగర్‌లో 78 శాతం, జగిత్యాలలో 74 శాతం, భూపాలపల్లిలో 69 శాతం, కొత్తగూడెంలో 61 శాతం, హన్మకొండ 71 శాతం, వరంగల్ 60 శాతం, సిరిసిల్లాలో 74 శాతం, ములుగులో 64 శాతం, నారాయణ్‌పేట్ జిల్లాలో సాధారణం కంటే 71 శాతం భారీ లోటుతో వర్షపాతం నమోదైంది. అలాగే వర్షపాతం లోటు ఏర్పడిన జిల్లాల్లో ఆదిలాబాద్‌లో 56 శాతం, ఆసిఫాబాద్‌లో 38 శాతం, మంచిర్యాలలో 50 శాతం, నిర్మల్‌లో 55 శాతం, నిజామాబాద్‌లో 59 శాతం, మహబూబాబాద్‌లో 49 శాతం, కామారెడ్డిలో 59 శాతం, మెదక్‌లో 32 శాతం, సిద్దిపేట్‌లో 31 శాతం, జనగామలో 34 శాతం, భువనగిరిలో 26 శాతం, మల్కాజిగిరిలో 22 శాతం, వనపర్తిలో 26 శాతం, సూర్యాపేట్ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 40 శాతం లోటుతో వర్షపాతం రికార్డయింది. ఇక సాధారణ వర్షపాతం నమోదైన జిల్లాలుగా వాతావరణ శాఖ పరిగణిస్తున్న వాటిలో నారాయణ్‌పేట్‌లో 1 శాతం, నల్లగొండలో 1 శాతం, నాగర్‌కర్నూల్‌లో 12 శాతం, రంగారెడ్డిలో 9 శాతం, సంగారెడ్డి జిల్లాలో 18 శాతం లోటు నెలకొంది. రాష్ట్రంలోనే ఒక్క జిల్లా వికారాబాద్‌లో మాత్రం 1 శాతం లోటు కూడా ఏర్పడ లేదు.

# టమోటా @120!

≫ బెంగుళూరు, మదనపల్లి, చిత్తూరు తదితర ప్రాంతాల నుండి టమాటాలు వస్తుంటాయి. అయితే అకాల వర్షాలకు టమాటా పంట దెబ్బతినడంతో వాటి దిగుబడి తగ్గిందని, అందుల్లే రేట్లు భారీగా పెరిగాయని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## మాజీ ఎంపి సోలిపేట రామచంద్రారెడ్డి కన్నుమూత

**హైదరాబాద్ / దుబ్బాక, జూన్ 27,ప్రభాతవార్త:** మాజీ రాజ్యసభ సభ్యుడు సోలిపేట రామచంద్రారెడ్డి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం ఉదయం స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. సోలిపేటకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన స్వస్థలం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామం. తొలి తరం కమ్యూనిస్టు నాయకుల స్ఫూర్తి తో తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారు. సిటీ కాలేజీలో పట్టభద్రులై అనంతరం రాజకీయాల్లో పూర్తి కాలం పనిచేశారు. తొలుతా చిట్టాపూర్ గ్రామ సర్పంచ్‌గా, దుబ్బాక సమితి అధ్యక్షుడిగా, సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, అప్పటి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడిగా, దోమ్మట శాసనసభ్యునిగా ప్రజలకు సేవలందించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా, రాజ్యసభలో ఆ పార్టీ నాయకులుగా, రాజ్యసభ హామీల అమలు స్థాయి సంఘం అధ్యక్షుడిగా, పలు హోదాలో విశిష్ట సేవలు అందించారు. ఇటీవల కాలంలో భారతచైనా మిత్రమండలి అధ్యక్షుడిగా సి.ఆర్ ఫౌండేషన్, తెలంగాణ అమరవీరులస్మారక ట్రస్టు వంటి సంస్థలకు సభ్యులుగా సేవలందించారు. క్రమక్రమంగా ఎంది తొలిసారి దొమ్మాట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తర్వాత రాజ్యసభ ఎంపికగా పనిచేశారు. అయితే రామచంద్రారెడ్డి కుటుంబం హైదరా బాద్ బంజారాహిల్స్ లోని ఎమ్మెల్యే కాలనీలో నివాసం ఉంటుంది. ఆయన అక్కేడే కన్నుమూశారు. ప్రజలు, నేతలు సందర్శనార్థం భౌతిక కాయాన్ని నివాసం వద్దే ఉంచి సాయంత్రం ఫిలింనగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD

O.A No. 98 OF 2023

BETWEEN:
HDFC BANK LTD., ...Applicant
AND
M/S.AAMS INTERIORS LLP AND OTHERS ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. AAMS Interiors LLP, Rep. by its Partners Mr.Mohammed Mohin Pasha & Seema Tahseen, H No.8-2-686/B/S/5, 1st floor, Road No.12, BanjaraHills, MLA Colony ,Hyderabad- -500034, Telangana State ...Defendant No.1
2. Mr.Mohammed Mohin Pasha, S/o.Mohammed Sulthan Pasha, Age: 53 Years, Occ: Business, R/o. 10-5-15, level -3, B# Ahmed Nagar, Masab Tank, Near Goodwill Kidney Hospital, Hyderabad - 500028, Telangana State. Also at: Mohammed Mohin Pasha, S/o. Mohammed Sulthan Pasha, Age: 53 Years, Occ: Business, H No.8-2-686/B/S/5, 1st floor, Road No.12, Banjara Hills, MLA Colony, Hyderabad- -500034 Telangama State ...Defendant No.2
3. Seema Tahseen, D/o. Mohd Jaffer Hussain, Age: 44 Years, Occ: Business, Block- B3, Level -3, H.No.10-5-15, Ahmed nagarMasab Tank, Near Goodwill Kindey Hospital, Hyderabad - 500028, Telangana State. Also at: Seema Tahseen, D/o. Mohd Jaffer Hussain, Age: 44 Years, Occ: Business, H No.8-2-686/B/S/5 , 1st floor , Road No.12, Banjara Hills, MLA Colony ,Hyderabad- -500034,Telangana State. Also at: Seema Tahseen, D/o. Mohd Jaffer Hussain, Age: 44 Years, Occ: Business, 8-1-396/PM/23/91, F.No.302, Farhath plaza, Paramount Hills, Towlichowki, Golconda, Hyderabad - 500008, Telagnana State....Defendant No.3

Please take the summons in the above O.A. No.98 OF 2023 filed by the Applicant for Recovery of money of Rs.21,88,539.02 PS against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" Telugu edition daily news paper in "HYDERABAD", Main edition and posted the matter to10.08.2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 10.08.2023 at 10.30a.m at Debts Recovery Tribunal-II, 1STfloor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined

Given under my hand and seal of this Tribunal on this day 14th day of June,2023.

(By order of the Court)
ASST REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL - II
HYDERABAD.


## డిమాండ్ల సాధనకై వ్యవసాయ 'వర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ ఆందోళన

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాత వార్త:** తమ డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ రీసెర్చ్ విద్యార్థులు ధర్నా చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం ఆందోళన ప్రారంభించిన విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని తమ సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వాటిని పట్టించుకోవడం లేదన్నారు. ప్రధానంగా రెండు సమస్యలపై రీసెర్చ్‌ను బహిష్కరించి ధర్నాకు దిగినట్లు తెలిపారు. రీసెర్చ్ పూర్తి అయిన తర్వాత పట్టా అందుకునేందుకు తాము చేసిన రీసెర్చ్ నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ జర్నల్స్ (నాస్)లో ప్రచురించాల్సి ఉంటుందని చెప్పారు. ఆ తర్వాతనే తమకు యూనివర్సిటీ గుర్తింపు ఇచ్చి పట్టా అందచేస్తుం దని తెలియచేవారు. అయితే గతంలో 5 రేటింగ్ ఉన్న జర్నల్స్ లో తమ రీసెర్చ్ పబ్లిష్ అయితే సరిపోయేదని పేర్కొన్నారు.

# ఒకేరోజు ఐదు వందేభారత్ రైళ్లు

# ప్రారంభించిన మోడీ

## ఐదు రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరుగుతుందన్న రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్

**భోపాల్, జూన్ 27:** మధ్యప్రదేశ్‌నుంచి ఐదు వందేభారత్ రైళ్లకు మంగళవారం పచ్చజెండా ఊపి ప్రధానిమోడీ ప్రారంభించారు. రెండింటిని ప్రత్యక్షంగా ప్రారంభిస్తే మరో మూడు రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. దీనితోప్రధాని ప్రకటించిన 75 వందేభారత్ రైళ్లలో ఇప్పటికీ 23రైళ్ల పట్టాలెక్కాయి. మధ్యప్రదేశ్ షాహ్డోల్ జిల్లాలో పర్యటించిన ప్రధాని మొదట భోపాల్ రాణి కమలాపాటి రైల్వేస్టేషన్‌కు చేరుకుని భోపాల్ ఇండోర్, భోపాల్ జబల్‌పూర్‌మధ్య వందేభారత్‌రైళ్లనుప్రారంభించారు. అనంతరం గోవా ముంబయి ధార్వాడ్ బెంగళూరు, హతియా పాట్నా వందేభారత్‌రైళ్లను వర్చువల్‌గాప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ మాట్లాడుతూ ఈరోజు ప్రారంభించిన రైళ్లు రాష్ట్రాలమధ్య కనెక్టివిటీనిపెంచుతాయని, మధ్యప్రదేశ్, గోవా; కర్ణాటక, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలమధ్య అనుబంధాలను మరింత మెరుగుపరుస్తాయని అన్నారు. వాణిజ్యపరంగా పర్యాటకంగా కూడా ఈ కనెక్టివిటీ ఉపకరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రైల్వేశాఖమంత్రి అశ్వినీవైష్ణవ్, గవర్నర్ మంగుభాయ్‌పటేల్, ముఖ్యమంత్రిశివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రులు నరేంద్రసింగ్‌తోమర్, జ్యోతిరాదిత్యసింధియాలు పాల్గొన్నారు. వాస్తవానికి మంగళవారం ఉదయం భోపాల్ ఎయిర్‌పోర్టునుంచి రాణి కమలాపతి రైల్వేస్టేషన్‌కు ప్రధాని హెలికాప్టర్‌లో




రావాల్సి ఉండగా వాతావరణం అనుకూలించలేదు. దీనితో రోడ్డుమార్గం ద్వారా ఆయన స్టేషన్‌ను చేరుకున్నట్లు బిజెపి రాష్ట్రమీడియా ఇన్‌ఛార్జి ఆశిష్ అగర్వాల్ తెలిపారు. ఇదిలా ఉంటే మధ్యప్రదేశ్‌లో ఈ ఏడాద ఇచివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో ఒకేసారి రెండు వందేభారత్‌రైళ్లనుప్రారంభించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



## స్కూటర్‌పై ఏడుగురు పిల్లలతో డ్రైవింగ్

### అరెస్టు చేశారు.. ఫైన్ వేశారు

**ముంబయి, జూన్ 27:** మహారాష్ట్ర రాజధాని ముంబయినగరానికి చెందిన ఒక వ్యక్తి తన స్కూటర్‌పై ఏకంగా ఏడుగురు పిల్లలను ఎక్కించుకుని తన బైక్‌ను డ్రైవ్‌చేస్తుండటం సంచలనం కలిగించింది. ముంబయి వాసి ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా స్కూటర్‌పై ఏడుగురుపిల్లల్ని ఎక్కించుకుని పాఠశాలలో వదిలిపెట్టేందుకు బయలు దేరాడు. ఓ వ్యక్తి వీడియోతీసి పోలీసులకు ట్యాగ్‌చేస్తూ ట్విట్టర్‌లో పోస్టుచేసాడు. ఈ విడియో వైరల్‌కావడంతో విచారణచేసిన పోలీసులు స్కూటీ డ్రైవ్‌చేసిన వ్యక్తిని అరెస్టుచేసారు. ఈ వ్యక్తి కొబ్బరిబొండాల వ్యాపారంచేస్తున్న మునావర్‌షాగా గుర్తించారు. షా తన స్కూటర్‌పై ఇద్దరుపిల్లలుముందునిలబడి ఉండగా మరో ముగ్గురు స్కూటీ సేఫ్టీ స్టీల్‌పైపుపైకి ఎక్కి నిలురచున్నారు. మరో ఇద్దరు వాహనం క్రాష్‌గార్డుపై నిలబడి ఉనానరు. విడియోలో కనిపిస్తున్న ఏడుగురిలో నలుగురు మునవ్వర్‌షా పిల్లలుకాగా మిగిలినవారు పొరుగింటిపిల్లలుగా పోలీసులు గుర్తించారు.

# ఎపిలో గోల్డ్‌మైన్ తవ్వేందుకు ఎన్ఎండిసి ఒప్పందం

### తొలి విడతలో రూ.500 కోట్లు పైగా పెట్టుబడి

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ఖనిజ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) ఆంధ్రప్రదేశ్‌లో బంగారపు గనులు తవ్వేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం ఆ రాష్ట్ర ప్రభుత్వంతో త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు ఎన్ఎండిసి అధికారవర్గాలు వెల్లడించాయి. చిత్తూరు జిల్లాలో బంగారం గని కోసం చర్యలను వేగవంతం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి విడతలో 61 మిలియన్ డాలర్లు అంటే 500 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టనుంది. ఈ బ్లాక్ కోసం మైనింగ్ లీజుకు తీసుకున్న మూడేళ్ల లోపు గని పనులు పూర్తి చేయాల్సి ఉంది. అలాగే 1.83 మిలియన్ టన్నుల బంగారం నిల్వలు ఉన్న ఈ బ్లాక్‌లో టన్నుకు 5.15 గ్రాముల బంగారం మాత్రమే రానున్నదని అధికారుల అంచనా.

## తెలంగాణది ఎన్నో సంవత్సరాల చరిత్ర

### సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణకు ఎన్నో సంవత్సరాల చరిత్ర, నాగరికత, సాంస్కృతిక వారసత్వం ఉన్నదని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె అశోక్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర సాధన ఉద్యమానికి ప్రత్యేకత ఉందన్నారు. అనేక ఒడిదొడికులను అధిగమించి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు నాయకత్వంలో శాంతియుత పద్ధతిలో అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేసి 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం గత 9 సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా పురోగమిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇటీవలనే దశాబ్ది ఆవిర్భావ వేడుకలను వాడ వాడలా ఘనంగా జరుపుకు న్నామని తెలిపారు. రాష్ట్ర సాధన ఉద్యమం, వివిధ సంఘటనలు, ప్రజల ఆకాంక్షకు సంబంధించిన ఆధారాలు ఫోటోలను సేకరించాలని ప్రభుత్వం సంకల్పించినట్లు తెలిపారు. తెలంగాణ చరిత్ర, రాష్ట్ర సాధన ఉద్యమమునకు సంబంధించిన ఆధారాలు, ఫోటోలు, వీడియోలను ఇతర సమకాలిక అంశాలను జులై 5వ తేది లోపు స్పెషల్ కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ మాసబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్, హైదరాబాద్-500028కు పంపాలని అశోక్‌రెడ్డి సూచించారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. మిగిలిన వివరాల కొరకు జి బిమల్‌దేవ్, అసిస్టెంట్ డైరక్టర్(ఫోటో) మొబైల్ నంబర్ 9949351523ను సంప్రదించవచ్చునని ప్రత్యేక కమిషనర్ సూచించారు

## ఒఆర్ఆర్‌పై స్పీడు పెరిగింది

### గంటకి 120 కిలోమీటర్ల వేగం

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాత వార్త:** ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాల స్పీడును పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం గంటలకు 100 కిలోమీటర్లు మాత్రమే ఉంది. అయితే ఈ స్పీడును గంటకు 120 కిలోమీటర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మంత్రి కెటిఆర్ మంగళవారం నిర్వహించిన ఓ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ట్విట్టర్‌లో వెల్లడించారు. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


Vi

**మాతో చెప్పండి**

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**
మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**
మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.
- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**
- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**
Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శ్రీ.ప్రసాద్ నాయర్, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శ్రీ.ప్రసాద్ నాయర్, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్- 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**
వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000/ఫ్యా: +91 79 2323 2251
Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345


## సింగరేణి ఉత్తర్వులు వివాదాస్పదం

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ఉద్యోగులకు సంబంధించి సింగరేణి జారీ చేసిన ఉత్తర్వులు వివాదాస్పదమైంది. సింగరేణి బొగ్గు గనులు, డిపార్ట్‌మెంట్ల పరిసర ప్రాంతాల్లో కోళ్లు, మేకల బలి, మందు పార్టీలు చేసుకోరాదంటూ సంస్థ యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి అధికారులు జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్‌లతో సహా, కొందరు ఉద్యోగులు మందు పార్టీలు చేసుకుంటున్నారని ఇది దుష్ప్రవర్తన కిందకు వస్తుందని స్పష్టం చేసింది. తాము ఇచ్చిన ఉత్తర్వులను కాదని గనులు, డిపార్ట్‌మెంట్ల ఆవరణల్లో మందు పార్టీలు చేసుకున్నట్లయితే అటు వంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కాగా సింగరేణి పరిధిలోని బొగ్గు గనులు, డిపార్టమెంట్ల పరిధిలో ఉన్న మైసమ్మ తల్లి తదితర ఆలయాల్లో కోళ్లు, మేకలు కోసి ఉద్యోగులు సామూహిక విందు చేసుకోవడం, మందు తాగడం ఆనాదిగా వస్తోంది. ఇదే విషయాన్ని సింగరేణి ఉద్యోగ సంఘాలకు చెందిన నాయకులు పేర్కొంటూ ఇటువంటి ఉత్తర్వులు విడుదల చేయడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఉత్తర్వుల ద్వారా పూజా కార్యక్రమాలను నిర్వహించవద్దని సింగరేణి యాజమాన్యం పేర్కొనడం వారి మనోభావాలను దెబ్బతీయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తక్షణం ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD

O.A. NO.196 of 2023

HDFC BANK LTD., ...Applicant
AND
A RAJU ...Defendant(s)

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. Mr. A Raju, S/o. Aerrolla Yadaiah, Age: 50 years, occ: Business, R/o. 2-3, Near Committee Hall, Neknampur, Rajendra Nagar, Puppala Guda, Hyderabad- 500089, Telangana state. Also at: Mr. A Raju, S/o. Aerrolla Yadaiah, Age: 50 years, Occ: Business, C/o. Celebrations banquet hall, Plot no.22, rod no.14, Besides scholars International school, Alkapur township, Hyderabad-500089, Telangana state. Borrower ...Defendants

Please take the summons in the above O.A.No.196 of 2023 filed by the Applicant for Recovery of money of Rs.31,57,531.51 PS against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Daily, news paper and posted the matter to 28.07.2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 28.07.2023 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1stfloor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence 05th Dayof June,2023.

(By order of the Court)
ASST REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL - II
HYDERABAD.


## 'రైతు బంధు' రెండోరోజు రూ.1,278.60 కోట్లు జమ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాత వార్త:** తెలంగాణలో రైతు బంధు కింద రెండో రోజు 1,278.60 కోట్ల రూపాయలను విడుదల చేశారు. ఈ మేరకు వీటి వివరాలను వ్యవసాయ మంత్రి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. రెండోరోజు 16 లక్షల98వేల 957 మంది రైతులకు పెట్టుబడి సాయం అందించింది. సోమ, మంగళవారాల్లో 39 లక్షల 54 వేల 138 మంది రైతులకు 1,921.18 కోట్ల రూపాయలను జమ చేశారని తెలిపింది.


తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం
(పి.ఆర్) పి.ఐ.యు, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా

టెండర్ నోటీసు సంఖ్య : T5/03/2023-24 తేది: 26.06.2023
రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి 63 పనులకు టెండర్లను ఆహ్వానించనైనది. పనులు : 63. అంచనా విలువ : (సుమారు) రూ. 454.91 లక్షలు. దరఖాస్తు తీసుకొనుటకు చివరి తేది: 07.07.2023 సాయంత్రం 5.00 గంటల వరకు. టెండర్ షెడ్యూల్ పొందుటకు చివరి తేది : 13.07.2023 సాయంత్రం 5.00 గంటల వరకు. టెండర్ వేయు తేది : 14.07.2023 సాయంత్రం 3.00 గంటల వరకు. టెండర్ తెరచు తేది: 14.07.2023 సాయంత్రం 3.30 గంటలకు. మరిన్ని వివరాలు ఈ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించబడిన టెండర్ నోటీసులో లభించును.
సం/-, జిల్లా పంచాయత్ రాజ్ ఇంజినీర్, (పి.ఆర్) పి.ఐ.యు మేడ్చల్-మల్కాజిగిరి.
DIPR.No.837-DP/CL/Advt/1/2023-24 తేది: 27.06.2023



**ప్రకటన**

**బహనాగా బజార్ (బాలాసోర్) రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులందరికీ/సమీప రక్తసంబంధీకులకు**

12841 షాలిమార్ - ఎమ్‌జిఆర్ చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మరియు 12864 ఎస్ఎమ్‌విబి హౌరా ఎక్స్‌ప్రెస్ బహనాగా బజార్, జిల్లా-బాలాసోర్ (ఒడిశా) వద్ద ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులు/సమీప రక్తసంబంధీకులను భారతీయ రైల్వే ఇందుమూలంగా అభ్యర్థించడమేమనగా ఇంకా గుర్తించబడని మృతదేహాలను క్లెయిమ్ చేయడానికి మరణించిన వారితో వారి గుర్తింపు మరియు సంబంధాన్ని ధ్రువీకరించడానికి వారి DNA నమూనాలను ఇవ్వగలరు.

**వేదిక**
**అకడమిక్ బ్లాక్ (కమిటీ రూమ్), AIIMS, భువనేశ్వర్**

దయచేసి దిగువ తెలుపబడిన అధికారులను సంప్రదించగలరు.

**139**
భారతీయ రైల్వే హెల్ప్‌లైన్
శ్రీ దిగంబర్ పాఢి, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్, మొబైల్ - 8455887604
శ్రీ బిస్వనాథ్ పాఢి, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్, మొబైల్ - 8455885967
శ్రీ బి. తపన్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మొబైల్ - 8455885040
శ్రీ వికాస్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మొబైల్ - 8455885041
భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో సహాయం కొరకు: 0674-2534027
ఈస్ట్ కోస్ట్ రైల్వే కంట్రోల్ రూమ్ వద్ద సహాయం కొరకు, భువనేశ్వర్ 8455885999
మరియు ఖుర్దా రోడ్ వద్ద- 8455887999

PUB : 0694 A0972

భారతీయ రైల్వేలు

వార్త

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది.

-హాలిఫాక్స్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశ వ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బందిఉంది. ఎన్నో నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండుకాదు వేలాది టన్నుల మాదక ద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నాయి. మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతున్నా, ఎంతో హడావుడి చేసి కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా, అవేమీ ఆగడంలేదు. సరఫరా అవుతున్న దాంట్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదనేది కాదనలేని వాస్తవం. తాజాగా హైదరాబాద్‌లో హాలీవుడ్ నిర్మాత ఎస్‌కెపి చౌదరిపట్టుబడ్డాడు. ఈ నెల పద్నాలుగున హైదరాబాద్ శివారులోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో దాదాపు ఎనభైగ్రాములకుపైగా కొకైన్ తోసహా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఆయనవద్ద నుంచి రెండు లక్షల రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్ మొబైల్ డేటాలో లభ్యమైన సమాచారం ఆధారంగా సినీ, రాజకీయ క్రీడారంగానికి చెందిన పలువురితో ఉన్న సంబంధాలు దర్యాప్తులో వెలుగుచూసినట్లు సమాచారం. ఇప్పటివరకు ఆ టెలిఫోన్‌కు సంబంధించి 200 మందికిపైగా పేర్లు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూడగా డజన్ మందికిపైగా ఆయన డ్రగ్స్ అమ్మినట్లు దర్యాప్తు అధికారులు కనుగొన్నట్లు చెప్తున్నారు. ఈ సందర్భంగా కొందరు సినీ నటీనటుల పేర్లు వెల్లడికావడంతో వారు పత్రికాముఖంగా ఆ వార్తలను ఖండించారు. హైదరాబాద్‌లో ఇలా పట్టుబడడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఎన్నోసార్లు పట్టుబడింది. ఒక్కసారి అయితే అప్పటి పోలీసు కమిషనర్ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి కొందరి ప్రముఖుల పేర్లున్నాయని, ఆధారాలు లభించగానే వెల్లడిస్తామని ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఆకేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్‌కేసుకు సంబంధించి సినీ ప్రముఖులను తమ కార్యాలయాలకు పిలిపించి ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు చేశారు. పెద్దఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఆకేసు కూడా ఏమైందో తెలియదు. ఒక్క తెలంగాణలోనే కాదు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. గత యేడాది చెన్నై, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ దాదాపు ఏడెనిమిది వందల కోట్లు ఉండవచ్చునని అధికారవర్గాలే చెపుతున్నాయి. అంతకుముందు యేడాది ఏప్రిల్ నెలలో కేరళ సమీపంలోని అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనంచేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగు వేలకోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంచనా వేశారు. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నదికాదు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో బయటపడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నదే. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణాపంపిణీ చేస్తున్న బాగోతం ఇటీవల అసోంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్‌లాంటి రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్న విషయం అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ముంబాయి వంటి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారింది. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలివస్తున్నాయో అంచనాలకే అందవు. గంజాయి సాగులో దేశంలోనే తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలోఉన్నాయి. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో ముఖ్యంగా వర్షాకాలంలో విస్తృతంగా సాగు చేస్తున్నారు. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలోఉన్న అమాయక ముఖ్యంగా గిరిజన రైతు కూలీలపై కేసులు పెడుతున్నారు. ఇటు గంజాయి కానీ, అటు అత్యంతవిలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాన్ని యధాతథంగా కొనసాగించుకుంటున్నారు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నది. స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మత్తు వల్ల జరిగే కష్టనష్టాల గూర్చి మూడురోజులపాటు హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో విద్యార్థులు ఈవైపు మొగ్గు చూపుతున్నారని అందులో విద్యార్థినీలు అధికశాతం ఉన్నట్లు ఉన్నత పోలీసుఅధికారి ఈ సదస్సులో వెల్లడించడం మరింతగా ఆందోళన కలిగించే అంశం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులతోపాటు వారి వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవాలి.

మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.



**జిడ్డు కృష్ణమూర్తి**

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.



**హెర్మన్ మెల్‌విల్**

## ప్రజావాక్కు

### ఉచిత సీట్లు కేటాయించాలి

ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 20 శాతం ఉచిత సీట్లు ఎటువంటి రుసుము తీసుకోకుండా విద్యార్థులకు కేటాయించాలని విద్యాహక్కుచట్టం 2009చెప్తోంది. ఇందులో పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాలనే తారతమ్యం లేకుండా ఈ సీట్లు కేటాయించాలి. దాన్ని సమగ్రంగా అమలుపరిచి పిల్లలకు 20శాతంసీట్లు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తద్వారా చట్టంపరిరక్షించడం, పిల్లలకు విద్యను అందించినట్లు అవుతుంది. అయితే విద్యాచట్టాన్ని రాష్ట్రంలోని ఆయా ప్రైవేట్, కార్పొరేట్‌స్కూళ్లు ఏమాత్రం అమలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. చట్టంలోని అంశాలు, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకునే అధికారం విద్యాశాఖకు ఉంది. అందులో భాగంగా చట్టాన్ని అమలుపరచని ఆయా స్కూళ్ల అనుమతులు రద్దు చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ఆల్ ఈజ్ వెల్

ఆల్ ఈజ్ వెల్ అనేది అందమైన అబద్ధం. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరూ ఆనందంగా ఉన్నారు అని ఇస్తున్న సర్వేల్లో నిజాయితీ నిబద్ధత ఉండదు. మాట తప్పను మడమ తిప్పను అన్నమాట ప్రకారం ఉద్యోగుల సిపిఎస్ బదులుగాజిపిఎస్ ప్రవేశపెట్టాలని ఆలోచన. హెచ్‌ఆర్‌ఎ తగ్గించడం, డిఎలు ఇవ్వకపోవడం రెగ్యులర్ పోస్టులలో రిటైర్మెంట్ వేకెన్సీలో ఉద్యోగులను నియమించకుండా త్రిశంకుస్వర్గంలాంటి విలేజ్‌వార్డ్ సెక్రటరీలు వలంటీర్‌వ్యవస్థ గందరగోళాన్ని అయోమయాన్ని తెచ్చిపెడుతూ ఉన్నది. భజనదారుల భజంత్రీల వల్ల నిజాలు పాలకులకు తెలియకుండాపోతాయా?. ముఖ్యంగా ఉద్యోగులు చాలా అసంతృప్తితో ఉన్నారు. విద్యావ్యవస్థ మరీ దారుణంగా ఉంది. వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారు ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### దేశానికి సేవ చేయాలి

ఇటీవల కాలంలో మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకువెళ్లి ఉద్యోగాలు చేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాటయోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన, మానప్రాణాలు పోగొట్టుకున్నారు. దేశ పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు చేయడం ఆపివేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఉద్యోగాల విప్లవం ఎక్కడ?

2021జూన్ నెలలో ఉద్యోగాల విప్లవం పేరిట ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేసింది. ఇందుకోసం కోట్లు ఖర్చుపెట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేయించింది. ప్రభుత్వంఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలువేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదుల సంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలులేవు. అది ఒక జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు. గ్రూప్ 2 ఉద్యోగాలు 2021 సంవత్సరం ఆగస్టులోనే విడుదల కావాలి. కానీ ఇప్పటివరకు కూడా అవి విడుదలకాలేదు. కానీ ప్రభుత్వంమాత్రం ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించుకుంది.

-పాలేగార్ శ్రీరాములనాయుడు, కర్నూల్

### అన్నదాతకు నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్నివిత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదునుచూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది. ఇప్పుడు అన్నదాతలకునకిలీ పత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్ల ద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూఉన్నాయి. పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు యేటా నకిలీవిత్తనాల దందాపై నిఘా పెడుతున్నా అక్రమార్కులు పొరుగురాష్ట్రాల నుంచి వివిధ జిల్లాలోని గ్రామాలకు ఏజెంట్ల ద్వారా చేరుస్తూనే ఉన్నారనే ఆరోపణలున్నాయి. నకిలీ విత్తనాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. అదే 2003 డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండుసంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్‌కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయకారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైన వారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పు నిచ్చింది. ఇది న్యాయపరమైన అంశం. ఇట్టి విషయాన్ని ఎవరికి చెప్పాలోతెలిసినా చేతకానితనం వెంటాడుతుంది.

-సి.శేఖర్, పాలమూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విపక్షాల ఐక్యత సాధ్యమేనా?

***దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్నిరాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్టవేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టువిడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధారపడిఉంది. 2024లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకేకాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలాకాకుండా మరోకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు.***



డాక్టర్ తిరుణహరిశేషు

మరొక 11 నెలలో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరగబోతున్నాయి. వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించిన భారతీయ జనతాపార్టీని మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించకుండా అడ్డుకోడానికి యూపిఎ భాగస్వామ్య పక్షాలతోపాటు భావ సారూప్యత మరికొన్ని విపక్షాలు ఒక కూటమిగా ఏర్పడాలనే రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నట్లుగా కనపడుతుంది. 2024 లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఎదుర్కోవడానికి బలమైన జాతీయ ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటు చేయడానికి గత కొంతకాలంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశానికి ఆరుగురు ముఖ్యమంత్రులతోపాటు 17 పార్టీలకు చెందిన 32మంది నాయకులు హాజరై భవిష్యత్తు ప్రణాళికలపై బిజెపిని ఎదుర్కొనే రాజకీయ వ్యూహాలపై చర్చించారు. ఈ సమావేశంలో చిన్న చిన్న బేధాభిప్రాయాలు వ్యక్తమైనా బిజెపిని కలిసికట్టుగా ఎదుర్కొని ఓడించాలనే విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే విపక్షాల అస్తిత్వానికి ప్రమాదం ఉందనే విషయం విపక్ష పార్టీలకు కూడా తెలుసు. కాబట్టి ఎలాగైనా కలిసికట్టుగా మోడీని ఎదుర్కొని విజయం సాధించాలనే అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మోడీ అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తున్న సమయంలోనే దేశంలోని 17పార్టీలకు చెందిన విపక్ష నేతలు పాట్నాలో మోడీని ఓడించడానికి ఐక్యతారాగం వినిపించడం రాజకీయంగా పెద్ద దుమారాన్నే లేపింది అనిచెప్పాలి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. కాబట్టి ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి లోక్‌సభ ఎన్నికలలో రాజకీయంగా కలిసివస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, బిజెపిలు ముఖాముఖి తలపడుతుంటే తెలంగాణ మిజోరంలలో మాత్రం అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ మిజో నేషనల్ ఫ్రంట్ లాంటి ప్రాంతీయ పార్టీలతో జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉన్నది కాబట్టి గతంలో గెలిచిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లను నిలబెట్టుకుని తెలంగాణలో గెలిస్తే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలపడి లోక్‌సభ ఎన్నికల నాటికి తన బలాన్ని పెంచుకోగలుగుతుంది. అదే సమయంలో బిజెపికి ఆ మేరకు నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలలో 82 లోక్‌సభ స్థానాలు ఉంటే 65 లోక్‌సభ స్థానాలలో బిజెపినే విజయం సాధించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో 2019లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కానీ లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘోరమైన ఓటమిని చవిచూసింది. ఈ మూడు రాష్ట్రాలలో 65 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపి 61 లోక్‌సభ స్థానాలు గెలిచింది. కాంగ్రెస్‌ఈ రాష్ట్రాలలో అధికారంలో ఉండి కూడా లోక్‌సభ ఎన్నికలలో దారుణమైన ఓటమిని చవిచూసింది. కాబట్టి ఈ రాష్ట్రాలలో రాబోయే శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ బలపడి బిజెపి బలహీనపడుతుంది. 13 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే బలమైన పార్టీగా బిజెపి అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఓడించడం అంత తేలికైన విషయం కాదని బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలకు కూడా తెలుసు. కానీ గట్టిగా పోరాడితే బిజెపి అజేయ శక్తి ఏమీకాదని బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక శాసనసభ ఎన్నికలు నిరూపించాయి. బలమైన మోడీని బిజెపిని ఎదుర్కోవడానికి విపక్షాల ఐక్యత సాధ్యమేనా? ఒకవేళ సాధ్యమైతే విపక్ష కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారు అనే



చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. నూతన పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతికి బదులుగా ప్రధాని ప్రారంభించటాన్ని దేశంలోని 20 రాజకీయ పార్టీలు సంయుక్తంగా వ్యతిరేకించాయి. అలాగే రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసిన సందర్భంలో హిండెన్‌బర్గ్ నివేదిక సందర్భంగా అదానీపై వచ్చిన ఆరోపణల సందర్భంగా పార్లమెంటులో జరిగిన పరిణామాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని కాదని ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లెఫ్టినెంట్ గవర్నర్‌కి అధికారాలు దాఖలు చేసే ఆర్డినెన్స్‌ని కేంద్రం తీసుకురావడం లాంటి అంశాలు కూడా విపక్షాల ఐక్యతకు దారితీసాయి. బిజెపికి వ్యతిరేకంగా జాతీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు విషయంలో మొదట తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చొరవ తీసుకున్నా పెద్దగా స్పందన రాలేదు. కానీ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఎన్డీయే నుండి వేరుపడి యుపిఎ పక్షాలతో జత కలిసిన తర్వాత విపక్షాల ఐక్యతకు నితీష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నట్లుగానే కనిపిస్తుంది. విపక్షాల ఐక్య కూటమికి నితీష్‌కుమార్‌ని కన్వీనర్‌గా నియమించడానికి అన్ని పక్షాలు అంగీకరించే అవకాశాలే కనిపిస్తున్నాయి. నితీష్ నాయకత్వం పట్ల కాంగ్రెస్ పార్టీకి కూడా పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. అందుకే పాట్నాలో నితీష్ అధ్యక్షతన నిర్వహించిన విపక్షాల కూటమి సమావేశానికి 17 పార్టీలు హాజరైనాయి. సిమ్లాలో జరగబోయే రెండవ సమావేశానికి విపక్షాల ఐక్యతపై అజెండాపై కొంతమేరకు స్పష్టత వచ్చే అవకాశంఉంది. నేషనల్ ఫ్రంట్ యునైటెడ్ ఫ్రంట్‌ల తర్వాత మరొకసారి జాతీయ రాజకీయాలలో బలమైన ఫ్రంట్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లేకుండా కూటమి సాధ్యంకాదు. ఒకవేళ ఏర్పడినా అది బలహీనంగా కనిపిస్తుంది అని మమతా బెనర్జీ అఖిలేష్ యాదవ్, కేజ్రీవాల్ లాంటి వాళ్లను ఒప్పించడంలో నితీష్ సఫలీకృతులైనారు. ఎన్నికల తర్వాత ఎన్ని కల నాటికి మరికొన్ని పార్టీలను విపక్ష కూటమికి చేర్చే రాజకీయ చాణిక్యం నితీష్‌కుమార్‌కి ఉంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాతకూటమి భాగస్వామ్య పక్షాలపై కెసిఆర్ జాతీయ రాజకీయాలలో పోషించబోయే పాత్రపై మరింత స్పష్టత వచ్చే అవకా శం లేకపోలేదు. భారతీయ జనతాపార్టీ మూడోసారి గెలుపు కోసం మోడీ చరిష్మానే నమ్ముకున్నట్లుగా కనిపిస్తుంది. మోడీ బ్రాండ్ ఇమేజ్ బిజెపిని గెలుపు తీరాలకు చేరుస్తుందని ఆ పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై మోడీకి లభిస్తున్న ఆదరణ ఇటీవల మోడీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాని మోడీని ది బాస్ అనిపొగడ్తలతో ముంచెత్తటం, దేశంలో మోడీకి దీటైన నాయకుడు విపక్షాలకు లేకపోవడం, ఇప్పటికే దేశంలో 60 శాతానికిపైగా ప్రజలుమోడీ ప్రధానమంత్రిగా సరైనవ్యక్తి అని భావి స్తున్నారని సర్వేసంస్థలు చెప్పడం బిజెపి గెలుపునకు అనుకూలించే అంశాలే. ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో మోడీ మొదటిస్థానంలో ఉన్నారనిమార్నింగ్ కన్సల్ట్ లాంటి సంస్థలుచెప్పున్నాయి. గుజరాత్‌లో బిజెపిని గెలి పించిన మోడీ చరిష్మా కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో పనిచేయ లేదు. కర్ణాటక ఎన్నికలలో బిజెపి గెలుపుకోసం మోడీ విస్తృతంగా ప్రచారం చేసినా బిజెపి ఓటమిని అడ్డుకోలేకపోయారు. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి నాకు మరొక అవకాశం ఇవ్వండి అని మోడీప్రజల మనసులు గెలవడానికి ప్రయత్నించే అవకాశాలే స్పష్టంగా కనపడుతున్నాయి. గత రెండు లోక్‌సభ ఎన్నికలలో సునాయాసంగా గెలిచిన బిజెపికి మూడోసారి గెలుపు అంత సులభం కాదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న 17నుండి20 పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి 450లోక్‌సభ స్థానాలలో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టగలిగితే బిజెపి విజయాన్ని అడుకునే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ నితీష్‌కుమార్, మమతా బెనర్జీ స్టాలిన్ తేజస్వి యాదవ్ అఖిలేష్ యాదవ్ శరత్‌పవార్, ఉద్ధవ్‌ఠాకరేలు కలిసి 2024 లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొంటే బిజెపికి రాజకీయంగా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కాంగ్రెస్‌పార్టీ 100కిపైగా లోక్‌సభ స్థానాలు గెలవ గలిగితే అఖిలేష్ యాదవ్‌యూపిలో బిజెపి విజయాన్ని అడ్డుకోగలిగితే బిజెపి హ్యాట్రిక్ విజయానికి దూరం జరిగినట్లే. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్ని రాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్ట వేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టు విడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధార పడి ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకే కాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలా కాకుండా మరొకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు. ●

# మెరుగుపడుతున్న జీవన ప్రమాణాలు

బి.మధు

ప్రపంచవ్యాప్తంగా 173 దేశాల్లో నెలకొన్న ప్రజారోగ్య వసతులు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక/వినోదాత్మక సంపదలు, విద్య, స్థిరత్వ ప్రజాపాలన, మౌలిక వనరుల కల్పన వంటి అంశాల్లో 173 దేశాల ప్రపంచ నగరాల నివాసయోగ్యత, దేశాల జీవన ప్రమాణాలను అధ్యయనం చేసిన 'ఎకానమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్, ఈఐయూ' సంస్థ గ్లోబల్ లివబిలిటీ ఇండెక్స్ లేదా ప్రపంచ నివాసయోగ్య సూచిక 2023' అనబడే నివేదికను ఇటీవల విడుదల చేసింది. కరోనా నిబంధనలు తొలగి, కల్లోల వాతావరణం సమసిపోవడంతో ప్రజాజీవితాలు పూర్వపు స్థితికిరావడం, విద్యాలయాలు వడివడిగా తెరుచుకోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు, నివాస యోగ్యతలు కొంతమేరకు మెరుగుపడినట్లు నివేదిక స్పష్టం చేసింది. అత్యంత నివాసయోగ్యమైన 173 విశ్వనగరాల జాబితాలో వియన్నా (ఆస్ట్రియా) నగరం 'సిటీ ఆఫ్ డ్రీమ్స్'గా పిలువబడుతూ ప్రథమ స్థానం దక్కించుకోగా తరువాత 2,3 స్థానాలకు కోపెన్‌హాగన్ (డెన్మార్క్), మెల్బర్న్ (ఆస్ట్రేలియా), సిడ్నీ ( ఆస్ట్రేలియా) నగరాలు దక్కించుకున్నాయి. తొలి 10 నివాసయోగ్య నగరాల జాబితాలో కెనడాకు చెందిన మూడు నగరాలు (7వస్థానంలో కాల్గరీ, 5వస్థానంలో వాంకోవర్, 9వ స్థానంలో టొరంటో) స్విస్‌కు చెందిన 2 నగరాలు (6వస్థానంలో జూరిచ్, 7వస్థానంలో జెనీవా) ఒసాకా (జపాన్)తోపాటు అక్లాండ్ (న్యూజిలాండ్) నగరాలు 10వస్థానంలో నిలిచాయి. నివాసయోగ్య జాబితాలో చివరన దమాస్కస్ (సిరియా), ట్రిపోలీ (లిబియా), అల్జియర్స్ (అల్జీరియా) నగరాలు 173, 172, 171 వరుస స్థానాల్లో నిలిచాయి. ఈ నగరాల్లో ప్రజాసంక్షోభాలు, తీవ్రవాదం, అశాంతియుత వాతావరణాల కారణంగా జీవన ప్రమాణాలు, నివాసయోగ్యతలో చిట్టచివరగా నిలిచాయనిస్పష్టం అవుతున్నది. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌కు 165వ స్థానం, కరాచీ (పాకిస్థాన్)కు 169వ స్థానం, డాకా (బంగ్లాదేశ్)కు 166వస్థానం దక్కాయి. ప్రపంచవ్యాప్త 173 దేశాల నివాసయోగ్యత సూచిక జాబితాలో ఇండియా54వస్థానం దక్కించుకోవడం కొంత ఊరటనిస్తున్నప్పటికీ మనదేశంలోని ఐదు మహానగరాలైన న్యూఢిల్లీ (141 ర్యాంకు) ముంబాయి (141 ర్యాంకు), అహ్మదాబాదు (147 ర్యాంకు) చెన్నై (144 ర్యాంకు) బెంగళూరు (148 ర్యాంకు) జాబితాలో కొంతవరకు చివరి ర్యాంకులను పొందడం అసంతృప్తికి కారణం అవుతున్నది. మన మహానగరాల్లో నెలకొని ఉన్న గాలి కాలుష్యం, వాహన రద్దీ, రోడ్డు వసతులు, ప్రజారవాణా లాంటి అంశాలు మన స్థానాలను చివరికి చేర్చుతున్నాయని అర్థం అవుతున్నది. అత్యంత ఉత్తమ జీవన ప్రమాణాలు కలిగిన 84 దేశాల జాబితాలో నెదర్లాండ్, డెన్మార్క్, స్విస్, లాక్జెన్బర్గ్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, ఆస్ట్రియా, ఓమెన్, ఆస్ట్రేలియా, నార్వేదేశాలు తొలి 10 స్థానాలను దక్కించుకున్నాయి. ఇదే జాబితాలో జపాన్ (13వస్థానం), యూఎస్ (17), కెనడా (25), సింగపూర్ (28), ఫ్రాన్స్ (30) స్థానాల్లో నిలిచి ఇతర దేశాలకు ఆదర్శంగా వెలుగుతున్నాయి. ఇండియాకు 54వ స్థానం దక్కగా చివరన 84వ స్థానంలో నైజీరియా, 83వ స్థానంలో బంగ్లాదేశ్, 81వస్థానంలో శ్రీలంక, 67వ స్థానంలో పాకిస్థాన్, 66వస్థానంలో రష్యా, 65వస్థానంలో చైనా, 59వస్థానంలో ఉక్రెయిన్ దేశాలు చోటు పొందాయి. ప్రపంచ ఇన్నొవేషన్ ఇండెక్స్ 2023లో 42వ స్థానం, క్లైమేట్ ఛేంజ్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో 8వస్థానం, యూఏఈ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 144వస్థానం, హెన్లీ ఇండెక్స్‌లో 84వస్థానం, వరల్డ్ హాపీనెస్ రిపోర్ట్‌లో 126వ స్థానం, ఎలక్టోరల్ డెమక్రసీ ఇండెక్స్‌లో 108వ స్థానం, గ్లోబల్ టెర్రరిజమ్ ఇండెక్స్‌లో 13వస్థానం, గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్‌లో 4వస్థానం, జీవన వ్యయ సూచికలో 138వస్థానం, ప్రపంచ క్రైమ్‌సూచికలో 77వస్థానం, హెల్త్‌కేర్ సూచికలో 45వస్థానం, కాలుష్య సూచికలో 31వస్థానం, స్థిరాస్తి సూచికలో 80వస్థానం, ట్రాఫిక్ ఇండెక్స్‌లో 8వస్థానం పొందాయని మనకు తెలుస్తున్నది. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారతంలో పేదరికం, నిరక్షరాస్యత, అసమానతలు, అవినీతి, కాలుష్యం, లింగ అసమానతలు, తీవ్రవాదం, కుల మత, విభేదాలు, ప్రాంతీయ భావనలు, నిరుద్యోగం, డ్రగ్స్, ఆల్కహాల్ దురలవాట్లు లాంటివి అనేకం ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వ ఆలోచనలకు గొడుగులు పట్టి ప్రపంచ దేశాల ముందు సగర్వంగానే నిలుస్తున్నట్లు విదితం అవుతున్నది. ●

# పర్యావరణంపై ఇ-వ్యర్థాల ప్రభావం

డి.జె.మోహనరావు

మానవుడు మొదటిసారిగా తయారు చేసిన గొడ్డలి నుండి తన మేధస్సుతో ఎన్నో ఆవిష్కరణలు చేసి పారిశ్రామిక యుగానికి రావడానికి చాలా ఏళ్లు పట్టింది. కానీ అప్పటి నుండి చాలా తక్కువ కాలంలోనే ఇప్పుడున్న కంప్యూటర్ యుగానికి వచ్చేశాడు. ఇంతవేగంగా రావడానికి కారణం ఎలక్ట్రానిక్స్ రంగంలో వచ్చిన అనేక నూతన ఆవిష్కరణలు. 1948 సంవత్సరంలో ట్రాన్సిస్టర్ అనే చిన్నఎలక్ట్రానిక్ పరికరాన్ని కొనుగొన్న తరువాత వెనక్కిచూడలేదు. ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న ప్రతీ ఎలక్ట్రానిక్ పరికరంలో ప్రాసెసర్ ఉంటుంది. అందులో లక్షల సంఖ్యలో ట్రాన్సిస్టర్లు ఉంటాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు మానవ జీవన విధానాన్ని సుఖమయం చేశాయి. ఈ పరికరాలు, ఉపకరణాలు అన్నింటికీ కొంత జీవిత కాలం మాత్రమే ఉంటుంది. తరువాత వీటిని బయటపడేయవలసిందే. గృహవినోద పరికరాలు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, డెస్క్‌టాప్ కంప్యూటర్లు, మెడికల్ యంత్రాలు, లాప్‌టాప్‌లు, స్మార్ట్ టి.విలు, జిరాక్స్ యంత్రాలు, డి.వి.డి.లు, బ్లూరేలు, రిమోట్‌లు, స్మార్ట్‌వాచీలు, చార్జర్లు, మొదలైన ఉపకరణాలు వాటి జీవితకాలం పూర్తి అయిపోయిన తరువాత బయటకు పారవేయవలసిందే. కాలం పూర్తయి మధ్యలో చెడిపోయిన, విరిగిపోయిన, పాడైపోయిన, పనిచేయకుండా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా ఉపకరణాలను ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు అంటారు. ఈ వ్యర్థాలలో మనకు హాని కలిగించని రాగి, బంగారం, వెండి, ప్లాటినం, పల్లాడియం వంటి లోహాలు, హాని కలిగించే సీసం, పాదరసం, కాడ్మియం, సెలీనియం, క్రోమియం వంటి అత్యంత విషపూరిత మూలకాలు ఉంటాయి. ఇ-వ్యర్థాలు సరైన యాజమాన్య నిర్వహణ పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఐక్యరాజ్యసమితికి సంబంధించిన గ్లోబల్ ఇ-వేస్ట్ మానిటర్ 2020 నివేదిక ప్రకారం 2019 సంవత్సరంలో 53.6 మిలియన్ టన్నులు ఉన్న ఇ-వ్యర్థాలు 2030 నాటికి 74.7 మిలియన్ టన్నులు చేరుకుంటాయి. సగటున ప్రతీ సంవత్సరం 2.5 మిలియన్ టన్నులు పెరుగుతున్నాయి. ఈ నివేదిక ప్రకారం భారతదేశం 2019లో 3.2 మిలియన్ టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. చైనా (10.1 మిలియన్ టన్నులు) యునైటెడ్ స్టేట్స్ (6.9 మిలియన్ టన్నులు) ఉత్పత్తి చేసింది. 2018-19లో దేశంలో ఉత్పత్తి చేయబడిన ఇ-వ్యర్థాలలో కేవలం పది శాతం 2017-18లో ఉత్పత్తి చేయబడిన వాటిలో 3.5శాతం మాత్రమే భారత దేశం సేకరించిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటీవలి



నివేదికలో పేర్కొంది. ఫ్రాస్ట్ అండ్ సులివన్ అంచనాల ప్రకారం భారతదేశంలో మొత్తం ఇ-వ్యర్థాల పరిమాణం 2025 నాటికి కనీసం 11.5 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. భారతదేశంలో దాదాపు 450 రిజిస్టర్డ్ ఇ-వేస్ట్ రీసైక్లర్‌లు ఉన్నాయి. ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగం 2025వరకు ఆదాయంలో 14శాతం వరకు సమ్మేళనం వార్షిక వృద్ధిరేటుతో వృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-వేస్ట్ ఉత్పత్తిదారుగా ఉంది. సంవత్సరానికి 3.23 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తుంది. మనదేశంలో ఒక సంవత్సర కాలంలో సుమారుగా కంప్యూటర్ పరికరాల నుండి 70 శాతం, స్మార్ట్ ఫోన్లు, ఇతర టెలికాం పరికరాల నుండి 12శాతం, విద్యుత్ పరికరాల నుండి 7 శాతం, వైద్యపరికరాల నుండి 8 శాతం, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి 3శాతం ఇ-వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. 2020-2021లో భారతదేశం 3.4లక్షల టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. ఇ-వ్యర్థాలు 2018-19లో మొత్తం 7.1 లక్షల టన్నులు. 2019-20లో 10.14 లక్షల టన్నులు ఉత్పత్తి చేయబడ్డాయి. ప్రతి సంవత్సరంలో సుమారు 31శాతం పెరుగుదల నమోదవుతుంది. రాష్ట్రాలపరంగా చూస్తే మొదటి మూడు స్థానాలలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లున్నాయి. నగరాలలో ముంబాయి తొలిస్థానంలో ఉండగా ఢిల్లీ, బెంగళూరు తరువాత రెండు, మూడు స్థానాలలో నిలుస్తున్నాయి. ఇ-చెత్త వల్ల మానవ శరీరంపై దుష్ప్రభావాలు చూపుతాయి. లెడ్ (సీసం) మూత్రపిండాలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చిన్నారుల ఎదుగుదలను అడ్డుకుంటుంది. బేరియం మెదడువాపు వ్యాధికి దారితీస్తుంది. కణజాలాన్ని నాశనం చేస్తుంది. గుండె, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. హెక్సావాలెంట్ క్రోమియం డి.ఎన్.ఎ వ్యవస్థను నాశనం చేస్తుంది. ఫాస్ఫరస్ జ్ఞాపకశక్తిని నశింపచేస్తుంది. బెరీలియం కేన్సర్ వ్యాధికి దారితీస్తుందని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది. మెర్క్యురీ మెదడు, మూత్రపిండాలపై తీవ్రప్రభావం చూపిస్తుంది. మహిళల్లో పిల్లల్నికనే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇ-వ్యర్థాలు వేడెక్కినప్పుడు అందులో ఉండే విషపూరితరసాయనాలు వాతావరణంలోకి విడుదలవుతాయి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలోకనిపించే సీసం, జింక్, బేరియం మొదలైనవి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అలాగే ఇ-వ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భ జల కాలుష్యానికి దారితీస్తుంది. కావున వీటిశుద్ధికి సాధారణ చెత్తకి పాటిస్తున్న పద్ధతులలో కాకుండా జాతీయ కాలుష్య నియంత్రణా మండలి సూచించే పద్ధతులని పాటించాలి. సాధారణ ప్రజలకు వీటి శుద్ధిగురించి పెద్దగా తెలియదు. కావున సంబంధిత అధికారులు తెలియచేయాలి. ప్రజలు కూడా వారికి సహకరించాలి. ●

# దీపావళిని సెలవు దినంగా ప్రకటించిన న్యూయార్క్

**వాషింగ్టన్, జూన్ 26:** దీపావళి అంటే వెలుగుల పండుగ. మనదేశంలో గొప్ప పండుగలలో ఇది ఒకటి. ఈ పండుగను అగ్రరాజ్యం అమెరికాలోనూ ఘనంగా నిర్వహిస్తారు. దీంతో న్యూయార్క్ ప్రభుత్వం దీపావళిని సెలవు దినంగా ప్రకటించి మన దేశ సంస్కృతికి మరిన్ని వెలుగులు నింపింది. దీపావళి పండుగను అమెరికాలో సెలవు దినంగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లును తీసుకొచ్చిన విషయం విదితమే. ఇప్పుడు దానిని న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. పాఠశాల సెలవుల క్యాలెండర్‌లోని 'బ్రూక్లిన్-క్వీన్స్ డే' స్థానంలో దీపావళిని చేర్చినట్లు న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ సోమవారం ప్రకటించారు. చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని గుర్తు చేసుకోవడానికి వేలాది మంది న్యూయార్క్ వాసులు ప్రతి సంవత్సరం దీపావళిని నిర్వహించుకుంటారు. చట్టసభ్యులు ఇటీవల దీపావళి యాక్ట్ డే బిల్లును రూపొందించారు. ఇప్పుడు దీనికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఇది అందరి విజయమని పేర్కొన్నారు. ఇది అందరికీ ముందుగా వచ్చిన శుభ్ దీపావళి అని మేయర్ ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. బిల్లుపై గవర్నర్ కాథీ హెచుల్ సంతకం చేస్తారన్న నమ్మకం ఉందని మేయర్ తెలిపారు. దీనిని గవర్నర్ చట్టంగా రూపొందించాల్సి ఉంది.



# 'దేశద్రోహ'చట్టం కొనసాగాల్సిందే!

## లా కమిషన్‌చైర్మన్ రితురాజ్ అవస్థి



**న్యూఢిల్లీ,జూన్ 27:** ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితులను పరిగణన లోనికి తీసుకుంటే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిందేనని లాకమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థి వెల్లడించారు. విద్రోహ చట్టాలను రద్దు చేయాల్సిందేనన్న డిమాండ్లపై ఆయన స్పందించారు. జమ్ముకాశ్మీర్‌నుంచి కేరళవరకూ, పంజాబ్‌నుంచి ఈశాన్యం వరకూ కూడా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూస్తే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని లాకమిషన్‌ఛైర్మన్ పేర్కొన్నారు. ప్యానెల్ ఇచ్చిన సిఫారసులను ఆయన సమర్థించారు. సుప్రీంకోర్టు గత ఏడాది ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఈ చట్టం దుర్వినియోగం కాకుండా మరిన్ని నిబంధనలు రూపొందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యేక చట్టాలు అంటే ఉపిఎ చట్టం, ఎన్ఎస్ఎ చట్టం వంటివి ఇప్పటికే ఉన్నప్పటికీ విద్రోహక చట్టంతరహాలో లేవని, అందువల్లనే స్పష్టమైన దేశద్రోహచట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతల పరిరక్షణకు ఈ చట్టం అవసరమవుతుందని ఆయన అన్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి అనేక దేశాలు ఈ బ్రిటిష్‌కాలం నాటి చట్టాన్ని రద్దుచేసాయన్న అంశంపై స్పందిస్తూ అందుకు అనుగుణంగా ఆదేశాలు కొత్తచట్టాలు రూపొందించుకున్నాయన్నారు. ఐపిసిలోని 124ఎఅధికరణం దేశద్రోహ కార్యకలాపాల నిరోధక సెక్షన్‌గా రూపొందించారు. అయితే ఈ చట్టాన్ని ప్రస్తుతపరిస్థితుల దృష్ట్యా కొనసాగించడమే మేలని అన్నారు. అసమ్మతిని అణగదొక్కేందుకు ఈచట్టాన్ని దుర్వినియోగంచేస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు ఇదొక ప్రధాన అస్త్రంగాకూడా మారే అవకాశం ఉందని అధికారపక్ష నేతలు ముందుగానే కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈచట్టం ఇన్‌స్పెక్టర్ ఆ పైస్థాయి అధికారి మాత్రమే ప్రాథమిక దర్యాప్తు చేయాలనినిర్దేశిస్తోందని అవస్థిచెప్పారు. విచారణకూడా ఏడురోజుల్లోపే పూర్తిచేయాలి. సంబంధిత పై అధికారికి నివేదిక అందచేయాలని, ఆ తర్వాత ఎఫ్ఐఆర్‌నమోదుకు అనుమతులు వస్తాయని లాకమిషన్ సూచించింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం సాక్ష్యాధారాలు ఉన్నాయని గుర్తిస్తే దేశద్రోహచట్టంకింద ఎఫ్ఐఆర్‌నమోదుచేస్తారు. అప్పుడే ఐపిసి సెక్షన్ 124ఎకింద కేసునమోదవుతుందని లాకమిషన్‌ఛైర్మన్ చెప్పారు. అయితే ఇందుకు అనేక మార్గదర్శకాలను కూడా కేంద్రానికి అందచేసినట్లు తెలిపారు. ఏపరిస్థితుల్లో ఈ నేరం జరిగిందన్నదికూడ ఆముఖ్యమని గుర్తించాలని కర్ణాటక మాజీ చీఫ్‌జస్టిస్ చేసిన సూచనలనుకూడా పరిగణనలోనికి తసీఉకున్నట్లు వివరించారు. అలాగే శిక్ష పొడిగింపును లాకమిషన్ సూచించలేదన్నారు. ఈ చట్టంపరిదిలో మూడేళ్ల వరకూ జైలుశిక్ష ఉంటుంది. జరిమానాతోకానీ లేకుండా కాని మూడేళ్లవరకూ మాత్రమే ఉంటుంది. అయితే అవసరమైతే శిక్షను జీవితఖైదుకు పొడిగించే అవకాశం ఉంటుంది. జరిమానా కూడా విదించే అవకాశం ఉందని సూచిస్తోంది. అయితే తాము ఈశిక్షా విధానంలో చాలా తేడా ఉన్నందున ప్రస్తుతం ఉన్న మూడేళ్లనుంచి ఏడేళ్లవరకూ మాత్రమే సిఫారసుచేసామని లాకమిషన్ ఛైర్మన్‌చెప్పారు. బ్రిటిష్‌కాలం నాటి చట్టం అని ఈ చట్టాన్ని రద్దుచేసేపరిస్థితులు ఇపుడు లేవని, కొనసాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. బ్రిటన్‌లో ఈచట్టాన్ని రద్దుచేయాలని యుకె లాకమిషన్ 1977లోనే సిఫారసుచేసింది. అయితే 2009లో మాత్రమే రద్దుచేసింది.

# లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్

## 'యానిమేషన్ విడియో'

## ఎన్నికల ఆన్‌లైన్ ప్రచారం షురూచేసిన 'హస్తం'



**న్యూఢిల్లీ, జూన్ 27:** దేశంలో వచ్చే ఏడాది రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచే ప్రచారం ప్రారంభించింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే ఆన్‌లైన్ ప్రచారం ప్రారంభించింది. మరోపక్క బిజెపిసైతం ఆన్‌లైన్‌ప్రచారం ఇప్పటికే షురూచేయడంతో బిజెపి విభజన రాజకీయాలు చేస్తున్నదన్న ప్రచారాన్ని విమర్శిస్తూ మొహబ్బత్‌కి దుకాన్ పేరిట ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియో ఇపుడు ప్రచారంలోకి వచ్చింది.
ఈ విడియోలు రాహుల్‌గాంధీని దేశాన్ని ఐకమత్యంతో ఉంచేందుకు కృషిచేస్తున్నారని, చెపుతూ భారత్‌జోడోయాత్రను ఉదాహరణగా చూపించింది. 1.43 నిమిషాల విడియోను కాంగ్రెస్ తన అధికారిక ట్విట్టర్‌లో విడుదలచేసింది. ఈ విడియోలో గాంధీ అన్ని జాతులను ఏకీకృతంచేసేందుకు కృషి చేస్తున్నారని, అందుకోసమే భారత్‌జోడో యాత్రను నిర్వహించారని చెపుతూ ఇందుకోసం ఒక కీలకమైన పాటను కూడా జోడించింది. కిసీకి ముస్కుహాతోంపే హో నిసార్ అనే రాజ్‌కపూర్ సినిమా ఆనారిలోని పాటను తెర వెనుక వినిపించింది. ఈ పాట చివరిలోనే ఈ విడియోలో సబ్‌కే వాస్తేహో జిస్కే దిల్‌మే ప్యార్ గాంధీ ఉసీకానామ్‌హై అని ముగించింది. అయితే బిజెపి అప్పటికే తన తొమ్మిదేళ్ల పాలనపై ఒక విడియోను విడుదల చేసింది. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దేక్రమంలో భారత్ ప్రధాని మోడీ విశేషకృషి చేస్తున్నారంటూ తొమ్మిదేళ్ల కార్యాచరణను ఈ విడియోలో వివరించింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యానిమేటెడ్ విడియోలో ప్రధాని మోడీ ఒక రథాన్ని నడుపుతున్నట్లు చూపించారు. ఆ రథంపై ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగం ఈ మూడింటినీ వాహనపైభాగంలో ప్రముఖంగా చూపించారు. అలాగే హోం మంత్రి అమిత్‌షా ఒక హిందూ ముస్లిం వ్యక్తుల మధ్య చిచ్చుపెడుతున్నట్లు కనిపిస్తే మధ్యలోకి రాహుల్‌గాంధీ వచ్చి వారిద్దరినీ ఏకంచేసే ప్రయత్నం చేస్తున్నట్లు విడియోలో చూపించారు. అలాగే మోడీ నడుపుతున్న రథంపై ఉన్న ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగాలను గొలుసులతో కట్టిపడేసినట్లు చూపించారు. రాహుల్‌గాంధీ ఒక ట్రక్కులో ప్రయాణిస్తూ నఫ్రత్‌కా బజార్ బోర్డుఉన్న ప్రాంతం మీదుగా వెళుతున్నట్లు కనిపించింది.
అది దాటుకువెళ్లిన వెను వెంటనే కాంగ్రెస్ మొహబ్బత్‌కి దుకాన్ అన్న బ్యానర్‌తో కనిపించింది.
రాహుల్‌గాంధీ తన భారత్‌జోడో యాత్రలో విద్వేష బాజార్‌ల నుంచి ఇపుడు భారత్‌లో ప్రేమాభిమానాల దుకాణాలు తెరుచుకున్నాయని చేసిన వ్యాఖ్యలకు అర్థం వచ్చేలా ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియోను రూపొందించారు.



# హిమాచల్ జలదిగ్బంధంలో 300 రోడ్లు

## నిలిచిన చార్‌ధామ్ యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 27:** నైరుతి రుతుపవనాల రాకతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. వర్షాలు, వరదల కారణంగా 300కుపైగా రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.' కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న 350 సున్నిత ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది' అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణగా ఆరు మరణాలు సంభవించాయి. అదేవిధంగా కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు వెళ్లే మార్గంలో ప్రతికూల వాతావరణం కారణంగా చార్‌ధామ్ యాత్ర నిలిచిపోయింది. 'వేర్వేరు ప్రాంతాల్లో హిమపాతం, వర్షాలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ అనుమతించిన తర్వాత పర్యాటకులు తమ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతున్నాం' అని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మీడియాకు వెల్లడించారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి, చమోలీ, పితోరాగఢ్, రుద్రప్రయాగ, బాగేశ్వర్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక దేశ రాజధాని నగరం ఢిల్లీకి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పుణెకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది.

# ఢిల్లీ సిఎం వసతి భవనం నిర్మాణంపై కాగ్ ప్రత్యేక దర్యాప్తు

## ఎల్జీ సిఫారసులపై కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ బంగ్లాకు నిర్వహించిన మరమ్మతులకు అయిన వ్యయంపై కేంద్ర టాప్ ఆడిటర్‌తో దర్యాప్తుజరిపించాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఈ మరమ్మతుల వ్యయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నట్లు కేంద్రానికి లేఖరాసారు. కాగ్ దర్యాప్తుచేయాలని జారీచేసిన ఆదేశంపై ఆప్ తీవ్రంగాధ్వజమెత్తింది. ముఖ్యమంత్రి నివాసానికి జరిపిన మరమ్మతులపై కాగ్ ఆడిట్, దర్యాప్తునకు ఆదేశించడం బిజెపి కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని, నియంతృత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. బిజెపి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను అప్రతిష్ట పాలుచేయాలనే ఈ కుట్రకు పాల్పడిందని, తెరవెనుక రాజకీయాలతో అధికారంలాక్కోవాలన్న కుట్రలుచేస్తోందని ఆప్ ప్రతినిధి విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో చోటుచేసుకున్న కుంభకోణాలపై ముందు దృష్టిసారించాలనికోరారు. సీఎం నివాసం ఆధునీకరణ వ్యయంపై తలెత్తిన అవకతవకలు, లోపాలపై కాగ్ ప్రత్యేక దర్యాప్తుచేస్తుందని హోంశాఖ ఆదేశించింది. ఈ భవనం పునర్నిర్మాణంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఉత్తరఢిల్లీ సివిల్‌లైన్స్‌లో ఉన్న ఈ భవనం నిర్మాణంలో అవకతవకలు లోపాలున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రానికి లేఖరాస్తూ ఆడిట్‌జరిపించాలనిసూచించారు. ఆధునీకరణ అంటే కొన్ని మార్పులు లేదా కొంత అదనపు జోడింపులు మాత్రమే ఉంటాయని, అలా కాకుండా పూర్తిస్థాయిలో పునరిర్మాణం జరిగిందని ప్రజాపనులశాఖ ఈభవనం నిర్మించిందన్నారు. ఈశాఖ ముందుగా ఈ పనిచేపట్టేందుకు అనుమతులు పొందలేదని, ప్రస్తుతభవనాన్ని కూల్చివేసేందుకు కూడా అనుమతులు లేవని గవర్నర్‌కు ఫిర్యాదులు అందాయి. 15-20 కోట్లు అయ్యే ఈ భవనం రానురాను 53కోట్లకుపెరిగిందని ఎల్జీ తన లేఖలోపేర్కొన్నారు. ఎల్జీలేఖపై ఆప్ ప్రతినిధి ఎంపి సంజయ్‌సింగ్‌మాట్లాడుతూ ప్రధానిమోడీ తాను ఒక సన్యాసినని చెప్పుకుంటూ 500 కోట్లతోకూడిన భవనం నిర్మించుకున్నారని, ఇపుడు ఆయన నివసిస్తున్న భవనం ఆధునీకరణపై 90 కోట్లు వ్యయంచేసారని సంజయ్‌సింగ్ గుర్తుచేసారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు మధ్యప్రదేశ్‌లోని వ్యాపమ్ కుంభకోణం, అయోధ్యరామ్ మందిర్‌లోని చందా కుంభకోణం, అస్సాం ముఖ్యమంత్రి కుంభకోణం వంటి వాటిని ముందు దర్యాప్తుచేయాలని ఆప్ డిమాండ్‌చేసింది.



# బెంగాల్ సిఎం మమత హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్!



**కోల్‌కతా, జూన్27:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. ఉత్తర బెంగాల్ సిలిగురిలోని సెవోక్ ఎయిర్‌బేస్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే వాతావరణం అను కూలించక పోవ దంతోనే మమ తా హెలి కాప్టర్ అత్య వసరంగా దిగినట్లు తెలుస్తోంది. జల్‌పాయగురి జిల్లా కేంద్రంతో పాటు అక్కడి క్రాంతి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మమతా బెనర్జీ పాల్గొ న్నారు. అనంతరం మరో సభలో పాల్గొ నేందుకు బయలు దేరారు. అదే సమయంలో అక్కడ ప్రతి కూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఆమె ప్రయాణిస్తున్న సెవోక్ ఎయిర్‌బేస్‌లో అత్యవసరంగా దిగింది.
అయితే ముఖ్య మంత్రి మమతా బెనర్జీ బెనర్జీకి స్వల్ప గాయాలయ్యాయి. ఆమె సురక్షితంగా ఉన్నట్లు టిఎంసి నేత రాజీవ్ బెనర్జీ వెల్లడించారు.



# గంగానది ఒడ్డున సిద్ధూ కుమారుడి నిశ్చితార్థం

**న్యూఢిల్లీ, జూన్27:** సీనియర్ నేత, పంజాబ్ పిసిసి మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. అతడి కుమారుడు కరణ్‌సిద్ధూ పాటియాలాకు చెందిన ఇనాయత్ రంధావాను వివాహం చేసుకొన్నాడు. తాజాగా వీరి నిశ్చితార్థం గంగానది ఒడ్డున కుటుంబసభ్యుల సమక్షంలో నిరాడంబరంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫొటోను సిద్ధూ తన ట్విటర్ ఖాతాలో షేర్ చేస్తూ కాబోయే కోడలిని పరిచయం చేశారు. నా కుమారుడు తన తల్లి కోరికను నెరవేర్చాడు. పవిత్ర దుర్గా అష్టమి వ్రతి తిథి నాడు గంగామాత ఒడిలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాడు. మా కాబోయే కోడలు ఇనాయత్ రంధావా. వీరిద్దరు ఉంగరాలు మార్చుకున్నారు అంటూ సిద్ధూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు. అందులో సిద్ధూ, ఆయన సతీమణి నవజ్యోత్ కౌర్, సిద్ధూ కుమార్తె రబియా సిద్ధూ కూడా ఉన్నారు. పాటియాలాకు చెందిన మనీందర్ రంధావా కుమార్తెనే ఇనాయత్. గతంలో ఆయన ఆర్మీలో పనిచేశారు. ప్రస్తుతం పంజాబ్ డిఫెన్స్ సర్వీస్ వేల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. కాగా 34 యేళ్ల క్రితం జరిగిన ఓ ఘర్షణకు సంబంధించిన కేసులో సిద్ధూ గతేడాది దోషిగా తేలి జైలుకెళ్లిన సంగతి తెలిసిందే. 10 నెలల జైలు శిక్షను ముగించుకుని ఈ యేడాది ఏప్రిల్‌లో పాటియాలా సెంట్రల్ జైలు నుంచి విడులయ్యారు. అప్పటి నుంచి ఆయన కుటుంబంతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. గత నెల ఆయన తన కుటుంబంతో కలిసి రిషికేశ్‌ను సందర్శించారు. ఇక సిద్ధూ సతీమణి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.

# 20 లక్షల కోట్ల కుంభకోణం గ్యారెంటీ

## ప్రతిపక్షాల భేటీపై ప్రధాని వ్యంగ్యాస్త్రాలు



**న్యూఢిల్లీ, జూన్27:** బీహార్‌లోని పాట్నాలో ఇటీవల జరిగిన ప్రతిపక్షాల భేటీపై ప్రధాని నరేంద్రమోడీ సెటైర్లు వేశారు. ఈ మధ్య గ్యారెంటీ అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. ఈ గ్యారంటీ అనేది అవినీతి గురించేనని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు బిజెపి కార్యకర్తలపై పడింది. ఇది లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించిన హామీ అని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ కొన్ని రోజుల కిందట వాళ్లు ఫొటో షూట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అందులో పాల్గొన్న వాళ్లను ఒకసారి గమనిస్తే ప్రతి ఒక్కరూ రూ.20 లక్షల కోట్ల కుంభకోణానికి గ్యారెంటీనే అని మీకు అర్థమైపోతుంది అని ఎద్దేవా చేశారు. ఒక్క కాంగ్రెస్ మాత్రమే లక్షల కోట్ల కుంభకోణాలు చేసిందని విమర్శించారు. కొంతమంది తమ పార్టీ కోసమే బతుకుతున్నారు. తమ పార్టీకి మాత్రమే లబ్ధి చేకూర్చాలని చూస్తారు. వారికి అవినీతిలో వాటా, కమిషన్ వస్తుంది. కష్టపడాల్సిన అవసరం ఉండదనే ఈ దారిని ఎంచుకున్నారు అని మోడీ ఆరోపించారు. ఈ పార్టీలకు స్కామ్‌ల అనుభవం మాత్రమే ఉందని మోడీ ఎద్దేవా చేశారు. అందుకే స్కామ్‌లకు సంబంధించిన హామీలే ఆ పార్టీలు ఇవ్వగలవన్నారు. ఈ విషయాన్ని దేశం గుర్తించాలని కోరారు. మరోవైపు కుంభకోణం చేసిన ప్రతిఒక్కరిపై చర్యలు తీసుకుంటామనే మోడీ గ్యారెంటీ కూడా ఉందని వివరించారు.

# లిథియం అయాన్ బ్యాటరీ ఆద్యుడు గుడినెఫ్ కన్నుమూత




**న్యూఢిల్లీ, జూన్ 27:** ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ లేనిదే ఓ గంట గడవని పరిస్థితి. స్మార్ట్‌ఫోన్ నుంచే నిజ జీవితంలో ఎన్నో ముఖ్యమైన పనులను చక్కబెట్టుకుంటున్నాం. మరి స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణలో కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీకి ఆద్యుడు, నోబెల్ పురస్కార గ్రహీత జాన్ బి గుడినెఫ్ తుది శ్వాస విడిచారు. నూరేళ్లు నిండిన ఆయన టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో ఆదివారం మరణించినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. నేడు స్మార్ట్ ఫోన్లనే కాదు, ల్యాప్ టాప్‌లు, టాబ్లెట్లు, ఎలక్ట్రిక్ వాహనాలకు లిథియం అయాన్ బ్యాటరీయే ఆధారంగా ఉండడం విదితమే. 1980లో ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో పనిచేసే సమయంలో గుడినెఫ్, లిథియం కోబాల్ట్ ఆక్సైడ్ క్యాథోడ్ బ్యాటరీని అభివృద్ధి చేశారు. బ్రిటిష్ కెమిస్ట్ డాక్టర్ విట్టింగ్ హామ్ అభివృద్ధి చేసిన డిజైన్‌ను ఈయన మరింత మెరుగుపరిచారు. అధిక ఇంధన నిల్వ సామర్థ్యం, భద్రతను మెరుగుపరిచారు. లిథియం అయాన్ బ్యాటరీ ఆవిష్కరణలో ముఖ్యపాత్ర పోషించినప్పటికీ తర్వాతి కాలంలో ఆయన రాయల్టీని పొందలేదు. బ్రిటిష్ ఆటోమిక్ ఎనర్జీ రీసెర్చ్ అసోసియేషన్‌తో బ్యాటరీ పరిశోధనపై హక్కులకు సంబంధించి సంతకం పెట్టేశారు. లిథియం అయాన్ బ్యాటరీ సామర్థ్యాలను గుర్తించిన స్విట్జర్లాండ్, జపాన్ శాస్త్రవేత్తలు వాటి పనితీరు పెంచడంపై దృష్టిపెట్టారు. లిథియంను గ్రాఫిటిక్ కార్బన్ లేయర్‌తో రూపొందించడం వల్ల వాటి పనితీరు మెరుగుపడుతుందని, సామర్థ్యం, భద్రత పెరుగుతుందని గుర్తించారు. చివరికి 1991లో సోనీ సంస్థ గుడినెఫ్ రూపొందించిన క్యాథోడ్, కార్బన్ అనోడ్‌తో కలిపి ప్రపంచంలో తొలి భద్రమైన లిథియం అయాన్ రీచార్జబుల్ బ్యాటరీ రూపొందించింది. 2019లో 97యేళ్ల వయసులో డాక్టర్ గుడినెఫ్ నోబెల్ పురస్కారం అందుకున్నారు. బ్యాటరీ టెక్నాలజీ అభివృద్ధిలో మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలిసి ఈ పురస్కారానికి నోచుకున్నారు.

# కుల్గాంలో మరో మిలిటెంట్ హతం

**శ్రీనగర్,జూన్ 27:** జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో మిలిటెంట్ హత మయ్యాడు. జమ్ముకాశ్మీర్‌లోని కులగామ్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఈ మిలిటెంట్ చనిపోయాడని, మరో సెక్యూరిటీ సిబ్బంది కూడా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మిలిటెంట్ ఎక్కడి వాడనే గుర్తింపుకోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి ఉగ్రవాద సాహిత్యం, భారీ ఎత్తున ఆయుధాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసు కున్నామని, మరింతగా గాలింపుచర్యలు చేపట్టినట్లు కాశ్మీర్‌జోన్ పోలీసులు తెలిపారు. సరిహద్దులమీదుగా ఇటీవలి కాలంలోడ్రోన్లద్వారా డ్రగ్స్ జారవిడవడం, ఆయుధాలను చేరవేయడం వంటివి విరివిగా జరుగుతున్న సంగతి తెలిసిందే. కాశ్మీర్ వైపు అయితే గస్తీ కట్టుదిట్టంగా ఉందని, భద్రతా బలగాలను ఏ మార్చేందుకు పంజాబ్‌సరిహద్దులను మిలి టెంట్లు, స్మగ్లర్లు ఎంచుకుంటున్నారు. తాజాగా జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి, కుల్గాం వంటి ప్రాంతాల్లో అంతర్జాతీయ సరిహద్దు వైపు నుంచి మిలిటెంట్లు జొరబాట్లకు ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. దీనితోభద్రతా బలగాలుకూడా ముమ్మర స్థాయిలో గాలింపుచేస్తుండటంతో ఎక్కడి కక్కడ మిలిటెంట్ల ఏరివేత సులువవుతోంది.

# వచ్చే ఎన్నికల కోసం ఇద్దరు అగ్రజుల భేటీ

## పాక్ మాజీలు నవాజ్ షరీఫ్, ఆసిఫ్‌ఆలీ జర్దారీల చర్చలు



**ఇస్లామాబాద్, జూన్ 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి నవాజ్‌షరీఫ్, మాజీ అధ్యక్షుడు ఆసిఫ్ ఆలీ జర్దారీలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో భేటీ కావడం పాక్‌రాజకీయాలనుప్రభావితంచేసింది. దేశంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల తేదీలు ఖరారుచేయడం, సీట్ల పంపకం వంటి వాటిపై వీరు సమావేశం అయ్యారు. పాకిస్థాన్ డెమక్రటిక్ మూవ్‌మెంట్ సంకీర్ణ కూటమిలో ఈ రెండుపార్టీలుకూడా భాగస్వాములుగా ఉన్నాయి. పిఎం నవాజ్ పిఎంఎల్ ఎన్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంటే జర్దారీ బేనజీర్‌భుట్టో స్థాపించిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి నాయకత్వం వహిస్తున్నారు. దుబాయిలో 26వ తేదీ ఈ ఇద్దరునేతలుసమావేశం అయి భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తేలింది. అలాగే ఎన్నికలకు వెళితే ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఎవరు ఉంటారు అన్న అశంపైనా చర్చలుజరిపారు. కీలక అంశాలపై ఇద్దరునేతలు ఏకాభిప్రాయంతోఉన్నట్లుతేలింది. ఆపద్ధర్మ ప్రభుత్వం అంటూ వస్తే అందుకు సంబంధించిన పేర్లను కూడా నిర్ణయించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలపై నెలకొన్న అనిశ్చితికి ముగింపు పలకాలని ఈఇద్దరునేతలునిర్ణయించారు. ఇటు ఆర్థికసంక్షోభంలోను, రాజకీయ అనిశ్చితిలోను ఉన్న పాకిస్థాన్ వచ్చే సార్వత్రికెన్నికలకోసం కసరత్తులుప్రారంభించింది. ఎన్నికలసంఘం ఈమేరకు సమావేశం కూడా నిర్వహించింది. మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్ విసిరిన సవాల్‌కు ధీటుగా సంకీర్ణకూటమి అత్యధి స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటువైపు దృష్టిసారించింది. వచ్చే ఆగస్టు 12వ తేదీతో ప్రస్తుత నేషనల్ అసెంబ్లీ కాలపరిమితి ముగుస్తుంది. 60 రోజులలోపు తాజాగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని పాకిస్తాన్ రాజ్యాంగం నిర్దేశించింది. వచ్చే అక్టోబరు లేదా నవంబరు మాసాల్లోనే నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలన్న లక్ష్యంతో నవాజ్, జర్దారీలున్నట్లు సమాచారం. ఎన్నికలకంటూ వస్తే ఆపద్ధర్మ ప్రతినిధిగా మౌలానా ఫజ్లుర్ రెహమాన్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు రెండుపార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయి. షరీఫ్ కుమార్తె మర్యం, జర్దారి కుమారుడు బిలావల్‌లు ఇప్పటికే దుబాయిలో ఉన్నారు. ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్‌కూడా దుబాయ్‌కు రానున్నారని సమాచారం. మరోసారి భేటీ అయి ఎన్నికలపై ఒక తుది ప్రణాళికను రూపొందిస్తారని చెపుతున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు, నేషనల్ డేటాబేస్ రిజిస్ట్రేషన్ అథారిటీలకు చేసిన నియామకాలపై కూడా వెల్లువెత్తిన నిరసనపైనా ఈ ఇద్దరునేతలు చర్చించినట్లు తేలింది.

# మైనార్టీ హక్కులపై ప్రశ్నించిన విలేకరికి వేధింపులు

## స్పందించిన శ్వేతసౌధం

**వాషింగ్టన్, జూన్ 27:** భారత్‌లో మైనార్టీ హక్కులపై ప్రధాని నరేంద్రమోడీని ప్రశ్నించిన విలేకరిని ఆన్‌లైన్‌లో వేధింపులకు గురి చేయడాన్ని శ్వేతసౌధం సోమవారం ఖండించింది. వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వాల్ స్ట్రీట్ జర్నల్‌కు చెందిన జర్నలిస్టు ఒకరు జాతీయ భద్రతా మండలిలో వ్యూహాత్మక కమ్యూనికేషన్‌ల సమన్వయకర్త జాన్ కిర్బీని ప్రశ్నించారు. తమ సహోద్యోగి సబ్రినా సిద్దిఖీ వేధింపులకు గురవుతున్నారని దీనిపై వైట్‌హౌస్ స్పందనను కోరారు. దీనికి కిర్బీ 'వేధింపుల గురించి మాకు సమాచారం అందింది. అది ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదు' అని బదులిచ్చారు. పాత్రికేయులు ఎలాంటి పరిస్థితుల్లో వేధింపులకు గురైనా వైట్‌హౌస్ ఖండిస్తుందన్నారు. పాత్రికేయులపై వేధింపులు ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వైట్‌హౌస్ అధికారి ఒకరు తెలిపారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన ప్రధాని మోడీ జూన్ 23న శ్వేత సౌధంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుఎస్ మీడియా నుంచి ఆయనకు ఓ ప్రశ్న ఎదురైంది. మైనార్టీ హక్కులను మెరుగు పరడానికి భారత్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది? అని ఓ విలేకరి ప్రశ్నించారు. దానికి ప్రధాని బదులిస్తూ, 'మీరు అడిగిన ప్రశ్న నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మన మంతా ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మన రక్తంలో నిండిపోయింది.
దానినే మనం శ్వాసిస్తున్నాం. అది మన రాజ్యాంగంలోనే ఉంది. మానవ విలువలు, హక్కులు లేకపోతే, ప్రజాస్వామ్యం అనేదే ఉండదు. మనం ప్రజా స్వామ్యంలో జీవిస్తున్నప్పుడు వివక్ష అనే ప్రశ్నే ఉండదు' అని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.

# మణిపూర్ అల్లర్లకు మయన్మార్ నుంచి ఆయుధాలు

**ఇంఫాల్, జూన్ 27:** మణిపూర్‌లో దాదాపు 50 రోజులుగా జరుగుతున్న అల్లర్లకు మయన్మార్ నుంచి ఆజ్యం పోస్తున్నారు. పొరుగునే ఉన్న మయన్మార్ నుంచి మణిపుర్‌లోని అల్లరి మూకలకు ఆయుధ సరఫరా జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. తాజాగా అక్రమ ఆయుధ సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను భద్రతా దళాలు అరెస్టు చేశాయి. దీనిలో ఐఆర్‌బి దళానికి చెందిన సిబ్బంది ఒకరు ఉండడం విశేషం. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఆయుధ స్మగ్లింగ్ గ్యాంగ్ గురించి భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఇంఫాల్ ఇస్ట్ డిస్ట్రిక్ట్ కమాండో బృందం, హెయిన్‌గాంగ్ పోలీసు, 16వ జాట్ రెజిమెంట్ సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్లను మొదలుపెట్టాయి. ఈ క్రమంలో ఆయుధాలు, మందుగుండు, రూ.2.5 లక్షల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు కార్లను స్వాధీనం చేసుకొన్నాయి. అ ఆయుధాలను వేర్పాటువాద గ్రూపులు మూడు వాహనాల్లో వెళ్లి కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ నెల్లోనే భారీ ఆయుధ లోడు మణిపుర్‌కు చేరుకొన్నట్లు సమాచారం. మయన్మార్-చైనా సరిహద్దుల్లోని ఆయుధ బ్లాక్ మార్కెట్ నుంచి వీటిని కొనుగోలు చేస్తున్నారు. మణిపుర్‌లో కొన్నాళ్లుగా తీవ్ర స్థాయిలో అల్లర్లు జరుగుతున్నాయి.
మే 3వ తేదీన గిరిజన సంఘీభావ ర్యాలీ హింసాత్మకంగా మారడం ఘర్షణలకు బీజం వేసింది. ఇక్కడ జాతుల మధ్య జరుగుతున్న ఘర్షణల్లో దాదాపు 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మైతేయ్, కుకీ తెగలు పరస్పరం దాడులకు పాల్పడుతున్నాయి.

# మణిపూర్‌లో 'నో వర్క్ నో పే'

## ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం ఆదేశాలు

**ఇంఫాల్, జూన్27:** అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరుకావడంలేదు. ఎప్పుడు ఎక్కడ ఎవరు దాడి చేస్తారోనని భయంతో చాలామంది ఇంటికే పరిమితం అవుతున్నారు. రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా అందులో చాలామంది గైర్హాజరు అవుతున్నారని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై తాజాగా ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ దృష్టి సారించారు. అల్లర్లను నియంత్రించే పని పోలీసులు, భద్రతా బలగాలు చూసుకుంటాయని, ఉద్యోగులు మాత్రం యధావిధిగా తమ విధులకు హాజరు కావాలని చెప్పారు. గైర్హాజరవుతున్నా ఉద్యోగులకు జీతంలో కోతలు తప్పవని, రాష్ట్రంలో 'నో వర్క్ నో పే' రూల్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. అల్లర్లు మొదలైనప్పటి నుంచి అన్ని శాఖల అధిపతులకు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర జనాభాలో సుమారు 53 శాతం ఉన్న మైతీలను ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్ జాబితాలో చేర్చడంతో మొదలైన అల్లర్లు రోజులు గడుస్తున్నా ఆగడంలేదు. మైతీలు, కుకీలు పరస్పర దాడులతో రాష్ట్రం రావణకాష్టంలా రగులుతోంది.
ఇప్పటివరకు దాదాపు వందమందికి పైగా జనం చనిపోయారు. ఆస్తి నష్టం లెక్కలు ఇప్పట్లో తేలేలా లేవని అధికారులు చెబుతున్నారు. శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు మణిపూర్‌లో మోహరించిన భద్రతాబలగాలు అల్లరి మూకలపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అల్లర్లను నియంత్రించేందుకు మణిపూర్ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఆర్మీ ట్వీట్ చేసింది.

# రాష్ట్రంలో 86,106 ఇంజినీరింగ్ సీట్లు

- 62,079 సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ
- 137 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు గుర్తింపు
- నేటి నుంచి వెబ్ఆప్షన్లకు అవకాశం
- సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది ఇంజనీరింగ్‌లో 86,106 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 62,079 సీట్లను భర్తీ చేయనున్నారు. మిగిలిన సీట్లు యాజమాన్య కోటాలో భర్తీ చేసుకోనున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది కన్వీనర్ కోటాలో 3554 సీట్లు తగ్గాయి. గత ఏడాది కన్వీనర్ కోటాలో 65,633 సీట్లు అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది 62,079 సీట్లు మాత్రమే అందుబాటులో ఉండనున్నట్టు ప్రకటిం చారు. రాష్ట్రంలో మంగళవారం సాయంత్రం వరకు 137 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపును ఇచ్చారు. వాటిలో 80,091 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ, యూనివర్సిటీ, యూని వర్సిటీ కాన్‌స్టిట్యూయంట్ కాలేజీలు 16 ఉండగా.. వాటిలో 4,713 సీట్లు అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలో 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1,302 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో 155 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కలిపి 86,106 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 62,079 సీట్లు కన్వీనర్ కోటాలో సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**ఇక బ్రాంచ్‌ల వారీగా సీట్లను పరిశీలిస్తే..**

రాష్ట్రంలో ఈ యేడాది ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో అన్ని బ్రాంచ్‌ల్లో కలిపి కన్వీనర్ కోటాలో 62,079 సీట్లు అందుబాటులో ఉండనున్నట్టు ఎంసెట్ కౌన్సె లింగ్ అధికారులు ప్రకటించారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో 15,897 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటలి జెన్స్ అండ్ డాటాసైన్స్‌లో 1554 సీట్లు, సివిల్ ఇంజనీరింగ్‌లో 3087 సీట్లు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(డాటాసైన్స్)లో 4515 సీట్లు, సీఎస్ఈ(సైబర్ సెక్యూరిటీ)లో 1344 సీట్లు, సీఎస్ఈ(ఏఐఎంఎల్)లో 7854 సీట్లు, ఈసీఈలో 9734 సీట్లు, ఈఈఈలో 3854 సీట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ)లో 3696 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 2667 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**ప్రాసెసింగ్ ఫీజు చెల్లించిన 54,029 మంది విద్యార్థులు**

ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి జులై 5 వరకు అవకాశం కల్పించారు. రేపటి నుంచి(జూన్ 28) జులై 6 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసా గుతుంది. అలాగే వెబ్ ఆప్షన్లను నేటి నుంచి జులై 8 వరకు కొనసాగిం చనున్నారు. ఇప్పటి వరకు 54,029 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు.

## విఠలేశ్వరుడికి, రుక్మిణీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం కెసిఆర్

### సాయంత్రం తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకుని హైదరాబాద్‌కు తిరిగి పయనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం శ్రీవిఠల్ రుక్మిణీ ఆలయ సందర్శన చేశారు. ఈ సందర్భంగా శ్రీవిఠలేశ్వర స్వామికి,రుక్మిణీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత అమ్మవారి పాదాలను పసుపు కుంకుమలతో అలంకరించి మొక్కుకున్నారు. ఆలయ అర్చకులు సిఎం కెసిఆర్ మెడలో తులసి మాల వేసి వేదమంత్రాలతో ఆశీర్వాదం అంజేశారు. అంతకు ముందు కెసిఆర్ ఆలయానికి చేరుకోగానే ప్రధాన ద్వారం దగ్గర ఆయనకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత కాషాయ వస్త్రం కప్పి సత్కరించారు. అనంతరం శ్రీవిఠలేశ్వరసామి, రుక్మిణీ అమ్మవార్లతో కూడిన ప్రతిమను,అదేవిధంగా రుక్మిణీ అమ్మవారి చిత్ర పటాన్ని సిఎం కెసిఆర్‌కు బహూకరించారు. అంతకు ముందు దైవ దర్శనం కోసం సిఎం ఆలయ ఆవరణలోని దుకాణ సముదాయాల నడుమ నడుచుకుంటూ వెళ్తుండగా ఓ వృద్ధ భక్తుడు ఆయనకు విఠలేశ్వరుడు, రుక్మిణీ అమ్మవార్లతో కూడి ఉన్న ప్రతిమను బహుకరించారు. సిఎం కెసిఆర్ ఎంతో వినమ్రంగా వృద్ధుడి నుంచి ఆ ప్రతిమను స్వీకరించారు. ఆ తర్వాత సిఎం అక్కడి నుంచి సర్కోలీ గ్రామానికి బయలు దేరారు. అక్కడ బహిరంగ సభలో పాల్గొన్న తర్వాత అక్కడి నుంచి తుల్జాపూర్ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ కొలువై ఉన్న తుల్జా భవానీ అమ్మవారిని సిఎం కెసిఆర్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో భవానీ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తుల్జా భవానీ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సిఎం కెసిఆర్ హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. సిఎం కెసిఆర్ తన రెండు రోజుల పర్యటన ముగించుకుని రోడ్డు మార్గంలోనే భారీ కాన్వాయ్ అర్థరాత్రి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.



మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి తదితరులు

## మూడు విద్యాసంస్థల్లో నాలుగేళ్ల ఇంటెగ్రేటెడ్ బిఎడ్ కోర్సు

### ఈ యేడాది నుంచే ప్రారంభం

### పరీక్షను నిర్వహించనున్న ఎన్‌టిఎ

### జూలై 19 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సును ఈ ఏడాది నుంచి అమలు చేయనున్నారు. 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రవేశ పరీక్షను నిర్వహించనుంది. నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఎన్‌సీఈటీ) పేరుతో పరీక్షను నిర్వహించనున్నారు. ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్(ఐటీఈపీ) పేరుతో కోర్సు ఉండనుంది. 2023-24 విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లను చేపట్టనున్నారు. 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సును రాష్ట్రంలో ఉన్న నేషనల్ ఉర్దూ యూనివర్సిటీతోపాటు వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ)తోపాటు, మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోనూ 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సును ప్రారంభించనున్నారు. ఉర్దూ యూనివర్సిటీలో బీఏ బీఈడీలో 50 సీట్లు, బీఎస్సీ బీఈడీలో 50 సీట్లు, బీకామ్ బీఈడీలో 50 సీట్లు ఉంటాయి. అలాగే ఎన్ఐటీలో బీఎస్సీ బీఈడీలో 50 సీట్లు, లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బీఏ బీఈడీ కోర్సులో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎన్‌సీఈటీ పరీక్షను ఎన్‌టీఏ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) పద్ధతిలో పరీక్షను నిర్వహిస్తారు. దరఖాస్తులను ఈ నెల 26 నుంచి జులై 19 వరకు స్వీకరించనున్నారు. జులై 20, 21 తేదిల్లో దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి అవకాశం కల్పించారు. పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను పరీక్షకు 3 రోజుల ముందు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించనున్నారు. పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది తరువాత తేదిలను ప్రకటిస్తామని ఎన్‌టీఏ తెలిపింది. పరీక్షను 13 భాషల్లో 178 నగరాల్లో నిర్వహించనున్నారు. పరీక్షను హిందీ, ఇంగ్లీష్‌తోపాటు తెలుగు, తమిళ్, మళయాళం తదితర 13 భాషల్లో నిర్వహించనున్నారు.

## ఆలోచనల నుంచే నూతన విద్యా సిద్ధాంతం

### ఒయు రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రస్తుతం అమలవుతున్న విద్యా విధానాన్ని సమీక్షించి విద్యపట్ల మన దృక్పథం మారాలని ఒయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి లక్ష్మినారాయణ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఈడీ కాలేజీల్లో రెండు రోజుల జాతీయ సెమినార్‌ను మంగళవారం ప్రారంభించారు. నేడు(బుధవారం) కూడా సెమినార్ కొనసాగనుంది. మాతృ భాష విద్య పట్ల మనం మరింత శ్రద్ధ వహించాలని లక్ష్మినారాయణ అన్నారు. ఎమర్జింగ్ పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్ జాతీయ సెమినార్‌కు దేశం నలుమూలల నుంచి 200 వరకు పరిశోధనా పత్రాలు వచ్చాయని సెమినార్ కన్వీనర్ డాక్టర్ పారిపెల్లి శంకర్ తెలిపారు. ఒక నూతన విద్యా సిద్ధాంతాన్ని ఈ సెమినార్ ఆలోచనల నుంచి రూపొందించడానికి నిపా(ఎన్ఐఈపీఏ) కేంద్రీయ విశ్వవిద్యాలయం కేరళ, హైదరాబాద్ డీఆర్‌డీవో, ఎంజీఎన్‌సీఆర్ఐ వంటి జాతీయ సంస్థల నిపుణులు ప్రొఫెసర్ ప్రణీతపాండా, డాక్టర్ తియాగో, డాక్టర్ వీరబ్రహ్మం, డబ్ల్యూజి ప్రసన్నకుమార్, ప్రొఫెసర్ కొరడా సుబ్రమణ్యం వివిధ అంశాలపై మాట్లాడారు.



ప్రసంగిస్తున్న బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్

### బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా

## బహుజన, వామపక్ష, విప్లవ, ప్రజాస్వామ్యశక్తులు ఏకం కావాలి

### బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ సూర్యప్రకాశ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 27, ప్రభాతవార్త:** బహుజన, వామపక్ష, విప్లవ, ప్రజాస్వామ్య శక్తులు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలాంటి ఆధిపత్య వర్గాల రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ పిలుపునిచ్చారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన లెఫ్ట్‌ఫ్రంట్(బిఎల్ఎఫ్) ఆధ్వర్యంలో తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బహుజన, వామపక్షాల పాత్ర అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నల్లా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో ప్రజాగొంతులుగా పనిచేసే శక్తులంతా ఉమ్మడిగా కలిసి రావాలని అన్నారు. ధరణి పేరుతో లక్షల ఎకరాల భూములు అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ ప్రొఫెసర్ మురళీమనోహార్, ఎంసిపిఐ(యు) కార్యదర్శి గాదగోని రవి, ప్రొఫెసరి తిరుమలి, ప్రొఫెసర్ వీరస్వామి, పాండురంగాచారి, బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేత కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు లేదా అక్టోబరులో కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం

- శిక్షణా కాలేజీల్లో ఏర్పాట్లపై డిజిపి అంజనీకుమార్ సమీక్ష





పోలీసు శిక్షణా కాలేజీల్లో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న డిజిపి అంజనీకుమార్. ఫొటోలో శిక్షణా విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి కూడా ఉన్నారు.

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో త్వరలో చేరనున్న 14 వేల పైచిలుకు కానిస్టేబుళ్లు, ఎస్ఐలకు శిక్షణ ఇచ్చేందుకు సంబంధించి జరుగుతున్న ఏ ర్పాట్లను డిజిపి అంజనీకుమార్ మంగళవారం సమీక్షించారు. డిజిపి కార్యా లయంలో శిక్షణా విభాగం ఐజి డాక్టర్ తరుణ్‌జోషితో కలిసి ఆయన ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పోలీసు శిక్షణా కాలేజీల ప్రిన్సిపాళ్లు విడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిజిపి అంజనీకుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖలో కానిస్టేబుళ్లు, ఎస్ఐల భర్తీకి సంబంధించిన ప్రక్రియ తుదిదశకు చేరిందని అన్నారు. వచ్చే సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో కానిస్టేబుళ్లతో పాటు ఎస్ఐలకు శిక్షణ మొదలు కానుందని డిజిపి తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు సర్కారు పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే 2018లో 11,023, 2020లో 16,282, 2023లో 14,881 పోలీసు ఉద్యోగాల భర్తీ జరిగిందని ఆయన వెల్లడించారు. శిక్షణలో భాగంగా పోలీసు అకాడమిలో 653, అంబర్‌పేట్ పోలీసు శిక్షణా కాలేజిలో 650, వరంగల్ పోలీసు శిక్షణా కాలేజిలో వెయ్యి మంది, కరీంనగర్ పోలీసు శిక్షణా కాలేజిలో 442, మేడ్చల్ పోలీసు శిక్షణా కాలేజీలో 250, హైదరాబాద్, కరీంనగర్ టౌన్, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్ టౌన్‌లలో 250 మంది చొప్పున, యూసుఫ్‌గూడలోని స్పెషల్ పోలీసు బెటాలియన్‌లో 400 మంది, కొండాపూర్‌లోని స్పెషల్ పోలీసు బెటాలియన్‌లో 450 మంది, డిచ్‌పల్లి స్పెషల్ పోలీసు బెటాలియన్‌లో 350 మంది, మంచిర్యాల స్పెషల్ పోలీసు బెటాలియన్‌లో 325 మందికి శిక్షణ ఇచ్చేం దుకు ఏర్పాట్లు పూర్తయినందున ఈ కేంద్రాల్లో ఎక్కడా తేడా రాకుండా చూడాలని అధికారులను డిజిపి ఆదేశించారు. మహి ళా పోలీసుల శిక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

శిక్షణ ప్రారంభంకాక ముందే అన్ని శిక్షణ కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు, శిక్షణకు కావాల్సిన పరిక రాలను సమకూర్చుకోవాలని, భవనాలకు ముందుగానే మరమ్మత్తులు చేసుకోవాలని డిజిపి ఆదేశించారు. ఇందుకు సంబంధించిన నిధులను విడుదల చేస్తున్నామని డిజిపి తెలిపారు. కొత్తగా పోలీసు విభాగంలో చేరుతున్న వారికి గుణాత్మక శిక్షణను ఇవ్వాలని ఆయన కోరారు.

## బిజెపి గెలుపు గజ్వేల్ నుండే మొదలవ్వాలి

### మహబూబ్‌నగర్ మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి

**గజ్వేల్, జూన్ 27, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిడ్డ కవితకు మేలు కలగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మహబూబ్‌నగర్ మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ప్రజా గార్డెన్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపి జింతేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గాంధీ కుటుంబానికి మేలు కలగాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి అని లేదా మీకు మీ బిడ్డలకు, మీ కుటుంబానికి మేలు కలగాలనుకుంటే బిజెపి పార్టీకి ఓటు వేయాలన్నారు.

సిఎం కెసిఆర్ అమలుకాని హామీలు, ఆర్భాటపు ప్రకటనలు, ఉత్తుత్తి మాటలతో కాలం గడుపుతున్నారని, కూట్లె రాయి తీయనోడు ఏట్ల రాయి తీస్తాడన్నట్లు సిఎం కెసిఆర్ రాష్ట్ర పాలనను పక్కనబెట్టి బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. గజ్వేల్ ప్రజల బాగోగులు చూడనోడు మాటిమాటికి మహారాష్ట్రకు పోతున్నాడు కాబట్టి ఇక్కడి ప్రజలు ఆలోచించా లన్నారు. బిజెపి గెలుపు గజ్వేల్ నుండే ప్రారంభించాలని, ప్రజలు సిఎం కెసిఆర్‌పై అసంతృప్తితో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గెలుపు తథ్యమని, రానున్న రోజుల్లో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు.

కార్యక్రమంలో సిద్దిపేట, మెదక్ జిల్లాల బిజెపి అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ఇన్‌ఛార్జి అంజన్‌కుమార్‌గౌడ్, బిజెపి రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ వెంకటరమణ, బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రాంమోహన్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ఎల్లు రాంరెడ్డి, నందన్‌గౌడ్, గురువారెడ్డి, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు కప్పర ప్రసాద్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి

## మత్తడి స్థలంలో పశువుల సంత పునఃప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే కూతురు తుల్జాభవానిరెడ్డి

**చేర్యాల, జూన్ 27, ప్రభాతవార్త:** చేర్యాల పెద్దచెరువు మత్తడి స్థలంలో మంగళ వారం ఎమ్మెల్యే కూతురు తుల్జాభవానిరెడ్డి కొబ్బరికాయ కొట్టి పశువుల సంత ప్రారంభించారు. అనంతరం తుల్జాభవానిరెడ్డి తనపై వచ్చిన ఫిర్యాదులపై మాట్లాడుతూ 'మా నాన్న నియ్యత్ అట్లాంటిది... ఆయన ఏంటో తెల్వదా.. అంద రూ సంతోషంగా ఉంటూ సంత జరుగు తుంటే ఓర్వలేకపోతున్నాడ'ని వార న్నారు. అక్కడే ఉన్న మాజీఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, తుల్జాభవానిరెడ్డితో మాట్లా డుతూ మేమే మిమ్మల్ని మీనాన్నపై కేసులు పెట్లేవిధంగా ఉసిగొల్పు తున్నామని ఆరోపణలు చేస్తున్నాడని అనగా... 'మీరెవరో నాకు తెలి యదు.. మిమ్మల్ని నేను ఇదే మొదటిసారి చూస్తున్నాన'ని తుల్జాభవానిరెడ్డి సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, అఖిలపక్షం నాయ కులు, మత్తడి పరిరక్షణ సమితి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మత్తడి స్థలంలో కొబ్బరికాయ కొట్టి పశువుల సంత ప్రారంభిస్తున్న తుల్జాభవానిరెడ్డి

**తుల్జాభవానిరెడ్డిపై కేసు నమోదు కాలేదు: చేర్యాల సిఐ**

చేర్యాల పెద్దచెరువు మత్తడి స్థలం కబ్జాకు గురైందని ఎమ్మెల్యే కూతురు తుల్జా భవానిరెడ్డి ఆరోపిస్తూ తిరిగి చేర్యాల మున్సిపాల్టీకి ఇస్తానని అన్న విషయం విదితమే. కాగా తుల్జాభవానిరెడ్డి స్థలం పక్కనే ఉన్న మరో స్థల యజమాని హైద రాబాద్‌కు చెందిన రాజుబాయ్ తన ప్రహరీని కూడా తొలగించారని చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సిఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కూతురు తుల్జాభవానిరెడ్డికి సంబంధించిన 1,270 గజాల స్థలం వరకు మాత్రమే ఆమె తన ప్రహరీని తొలగించి అక్కడి నుండి వెళ్లిపోయారు. మరి కొందరు రాజుబాయ్‌కి సంబంధించిన స్థలప్రహరీని తొలగించారని, ఇప్పటికి నలుగురిపై కేసు నమోదు చేశామని, పూర్తి వివరాలు సేకరించి ఇంకా ఎవరైనా సం ఘటనకు పాల్పడినట్లు తేలితే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. కాని తుల్జాభవానిరెడ్డిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని తనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని సిఐ వివరణ ఇచ్చారు.

## పిఆర్సీని తక్షణమే ఏర్పాటు చేయాలి

### సిఎస్‌కు ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెంటనే వేతన కమిటీని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావుతో కలిసి మంగళవారం సచివాల యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు పెన్షన్లకు ఈనెల 30తో మొదటి వేతన సవరణ కాలపరిమితి ముగియనుండటంతో జులై 1వ తేది నుంచి నూతన పే స్కేలు రూపొందించి అమల్లోకి వచ్చేవిధంగా పీఆర్‌సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. లాక్‌డౌన్ పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ 30 శాతం ఫిట్‌మెంట్ నప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల తమ ప్రభుత్వానికి గల అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండో పీఆర్‌సీ జాప్యం లేకుండా జులై 1వ తేది నుంచే అమల్లోకి వచ్చేవిధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా వెంటనే ప్రత్యేక కార్మికులను నియమించాలని సీఎస్‌ను కోరినట్టు వారు తెలిపారు. అన్ని విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీఎస్ హామీ ఇచ్చారని పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు తెలిపారు.

## పాతబస్తీలో ఐసిస్ సానుభూతిపరుడి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** నిషిద్ధ ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాద సంస్థ ఉగ్రవాదులతో చాటింగ్ చేస్తున్న ఆ సంస్థ సానుభూతిపరుడిని పాతబస్తీలో గుజరాత్ ఎటి ఎస్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఐసిస్‌కు అనుబంధంగా భారత్‌లో పనిచేస్తున్న ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఖోరాసన్ ప్రావిన్స్ (ఐఎస్‌కెపి)కు చెందిన ఐదుగురు ఉగ్రవాదులను గుజరాత్ ఎటిఎస్ పోలీసులు ఇటీవల గుజరాత్‌లో అరెస్టు చేశారు. ఈ కేసులో మొదట సూరత్‌లో నివాసం వుంటున్న సమేరా బాను అనే మహిళను అరె స్టు చేయగా ఆమె వద్ద ఈ సంస్థకు సంబంధించిన సాహిత్యం, ఎలక్ట్రానిక్ వస్తువులు లభించగా వాటిని జప్తు చేశారు. ఆమెను విచారించగా వెలుగు చూసిన సమాచారం ఆధారంగా కశ్మీర్‌కు చెందిన ఉబెద్ నజీర్ మీర్, హనన్ హయత్ షోబ్, హాజీం షోహాలను అరెస్టు చేశారు. ఈ ఐదుగురు గుజరాత్ నుంచి సముద్రమార్గం ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌కు పారిపోవా లని నిర్ణయించుకున్నారు. కాగా ఈ ఐదుగురిలో సమేరా బానుతో హైదరా బాద్ లోని పాతబస్తీకి చెందిన ఫయాజుల్లా రెగ్యులర్‌గా చాటింగ్ చేసినట్లు గుజరాత్ ఎటిఎస్ పోలీసులు గుర్తించారు. దీంతో హైదబాద్ వచ్చిన ఎటిఎస్ పోలీసులు కాలాపత్తర్‌లో వుంటున్న ఫయాజుల్లాను అరెస్టు చేసి విచారిస్తున్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌పై డిజిపికి ముదిరాజ్ సంఘం నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ముదిరాజ్ కులస్తులపై అగౌరవ వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎంఎల్‌సి పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సం ఘం నేతలు మంగళవారం నాడు డిజిపి అంజనీ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 22వ తేదీన హుజూరాబాద్‌లో ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా కౌశిక్ రె డ్డి మాట్లాడిన విషయాన్ని వారు డిజిపికి ఈ సంద ర్భంగా వివరించారు. గౌరవనీయమైన ఎంఎల్‌సి స్థానంలో వున్న కౌశిక్ రెడ్డి ఒక కులంపై అనుచిత వ్యాఖ్యలు చేయ డం తగదని వారు తెలిపారు. ఒక కెమెరామెన్‌ను కులం పేరుతో తిట్టి అవమానించిన ఘనత కౌశిక్ రెడ్డిదేనని వారు తెలిపారు. గతంలో గవర్నర్ తమిళిసైని ఉద్దేశించి కూడా అతను అనుచిత వ్యాఖ్యలు చేశాడని వారు విమర్శించారు. తమ ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని ముదిరాజ్ సంఘం నేతలు అనంతరం మీడియాకు తెలిపారు.

## మంజీరాలో తల్లీకూతురు ఆత్మహత్య

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



విజయ (ఫైల్),



గౌరి (ఫైల్)

**జహీరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ఏం కష్ట మొచ్చిందో తెలియదు కాని కన్న కూతురుతోపాటు తల్లి మంజీర నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. రాయికోడ్ ఎస్ఐ వెంకట్ రెడ్డి కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా జహీరా బాద్ డివిజన్ పరిధి లోని రాయికోడ్ మండలంలోని చర్లనాగన్ పల్లికి చెందిన మంగలి విజయ (32), కుమార్తె గౌరి(4) సిరూర్ గ్రామశివారులోని మంజీర నదిలో పడి అనుమా నాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. తల్లికూతురు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి నట్లు, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. ఇదిలా ఉండగా విజయ కు న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరుగగా నాలుగేళ్ల నుంచి విజయ భర్తతో దూరంగా ఉంటూ పుట్టిల్లయిన చర్లనాగాన్‌పల్లిలో ఉంటున్నట్లు ఎస్ఐ తెలిపారు.





బక్రీద్ సందర్భంగా విధించిన ట్రాఫిక్ ఆంక్షలు, పార్కింగ్ కేంద్రాలకు సంబంధించి ట్రాఫిక్ విభాగం విడుదల చేసిన ఫొటో

### పవిత్ర బక్రీద్ సందర్భంగా

## మీర్‌ఆలం ఈద్‌గాహ్ వద్ద ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ముస్లింలకు పవిత్రమైన బక్రీద్ పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీన పాతబస్తీలోని మీర్ ఆలం ఈద్‌గాహ్ వద్ద ఉదయం ఎనిమిది గంటల నుంచి 11.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి.

1. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్‌ల నుంచి ఈద్‌గాహ్ వైపు ప్రార్థనల కోసం వచ్చే వారు తమ వాహనాలను సమీపంలో కేటాయించిన పార్కింగ్ కేంద్రాలలో నిలపాల్సి వుంటుంది. ఈ సమయంలో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు.

2. శివరాంపల్లి, హసన్‌నగర్ నుంచి ఈద్‌గాహ్ వైపు ప్రార్థనల కోసం వచ్చేవారు తమ వాహనాలను సమీపంలో కేటాయించిన పార్కింగ్ కేంద్రాలలో నిలపాల్సి వుం టుంది. ఈ సమయంలో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు.

3. కాలాపత్తర్, మీర్ ఆలం ట్యాంక్ ప్రాంతం నుంచి ఈద్‌గాహ్ వైపు ప్రార్థనల కోసం వచ్చే వారు తమ వాహనాలను సమీపంలో కేటాయించిన పార్కింగ్ కేంద్రాలలో నిలపాల్సి వుంటుంది. ఈ సమయంలో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు.

కాగా ఈద్‌గాహ్‌లో ప్రార్థనలు జరిగే సమయంలో ఈ సమయంలో ఆరాంఘర్ నుంచి పురానాపూల్ మార్గంలో రెండు వైపుల సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు. ఇదే సమయంలో ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలను ఇతర మార్గాలగుండా మళ్లిస్తారు.

ఈద్‌గాహ్ వద్ద ప్రార్థనలకు వచ్చేవారు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అత్యవ సర సమయంలో 9010203626 నంబర్‌కు ఫోన్ చేయాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు. ఇదే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో వున్న సమయంలో వాహనదారులు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఇక ఎరువుల బస్తాపై సబ్సిడీ వివరాలు తప్పనిసరి

### ఆదేశాలు జారీ చేసిన కేంద్రం

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త :** ఎరువుల అక్రమాలకు చెక్ పెట్టే దిశగా కేంద్రం చర్యలు చేపట్టింది. వివిధ కంపెనీలు పాల్పడుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎరువుల బస్తాలను కొత్త డిజైన్‌లో తీసుకొస్తోంది. ఇందులో భాగంగా ఇకపై ఎరువుల బస్తాపై సబ్సిడీ వివరాలు తప్పనిసరి చేస్తూ నిర్ణయించింది. ఎరువుల బస్తా పై భాగంలో ధరలతో పాటు, కేంద్రం ఇస్తున్న సబ్సిడీ వివరాలు, బరువు వంటి వాటిని పేర్కొన్నాల్సి ఉంది. అలాగే కంపెనీల పేరు, సింబల్ సైజు తగ్గించింది. బస్తా మధ్యలో ప్రధానమంత్రి భారతీయ జన్ ఉర్వార్ యోజన అని తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. అలాగే కంపెనీ ఏదైనా బస్లాన్నీ దాదాపుగా ఒకేలా ఉంటాయి. కంపెనీలతో సంబంధం లేకుండా యూరియా బస్తాలన్నీ ఒకే రంగంలోను, డ్రై అమ్మోనియమ్ ఫాస్ఫేట్ (డీఏపీ) మరో ప్రత్యేక రంగంలో ఉండేలా బస్తాలు ఉండాలి. ఇకపై అన్ని ఎరువుల బస్తాలు ఒకే డిజైన్‌లో వస్తున్న నేపధ్యంలో ఎరువులను వ్యాపారులు అధిక ధరలకు అమ్ముకునే అవకాశాలు ఉండవని అధికారులు చెబుతున్నారు. బస్తాపై ధర, సబ్సిడీ వంటి వివరాలు ఉండటంతో రైతులను మోసం చేయడం, ఎక్కువ ధరలు వసూలు చేసి దోపిడీకి పాల్పడడం వంటి వాటికి వీలుండదు. కాగా వివిధ కంపెనీలు రువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పలు కంపెనీల అక్రమాల కారణంగా కేంద్రం ఇస్తున్న ఎరువుల సబ్సిడీని రైతులు పొంద లేక తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటువంటి వాటిని గుర్తించిన కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టింది.

# రూ.500 కోట్ల నష్టంలో ఆర్టీసి

### రవాణా శాఖ మంత్రి అజయ్‌కుమార్



**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త :** ఆర్టీసీ ప్రస్తుతం 500 కోట్ల రూపాయల నష్టాల్లో ఉందని రవాణా శాఖ మంత్రి పి అజయ్‌కుమార్ చెప్పారు. గత ఏడాది 1,900 కోట్ల రూపాయల నష్టం తగ్గించుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ బస్టేషన్‌ను మంగళవారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రయాణీకుల సౌకర్యాల విషయంలో ఏ మాత్రం రాజీ పడటం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే 760 కొత్త బస్సులను కొనుగోలు చేశామని చెప్పారు. త్వరలో హైదరాబాద్‌కు నాన్ ఎసి ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడతామని తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న 45 వేల మంది సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ 7 డీఏలను ప్రకటించామని, ఇందువల్ల సిబ్బందికి 35 శాతం వరకూ వేతనాలు పెరిగాయని తెలిపారు. ఎండి సజ్జనర్ మాట్లాడుతూ సంస్థ ఓఆర్‌ను 75 శాతానికి పెంచే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజా స్పందనను దృష్టిలో ఉంచుకుని కొత్త కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. త్వరలో షిర్డీ, శ్రీశైలానికి టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

**రక్తదాన శిబిరం ప్రారంభం**

సెంట్రల్ బస్ స్టేషన్‌లో మంత్రి అజయ్‌కుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తదుపరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 101 ప్రాంతాల్లో ఆర్టీసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 8 వేల మంది సిబ్బంది రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు.

# 1,350 ఎకరాల్లో మెగా టెక్స్‌టైల్ పార్క్

### మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** త్వరలోనే ఆవిష్కృతం కాబోతున్న కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ దేశంలోనే అతి పెద్ద టెక్స్‌టైల్ పార్కుగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. సుమారు 1350 ఎకరాల విస్తీర్ణంలో టెక్స్‌టైల్ పార్క్‌ను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

టెక్స్‌టైల్ యూనిట్లను త్వరలోనే సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నట్లు మంత్రి కెటిఆర్ మంగళవారం ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

'వరంగల్‌కు మళ్లీ పూర్వవైభవం రానున్నది. ఓరుగల్లుకు తలమానికమైన రీతిలో కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ మళ్లీ జీవం పోసుకుంటోంది. దేశంలోనే అతి పెద్ద టెక్స్‌టైల్ పార్క్‌గా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ దిద్దుకుంటోంది' అని పేర్కొన్నారు. ఈ పార్క్‌కు సంబంధించిన కొన్ని ఫోటోలను మంత్రి కెటిఆర్ తన ట్విట్టర్‌లో పోస్టు చేశారు. రాబోయే కొన్ని నెలల్లోనే టెక్స్‌టైల్ యూనిట్లను తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారని కూడా ట్విట్టర్‌లోనే వెల్లడించారు. టెక్స్‌టైల్ ఉత్పత్తి రంగంలో వరంగల్ దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించుకోనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫార్మాసిటీకి భూకేటాయింపులపై హైకోర్టు స్టేటస్‌కో

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** ఫార్మాసిటీకి వెయ్యి ఎకరాల దేవాలయ భూమి కేటాయింపుపై హైకోర్టు స్టేటస్‌కో విధించింది. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి,సింగారం గ్రామాల్లో ఓంకారేశ్వరస్వామి ఆలయానికి చెందిన 1022 ఎకరాల భూసేకరణకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు. నోటిఫికేషన్ సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌పై విచారణ జరిపిన సింగిల్ జడ్జీ దేవాదాయ భూమి సేకరణకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై నలుగురు రైతులు దాఖలు చేసిన అప్పీళ్లపై జస్టిస్ వినోద్‌కుమార్,జస్టిస్ పుల్లా కార్తీక్ ధర్మాసనం విచారణ జరిపింది. దేవాదాయ శాఖ భూమిని సేకరించేందుకు ముందస్తుగా హైకోర్టు అనుమతి పొందాలని గతంలో ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చిందని పిటీషనర్లు తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులకు మాత్రమే దేవాదాయ శాఖ భూములు ఇవ్వాలని పిటీషనర్ల వాదన. విచారణ జరిపిన ధర్మాసనం దీనికి సంబంధించిన గత ఉత్తర్వులను పరిశీలించాల్సి ఉందని, అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

### ఎపిలో 5 రోజుల పనిదినాలు

# యేడాది పొడిగింపు

### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత పరిధిలో రాష్ట్ర సచివాల యం,శాఖాధిపతుల కార్యాలయాలు, కార్పొ రేషన్లు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం మంచి కబురు తెలిపింది. వారికి ఇప్పుడు అమలవుతున్న పని దినాలు వారానికి ఐదు రోజులను మరో యేడాది పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు,అసెంబ్లీ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఎప్పటి మాదిరిగానే విధుల సమయం ఉదయం 10గంట నుంచి సా యంత్రం 5,30గంటల వరకు ఉంటాయని ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఐదు రోజుల పనివిధానాన్ని యధావిధిగా కొనసా గించాలని ఉద్యోగుల సంఘం వెంకట్రా మిరెడ్డి ఆధ్వర్యంలో సిఎం జగన్‌ను ఆయన కార్యాలయానికి వెళ్ళి ఇటీవల అభ్యర్ధిం చారు. అందుకు సీఎం సూత్రప్రాయంగా అంగీకరించారు. వాస్తవానికి ప్రస్తుతం అమ లులో ఉన్న ఈ విధానం నేటి అంటే మం గళవారంతో ముగుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వు లను అనుసరించి బుధవారం నుం చి మరోయేడాది వరకు ఉద్యోగులకు ఐదు రోజుల పని విధానాలు వర్తిస్థాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కుడా ముఖ్యమంత్రి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేసారు. ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన చేసారు. ఇదే సందర్భంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెలా మూడో శుక్రవారం ఫిర్యాదుల పరిష్కారం దినం(గ్రీవెన్స్) డే నిర్వహించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లా కలెక్టర్లు, ఆయా విభాగాధినతులు(హెచ్‌వోడిలు), ఉదో యగులు ఇచ్చే పిర్యాదులు,వినతులను "జగనన్నకు చెబు దాం" పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.

# ఆలయ పాలనలో సంస్కరణలు

### కొత్త ఆలయాల నిర్మాణం సిజిఎఫ్ నిధులతో

### ప్రిఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకు చెక్

### రూ.120 కోట్లతో ఇంద్రకీలాద్రి అభివృద్ధి

### ఎపి డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని ఆలయాల పాలనా వ్యవహారాల్లో పలు కీలక సంస్కరణలను చేసినట్లు ఏపీ ఉప ముఖ్య మంత్రి(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. ప్రీ ఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకి చెక్ పెట్టామన్నారు. మంగళవారం ఆయన ఏపీ పబ్లిసిటీ పాయింట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయాల్లో ప్రతీ మూడు నెలలకు సిబ్బంది అంతర్గత బదిలీలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆలయాల్లో ఆభరణాలపై రూ.450 కోట్లు సీజీఎఫ్ నిధులతో గత నాలుగేళ్ళగా కొత్త ఆలయాల నిర్మాణాలకు, పురాతన ఆలయాల పునరుద్దరణ చేపట్టామన్నారు. తాను మంత్రిత్వ బాధ్యతలు స్వీకరించిన గత ఏడాది కాలంలో పురాతన ఆలయాల పునరుద్దరణ, కొత్త ఆల యాల నిర్మాణాల కోసం రూ.270 కట్ల సీజీఎఫ్ నిధులు విడుదల చేసామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో 1917 ఆలయాలు మంజూరు చేసామ న్నారు. దేవాదాయ శాఖకు సంబంధించి అధికా రులతో కీలక సమీక్షను నిర్వహించా మన్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను అను సరించి విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి యున్న శ్రీకనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి మం జూరు చేసిన రూ.70 కోట్లుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధాన కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా విజయవాడ ఇంద్రకీ లాద్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుం టామన్నారు. ప్రసాదం పోటు తయారీ, ప్రసాద కౌంటరు, స్టాక్ పాయింట్‌ను రూ.27 కోట్లుతో ఒకే భవనంగా నిర్మిస్తున్నా మన్నారు. రూ.30 కోట్లతో అన్నదాన భవనాన్ని నిర్మిస్తున్నా మన్నా రు. రెండు ఫ్లోర్లుగా అన్నదాన భవనం, ఒకే సారి 1500 నుంచి 1800 మంది అన్న ప్రసాదం స్వీకరించే విధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని తట్టుకునేలా రూ.20కోట్ల అం చనాలతో అదనంగా క్యూలైన్ల కాంప్లెక్స్ ఎక్‌టె న్షన్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ వారంలో టెండర్లు పిలుస్తున్నామని రూ.28 కోట్లతో స్టెయిర్ కేస్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారికి కుంకుమ పూజ ప్రత్యేకంగా నిర్వ హించడానికి వీలుగా రూ.6కోట్లతో పూజామం డపం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందు కోసం జూలై రెండవ వారంలో టెండర్లు పిలుస్తున్నామ న్నారు. విజయవాడలోనే అమ్మవారి దేవాలయం లో ఒక మెగా వాట్ సోలార్ ప్లాంట్‌ను త్వర లోనే ప్రారంభిస్తామన్నారు. సీఎం జగన్ మం జూరు చేసిన రూ.70కోట్లలో ఇప్పటికే దాదాపు రూ.14.70కోట్ల పనులు పూర్తయినట్లు తెలిపారు. రూ.120 కోట్లు ఆలయ నిధులతో విజయవాడ ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేస్తున్నా మన్నారు. శ్రీశైలంలో రూ.75కోట్లుతో క్యూకాం ప్లెక్స్ నిర్మాణం, రూ.35 కోట్లుతో శ్రీశైలం మాడవీధులలో 750 మీటర్లు పొడువుతో సాల మండపాలు నిర్మాణం, శ్రీకృష్ణదేవరాయల కాలం లో సాల మండపాల నిర్మాణాలు జరిగాయ న్నారు మళ్ళీ సీఎం జగన్ హయంలో నిర్మించ బోతున్నామన్నారు.



**పవన్ వైఖరి ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువ**

జనసేన నేత పవన్ కలా ్యణ్ వైఖరి ఉన్మా దానికి ఎక్కువ, పిచ్చికి తక్కువగా ఉం దని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యానించారు. వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వారాహి" యాత్రకు స్పందన లేదన్నారు.

# భూములను మాయం చేసిన ధరణి

- వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎగిరేది బిజెపి జెండానే
- ఇతర పార్టీలు, నాయకులపై దుష్ప్రచారం దారుణం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త:** ధరణి భూములను మాయం చేసిందని, ఎస్సీ,ఎస్టీ భూములకు పట్టాలు ఇవ్వలేదని, సిఎం అనుచరులు ఆక్రమించుకుంటున్నారని ధరణి అక్రమ సంపాదనకు వేదికగా మారిందని, వచ్చె ఎన్నికల్లో తెలంగాణలో ఎగిరేది బిజెపి జెండానే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే



మాజీమంత్రి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా చెప్పిన విధంగ ధరణిపై చర్యలు ఉంటాయన్నారు. సిఎం కెసిఆర్ తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు ఉండకూడదని చూస్తున్నారని, అన్ని పార్టీలలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారన్నారు. కానీ ప్రజలు మాత్రం కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించాలని చూస్తున్నారన్నారు. పెన్షన్ కాదు మా మనుమలకు ఉద్యోగాలు కావాలని కోరుకుంటున్నా రన్నారు. రైతుబంధు కాదు పండించిన పంటకు తగిన ధర కావాలని కోరుకుంటున్నారన్నారు. కౌలు రైతులు 35శాతం మంది ఉన్నారని, వారంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కెసిఆర్ మాత్రం ఇతర రాష్ట్రాలకు వెళ్లి అబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్టీసి వారికి రెండు పిఆర్‌సిలు ఇవ్వాల్సిందని ఇవ్వటం లేదన్నారు. మహిళా సిఎలకు జీతం పెంచటం లేదని, ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మగౌరవం పోయిందని బాధపడుతున్నారన్నారు. బిఆర్ఎస్‌కు వచ్చె ఎన్నికల్లో డిపాజిట్లు రావని, సర్వేలకు అందని ఫలితాలు వస్తాయన్నారు.

ఇంటింటికి బిజెపిని చేరుస్తామని, చాపకింద నీరులా బిజెపి విస్తరిస్తుందన్నారు. హుజూరాబాద్‌లో వారి నాయకులు చేసే పనులు కెసిఆర్ చెపిస్తున్నవేనని అన్నారు. ముదిరాజ్‌లు రేషం గల బిడ్డలని, వారి బెదిరింపులకు భయపడటం క్షమాపణ చెప్పాల్సిందేనని, కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదివి ఇచ్చిన కెసిఆర్ చెప్పాలని ఆయనదే బాధ్యత అని ఈటల అన్నారు. నేను ప్రజల్లో ఉండే వాడినని, నాకు రక్షణ కలిపించేది పోలీసులు కాదు..ప్రజలేనని అన్నారు. నాడు నయీం నన్ను చంపడానికి రెక్కీ నిర్వహించినా తాను భయపడలేదని, 20కోట్లు సుఫారి ఇచ్చా అని వారే చెపుతున్నారని, నా జాతి భయపడే జాతి కాదని, ఉద్యమకారున్ని అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తాను టిఆర్ఎస్ నుంచి పార్టీ మారలేదని, వారే బయటకు తనను పంపించారని, తాను ఏ పదవి ఆశించి బిజెపిలోకి రాలేదని, బిజెపిలో అసంతృప్తిగా తాను లేనని, పార్టీలన్నపుడు బేధాభిప్రాయాలు ఉంటాయని ఆయన అన్నారు. కెసిఆర్‌ను ఓడించటమే తమ లక్ష్యమని, బిఆర్ఎస్‌తో పంచాయతీ లేదని, కెసిఆర్‌తోనే ఉందని, నన్ను వెళ్లగొట్టిననాడు కెసిఆర్ కుటుంబసభ్యులు కూడ బాధపడి ఉంటారని ఆయన అన్నారు. నాకు ఎవరితోనూ గొడవ లేదని, బిఆర్ఎస్‌ను కొట్టేది బిజెపినే అని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. దీనిలో ఈటలతో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, తుల ఉమ, మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రెండు చట్టాలతో ఒక దేశం నడవదు

- ఉమ్మడి పౌరస్మృతిపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఉమ్మడిపౌరస్మృతిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ ఒకదేశం రెండుచట్టాలతో నడవలేదని, ఒక కుటుంబంలోని విభిన్న వ్యక్తులకు విభిన్న నిబంధనలు అమలుచేయడం వీలుకాదని ఆయన అన్నారు. అందుకే ఉమ్మడి శిక్షాస్మృతిని అమలుకు తీసుకురావాలన్న నిర్ణ యంతో బిజెపి ఉందని ప్రధాని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబరులో రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ ప్రచారాన్ని మోడీ ప్రారంభిం చారు. మోడీ మాట్లాడుతూ ఎవరైతే ఉమ్మడి శిక్షాస్మృతిని వ్యతిరేకిస్తున్నారో వారే దేశంలో వారి స్వార్థ ప్రయోజనాలకోసం పోరాడుత న్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులకోసం ప్రవచి స్తోందని, ఉమ్మడిశిక్షాస్మృతిని అమలుచేయాలని సుప్రీంకోర్టుకూడా కోరిందని ప్రధాని అన్నారు. బిజెపిపై నిందలు వేసేవారు నిజంగా ముస్లిం శ్రేయోభిలాషులైతే సమాజంలోని చాలా కుటుం బాలు విద్య, ఉపాధిలో వెనుకబడి ఉండేవి కావని, కష్టాలతో జీవితాన్ని గడపాల్సిన దుస్థిత ఉండేది కాదని మోడీ ధ్వజమెత్తారు. ఇదే సమ యంలో పాట్నాలో ఇటీవలజరిగిన విపక్ష పార్టీల సమావేశంపైకూడా మోడీ విరుచుకుపడ్డారు. అలాగే ట్రిపుల్ తలాక్‌పై మాట్లాడుతూ ఇస్లాం నుంచి ఈ వ్యవస్థను విడదీయలేనిది అయితే ఈజిప్టు, ఇండోనేసియా, ఖతార్ జోర్డాన్, సిరి యా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటిముస్లిం మెజార్టీ దేశాల్లో ఎందుకు పాటించడంలేదని మోడీ ప్రశ్నించారు. ఉమ్మడి శిక్షాస్మృతికి సంబంధించి ఒకే కుటుంబంలోనిసభ్యులకు వేరువేరు నిబం ధనలు అవసరమా అని ఒకదేశం రెండుచట్టాలపై నడవదని అన్నారు. 90శాతం సున్నీ ముస్లింలు ఉన్న ఈజిప్టు దాదాపు 90 ఏళ్లక్రితమే ట్రిపుల్ తలాక్‌ను రద్దుచేసిందని ఆయన గుర్తుచేసారు.

ట్రిపుల్‌తలాక్‌ను సమర్థించేవారు ఓటుబ్యాంకు కోసం ఆకలితో ఉన్నవాళ్లు ముస్లిం మహిలలకు తీవ్ర అన్యాయంచేస్తున్నారని ప్రధాని విమర్శిం చారు. ట్రిపుల్‌తలాక్‌కేవలం మహిళలకు సంబం ధించినది కాదని, మొత్తం కుటుంబాలను నాశనం చేస్తుందని అన్నారు. ఓ కుటుంబంలోని వ్యక్తిని ఎన్నో ఆశలతో పెళ్లిచేసుకున్న మహిళను ట్రిపుల్ తలాక్‌చెప్పి వెనక్కిపంపించడం వల్ల ఆమె తల్లితండ్రులు,సోదరులు ఆమెభవిష్యత్తుపై ఆందోళనకు గురవుతారని మోడీ అన్నారు. ట్రిపు ల్ తలాక్‌తో ముస్లిం కుమార్తెల స్వేచ్ఛను అణిచి వేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ముస్లిం సోదరీమణులు, కుమార్తెలు తాను ఎక్కడికివెళ్లినా బిజెపికి, మోడీకి అండగా నిలుస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది కాబట్టి విపక్షాలు సమా వేశాలతో కలిసివస్తున్నారని, కాంగ్రెస్ కేవలం కోట్లరూపాయలు అవినీతిమాత్రమేచేస్తే ఆర్జేడీ, టిఎంసి, ఎన్సీపిల కుంభకోణాల జాబితా చాలా ఉందని మోడీ విమర్శించారు. ఉమ్మడిశిక్షాస్మృతిపై ఇటీవలే లాకమిషన్ సంప్రదింపుల పత్రం విడుదలచేసింది. వివిధ వర్గాలనుంచి ప్రజల నుంచి గుర్తింపు పొందిన విభిన్న మత సంస్థల నుంచి అభిప్రాయాలు కోరింది.

ఉమ్మడిశిక్షాస్మృతి అంటేనే దేశంలోని అన్ని కులాలు అన్ని మతాల ప్రజలకు ఒకే చట్టం ఉండేవిధంగా రూపొందించే వ్యవస్థ. మతాల ఆధారంగా కాకుండా సమాన త్వంతో కూడిన ఒకే చట్టం ఉండాలనిసూచి స్తోంది. ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు తమ ప్రాం తంలో వారి ఏకీకృత శిక్షాస్మృతిని రూపొంది స్తున్నాయి. ఉమ్మడి శిక్షాస్మృతి అంటేనే దేశ ప్రజ లందరికీ ఒకే నిబంధనలు, ఒకే చట్టం అని రాజ్యాంగం సూచిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం తమ ఓటుబ్యాంకు కోసం ఘాతద్దంలో చూపి స్తున్నాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా విమర్శలు చేసారు.





# వర్ధమాన్ బ్యాంక్ రూ.839 కోట్లకు చేరిన లావాదేవీలు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త :** వర్ధమాన్ మహిళా బ్యాంక్‌కు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 839 కోట్ల రూపాయల మేర లావాదేవీలు జరిగాయి. షేర్ హోల్డర్లకు 15 శాతం డివిడెంట్‌ను ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం బ్యాంక్ చైర్మన్ రితేష్‌కుమార్ అధ్యక్షతన హైదరాబాద్‌లో సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో వైస్ చైర్‌పర్సన్ నిర్మలాదగ బ్యాంకు కార్యకలాపాలను నివేదికను ప్రవేశపెట్టారు. బ్యాంక్ నికర లాభం 45 శాతం పెరిగింది. బకాయిలు వసూలు చేయడంపై దృష్టి సారించడంతో ఎన్‌పిఎకు 12.58 కోట్ల రూపాయల నుండి 4.42 కోట్ల రూపాయలకు తగ్గింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చట్టబద్ధమైన, నియంత్రణ విషయంలో బ్యాంకు అత్యధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. సైబర్ దాడుల నుండి ఖాతాదారులను రక్షించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్థికంగా బలమైనదిగా నిర్వహించబడుతున్న బ్యాంకు బ్రాంచ్‌ల నెట్ వర్క్‌ను మెరుగుపరచడం ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరింప చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త శాఖలను ప్రారంభించడం ద్వారా బ్యాంకు కార్యకలపాలను విస్తృతం చేస్తామన్నారు. చిన్న ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకుల నుండి తీవ్రమైన పోటీ ఉన్నా, వాటిని అధికమించినట్లు వెల్లడించారు. అలాగే పట్టణ సహకార బ్యాంకులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంకు సిఇఒ ప్రసాద్, పలువురు డైరక్టర్లు పాల్గొన్నారు.

# పంటల డిజిటల్ సర్వేకు మహబూబ్‌నగర్ జిల్లా ఎంపిక

### ఇప్పటికే నమూనా సర్వే పూర్తి చేసిన కేంద్ర బృందం

### పైలట్ ప్రాజెక్టు కింద 12 రాష్ట్రాల్లో డిజిటల్ సర్వే

### పంటల సాగు, దిగుబడి అంచనాలపై రాష్ట్రాలకు చెక్

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా పంటల సర్వే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద 12 రాష్ట్రాల్లో వ్యవసాయ పంటల వివరాలతో కూడిన డిజిటల్ సర్వేను చేపట్టనుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు కింద 20 శాతం గ్రామాల్లో డిజిటల్ సర్వేకు ఏర్పాట్లు చేసింది. ఇందుకుగాను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ కింద నమూనా సర్వేకు ఒక్కో రాష్ట్రంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేస్తోంది. సర్వే చేసేందుకు రూపొందించిన యాప్ పనితీరును పరీక్షించేందుకు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ (పీఓసీ) కింద ఏ సర్వే నెంబరులో ఎంత విస్తీర్ణంలో ఏ రైతు ఏ పంటను సాగు చేస్తున్నారనే కచ్చిత మైన సమాచారాన్ని ఫొటోలతో సహా డిజిటల్ సర్వేలో పొందుపరుస్తారు. ఈ 12 రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటి కావడం విశేషం. వీటిలో తెలంగాణతో సహా 4 రాష్ట్రాల్లో పంటల నమోదు ప్రక్రియ అమలు జరుగుతోంది. దీనికి సంబంధించి తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వెంకటాపూర్ గ్రామాన్ని వ్యవసాయ పంటల డిజిటల్ సర్వేకు ఎంపిక చేసింది. ఈ మేరకు ఇప్పటికే వెంకటాపూర్ గ్రామానికి చేరిన నలుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం వెంకటాపూర్ గ్రామంలో నమూనా డిజిటల్ సర్వేను పూర్తి చేసింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ రూపొందించిన అప్లికేషన్‌లో కేంద్ర బృందం నేరుగా వ్యవసాయ పంట పొలాలకు వెళ్లి అక్కడ ఏ పంట వేశారో అనేది ఫొటోలు తీసింది. ఇందుకు స్థానిక వ్యవసాయ అధికారులు సహకారాన్ని అందించారు. ఈ మేరకు భూ రికార్డుల నుంచి ఏ సర్వే నంబర్‌లో ఏ రైతుకు ఎంత విస్తీర్ణం కలిగిన భూమి ఉంది, అది ఎక్కడ ఎందన్న సమాచారాన్ని జీపీఎస్ ట్రాకింగ్ విధానానికి అనుసంధానం చేశారు. కేంద్రం నిర్వహించిన యాప్‌లో పొందుపరచిన వ్యవసాయ పంటల వివరాలను నేరుగా రాష్ట్రాలు వాడుకునే అవకాశాన్ని కేంద్రం కల్పించింది. పంటల నష్టం, బీమా, రాయితీపై ఎరువులు, పంటల సేకరణ తదితర ప్రక్రియలో నేరుగా రైతుకు లబ్ధి చేకూర్చేందుకు ఈ సర్వే వివరాలతో కూడిన సమాచారం తోడ్పడుతుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా ఈ డిజిటల్ సర్వే వల్ల రాష్ట్రాల్లో కచ్చితమైన వ్యవసాయ పంటల వివరాలు కేంద్రం వద్ద అందుబాటులో ఉంటాయి. కొన్ని రాష్ట్రాలు వివిధ పంటల విస్తీర్ణాన్ని, దిగుబడులను అంచనా వేయడంలో లోపాలు ఉండటంతో ఆయా రాష్ట్రాలు పంపుతున్న వివరాలకు, కేంద్రం వద్ద ఉన్న వివరాలకు ఎక్కడా పొంతన లేకుండా పోతోంది. పలు రాష్ట్రాలు తప్పుడు వివరాలతో కేంద్రం నుండి వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు, ఇతర రుణాలు తదితర వాటి నిమిత్తం సబ్సిడీలు, రాయితీలను అధిక మొత్తంలో లబ్ధి పొందుతున్నట్లు ఇప్పటికే కేంద్రం గుర్తించింది. అతేకాకుండా ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలకు జరుగుతున్న నష్టం అంచనాలను ఎక్కువగా చూపి కేంద్రం నుండి ఆర్థిక సహాయం పొందుతున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అనుమానం వ్యక్తం చేస్తోంది. అలాగే వివిధ పంటల ఉత్పత్తుల దిగుబడికి సంబంధించి కూడా రాష్ట్రాల అంచనాలు తప్పుడు తడకలుగా ఉండడంతో వాటి సేకరణ, వినియోగం, ఎగుమతులు తదితర అంశాల విషయంలో కేంద్రం పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం చేపట్టే డిజిటల్ సర్వేతో ఇటువంటి వాటికి చెక్ పెట్టవచ్చని కేంద్ర వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు.

# డిఫరెంట్ థ్రిల్లర్ 'సర్కిల్' ట్రైలర్

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా సర్కిల్ , సాయిరోనక్, బాబాభాస్కర్ ఆర్షిణ్ మెహతా, రొచాపన్నె, నైనా కీలకపాత్రల్లో నటించారు.. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర, టి.సుమలత, అన్నిత్‌రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈసినిమా జూలై 7న విడుదల కానుంది. తాజాగా హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు నీలకంఠ మాట్లాడుతూ, నా సినిఆమల్లో నాయిక పాత్రలకు మంచి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈసినిమాలో అరుంధతి పాత్రలోరిచా పనై కన్పిస్తుందన్నారు.. తనకు



నచ్చిన లైఫ్ స్టైల్‌లో జీవించే అమ్మాయి పాత్ర అన్నారు. స్వతంత్ర భావాలు గల యువతి పాత్రలో నటించిందన్నారు.. ఇందులో ఆమె కొత్తగా ఉంటుందన్నారు. సాయిరోనక్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫా మెన్స్ ఇచ్చాడని అన్నారు. ఈచిత్రం థ్రిల్లర్ జానర్‌లోఓమంచి అనుభూతిని పంచే సినిమా అవుతుం దన్నారు. కార్యక్రమంలో నటుడు బాబా భాస్కర్, హీరో సాయిరోనక్, హీరోయిన్లు రిచా పనై, అర్షణ్ మెహతా, నిర్మాత శరత చంద్ర తదితరులు మాట్లాడారు..

# రమేష్ ప్రసాద్‌చే 'ఎస్-99' మోషన్ టైటిల్

టెంపుల్ మీడియా పతాకంపై దర్శకుడు సి.జగన్మోహన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఎస్-99.. యాక్షన్‌అండ్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని యతీష్ అండ్ నందిని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునానరు.. తాజాగా ఈచిత్రంమోషన్ టైటిల్‌ను రమేష్ ప్రసాద్ ఆవిష్క రించారు.. అనంతరం యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ ప్రసాద్‌మాట్లాడుతూ, మా నాన్న



గారు సినిమాను చాలా ఇష్టపడేవారని అన్నారు. సినిమాల కోసం మా నాన్నగారు చాలా కష్టప డ్డారని అన్నారు. అదేనన్ను ఉత్సాహపరిచిందన్నారు.సినిమా కోసం పనిచేయాలని అనుకున్నా నని, అందుకే నేను మెకానికల్ ఇంజనీరింగ్ చదివినా, ప్రపంచ వ్యాప్తంగా ప్రసాద్ ల్యాబ్స్‌ను నిర్మించానని అన్నారు. సినిమా అంటే ఒక అద్భుతం కానీ ఇపుడు సినిమాలు థియేటర్లలో సరిగా ఆడటం లేదని అన్నారు.కానీ సినిమాల కోసం చాలా మంది కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ఈచిత్రం టైటిల్ చాలా కొత్తగా అన్పిస్తోందని అన్నారు.ఈచిత్రాన్ని నిర్మించిన జగన్‌గారికి, ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అనానరు. త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# నాగశౌర్య 'రంగబలి' ట్రైలర్ రిలీజ్

యంగ్ డైనమిక్ హీరో నాగశౌర్య, కొత్త దృకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ రంగబలి..తో వస్తున్నారు. ఎస్ఎల్‌విసినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న చిత్రమిది. ఈచిత్రంలో యుక్తి తరేజ కథానాయకిగా నటిస్తోంది..ఈసినిమా టీజర్‌తోపాటు మొదటి రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది..మంగళవారం ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హీరో తన ఊరుపై తనకున్న అభిమానానికి గల కారణాలను చెప్పటంతో ట్రైలర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. నాగశౌర్య మరోసారిఅద్భుతమైన నటన కనబర్చి కథను భుజానె



ఽత్తుకున్నారని అన్నారు. తన ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌కు పేరుపొందినశౌర్య మరోసారి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా నాగశౌర్య మాట్లాడారు. ఈసినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు. దర్శకుడు చెప్పింది చెప్పినట్టుగా తీశారన్నారు. యుక్తితరేజ చాలా బ్యూటిఫుల్‌గా ఉందన్నారు. తనకి చాలా మంచి భవిష్యత్ ఉంటుందనానరు. ఈసినిమా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు పవన్, యుక్తి తరేజ మాట్లాడారు.

# ఇంద్ర ఫిలిమ్స్ 'ఉద్యమ కెరటాలు'



ఇంద్ర ఫిలిమ్స్ బ్యానర్ పిడమర్తి రవీంద్ర దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్నచిత్రం ఉద్యమ కెర టాలు. ఈచిత్రంలో హీరోగా చందు, హీరోయిన్‌గా హాసిని, ప్రీతిసుందర్ నటిస్తున్నారు.. ఈచిత్రం పూజాకార్యక్రమం ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది.. ముఖ్యఅతిథిగా కాసర్ల శ్యామ్, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బోలే షావలి సంగీతం అందిస్తున్నారు. కాసర్ల శ్యామ్, గోరేటి వెంకన్న పాటలు రాశారు. కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ,గోరేటి వెంకన్న గారితో కలిసి పాటలు రాయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమలో హీరో చందు, దర్శకుడు పిడమర్తి రవీంద్ర మాట్లాడుతూ,ఈ జనరేషన్ యువతకు తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని తెలియజేయటానికి ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు.

# కెరీర్‌లో 31 వసంతాలు కంప్లీట్

ఈఏడాది ప్రారంభంలో పఠాన్‌వంటి బ్లాక్ బస్టర్‌తో బాక్సా ఫీసు రికార్డులను కొల్లగొట్టి తన సత్తా చాటారు. బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్.. సెప్టెంబర్ 7న మరోసారి పాన్‌ఇండియా స్థాయిలో సందడి చేయటానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఆసక్తిక రమైన విషయం ఏంటంటే.. ఈఏడాదితో ఆయన సినీ జర్నీతో 31 వసంతాలు పూర్తిచేసుకున్నారు.. ఈసందర్భంగా ఆయన తన అభిమానులు, ఫాలోవర్స్‌తో 'ఆస్క్ ఎస్ఆర్‌కె' కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కవల పిల్లలకు పేరు:**

ఓ మహిళా అభిమాని మాట్లాడుతూ, నేనిపుడు ప్రెగ్నెంట్‌గా ఉన్నాను. డాక్టర్ కవల పిల్లలని చెప్పారు. వారికి పఠాన్, జవాన్ అనే పేర్లు పెట్టాలనుకుంటున్నానని అన్నారు. దానికి షారూక్ స్పందిస్తూ ఇంకా మంచి పేర్లు పెట్టాలని షారూక్ సూచించారు.

**అలా కుదరదు:**

ఓ అభిమాని తన స్నేహితుడు కోసం జవాన్‌లో పాత్రను ఇవ్వాలని కోరాడు. దానికి షారూక్ బదులిస్తూ అలా చేయటం కుదరదని, ప్రేమతో మీ స్నేహితుడికి అర్ధమయ్యేలా చెప్పండని అన్నారు

**థియేటర్‌లో ఎంజాయ్ చేయండి::**

జవాన్ సినిమాకు సంబంధించిన ఓప్రశ్నకు షారూక్ ఖాన్ బదులిస్తూ లేదు. బిడ్డా స్నేహితులతోకలిసి థియేటర్‌లో ఎంజాయ్ చేయాల్సిందే అని అన్నారు.

**'జవాన్' టీజర్ రెడీ:**

జవాన్ టీజర్ గురించి ఓఅభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. టీజర్ సిద్ధమవు తోంది.. అందరూ ఎంజాయ్ చేసేలా సిద్ధం చేసి చూపిస్తానని అన్నారు.

**జీవితంలో ఉపయోగపడింది:**

గ్రాడ్యుయేషన్ పూర్తయిందని చెప్పిన కొందరు నెటిజన్స్‌కు షారూక్‌సమాధానం ఇస్తూ ఆల్ ది బెస్ట్.. జీవితంలో మీరు నేర్చుకుంది ఉపయోగ పడుతుంది కొన్నిసార్లు అని సమాధానం ఇచ్చారు.





న్యూ ఫోటో షూట్ నిఖిత శర్మ

**యంగ్ ప్రామిసింగ్ హీరో శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన.. మూవీతో రాబోతున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్ పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు ఈచిత్రం విశేషాలను తెలిపారు.**



## నాన్‌స్టాప్‌గా నవ్వుతూనే ఉంటారు

**ప్రివ్యూస్‌కి ఎలాంటి స్పందన వచ్చింది?**

చాలా పాజిటివ్ స్పందన వస్తోంది.. కేవలం నవ్వించాలనే ఉద్దేశ్యంతో తీసిన చిత్రమిది.. ఫ్యామిలీ, యూత్‌కు చాలా నచ్చు తుంది.. ప్రివ్యూస్ చూసిన ప్రేక్షకులు నాన్‌స్టాప్‌గా నవ్వుతూనే ఉన్నారు. ఇది అవుట్ అండ్ అవుట్ క్లీన్ ఎంటర్‌టైనర్.. కడు పుబ్బా నవ్విస్తుంది.. చాలా రిలీఫ్‌గా ఉంటుంది.. ఇందులో మాటలు కూడ కొత్తగా ఉంటాయి.

**'సామజవరగమన' పాయింట్ ఏంటి?**

పాయింట్ విషయానికొస్తే తెలుగు సినిమాల్లో ఇప్పటి వరకూ రాని పాయింట్ చెబుతున్నాం.. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. కొన్ని ఊహించని మలుపులు కూడ ఉంటాయి.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**ఫ్యామిలీస్‌కి మూడు రోజుల ముందే చూపించారు కదా.. ఈ ఆలోచన ఎవరిది?**

టీం అంతా కలిసి చేసిన ఆలోచన.. ఈసినిమాకోసం ఆహ్వాన యాత్ర చేశాం.. ఆ సమయంలో ఫ్యామిలీస్‌ని కలిసినపుడు వారి కోసం ముందుగానే వేయాలని భావించాం...

**టీషర్ట్‌పై చిరంజీవి ఆటోగ్రాఫ్ తీసుకోవటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారిని ఇంతకుముందు దూరంగా చూశాను.. దగ్గర నుంచి చూడటం అదే మొదటిసారి.. బ్రోచేవారెవరురా.. రాజరాజ చోరచిత్రాలు ఆయన చూశారు. రాజరాజ చోర చూసి పిలిపించినపుడు కోవిడ్ కేసుల వలన కుదరలేదు.. అపుడు మిస్ అయ్యింది ఇపుడు కుదిరింది.

**హాస్య మూవీస్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తోకలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

చాలా కంఫర్ట్‌బుల్‌గా పనిచేశాం.. చాలాక్రియేటివ్‌ఫ్రీడమ్ ఇస్తారు. అలాగే అనుకున్న దాని కంటే భారీగా తీశారు. నిర్మాతలు రాజీపడకుండా మస్కట్ తీసుకెళ్లి పాటలు షూట్ చేశారు.

**కొత్త ప్రాజెక్టులు?**

హుషారు' ఫేం హర్షతో యూవీలో ఒక సినిమా చేస్తున్నా.. రాజరాజ చోరకి సీక్వెల్ చేస్తున్నా.

# 'నారాయణ అండ్ కో' కంటెంట్ చాలా బావుంది: అనిల్ రావిపూడి

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహించారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం జూన్ 30న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, విజయ్ కనకమేడల, హీరో తిరువీర్, నిర్మాత రాజ్ కందుకూరి, ఆర్పీ పట్నాయన్ అతిథులుగా పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి మాట్లాడుతూ, టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఫన్ సినిమాలు ఎక్కువగాచేశాను కాబట్టి నాకు జడ్జిమెంట్



బావుందని అన్పించిందన్నారు. ఆడియెన్స్‌కి కూడ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. టైటిల్ రోల్ చేస్తున్న దేవీ రపసాద్‌గారు, ఆమనీగారు, ఆర్తి, పూజా, టీం అందరికీ బెస్ట్ విషెస్ అన్నారు. హీరో సుధాకర్ కోమాకుల మాట్లాడుతూ, దర్శకుడు చెప్పినపుడు చాలా ఎంజాయ్ చేశానని అనానరు. చాలా మంచి ఫన్‌ఎంటర్‌టైనర్ అన్పించి మొదలు పెట్టామన్నారు. ఈసినిమా చేస్తున్న సమయంలో కొడుకు పుట్టాడని అన్నారు. నాన్నగారి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఆర్పీపట్నాయక్ మాట్లాడుతూ, ఈ సినిమా పెద్ద విజయం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. రాజ్ కందుకూరి మాట్లాడుతూ, సుధాకర్ మంచి నటుడిని అన్నారు. అతని బ్రేక్ వస్తుందనే నమ్మకం ఉందన్నారు. పూజాకిరణ్, అర్తపొడి, విజయ్ కనకమేడల, సప్తగిరి, తిరువీర్, దర్శక,నిర్మాత చిన్నా,ఆమని, దేవి ప్రసాద్ మాట్లాడారు.

# 'లవ్ యు రామ్' డిఫరెంట్ లవ్‌స్టోరీ

దర్శకుడు కె.దశరద్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం లవ్‌యు రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహించటంతోపాటు నిర్మాతగా కూడ వ్యవహరించారు. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 30న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో డివై చౌదరి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. ఇప్పటి దాకా చూసిన ప్రేమ కథలకు లవ్‌యు రామ్ చాలా భిన్నంగా ఉంటుంది. ప్రేమించటమే జీవితం అనే నమ్మే ఒక అమ్మాయి, నమ్మించటమే జీవితం అనుకునే అబ్బాయి మధ్యలో జరిగే అందమైన ప్రేమకథ.. ఈసినిమాలో నిజమైన ప్రేమను చెప్పాం.. ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి ఆశించి, కొన్ని అంచనాలతో ప్రేమిస్తారు. ఈక్రమంలో నుంచే మొదటి కన్ఫ్యూజ్ ఉంది.. అయితే ఒకసారి ప్రయాణం మొదలైన తర్వాత తనలోని ఒకొ ్కక్క లేయర్ బయటికి వస్తే.. ప్రేమించిన అమ్మాయి ఎలా ఫీలవుతుంది.. అమ్మాయి ఆ ప్రేమని వదులుకుందా? లేదా అతనిలో మార్పుని తెచ్చిందా? అనేది చాలా అందంగా చూపించాం. నేను దశరథ్ చిన్నప్పటి నుంచి స్నేహితులం.. ఒకే ఊరు, స్కూల్. తను సినిమాల్లోకి వచ్చారు. నేను టివి సీరియల్స్ చేశాను.. గతంలో 16డేస్ అనే సినిమ కూడ చూశాం.. ఒక క్లీన్ ఎంటర్‌టైనర్ చేయాలని అనుకు న్నాం.. అపు డు ఈ కథ చెప్పారు.. చాలానచ్చింది.. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఎన్నారైలకు బాగా నచ్చు తుంది. నాకు ప్రేమకథలు, ఫ్యామిలీ డ్రామాలు ఇష్టం.. ఇద్దరం బాగా ట్యూన్ అయ్యాం.. ఇందులో కచ్చితంగా దశరథ్ బ్రాండ్ ఉంటుంది.. ఇందులో



చిన్న బిట్స్‌గా నాలుగు ఇంగ్లీషు సాంగ్స్ వస్తాయి.. అలాగే ఒక హిందీ పాట కూడ ఉంది. పాటల పరంగా చాలా పెద్ద హిట్ అయ్యింది. వేద, దశరథ్ సొంత తమ్ముడు.. ఇంతకుముందు కొన్ని సినిమాలు చేశారు.. ఈచిత్రానికి చాలా అద్భుతమైన సంగీతం ఇచ్చారు. ఇందులో కథే హీరో.. ఈ కథకు ప్రేక్షకులు కనెక్ట్ కావాలంటే కొత్తవాళ్లతో చేయటమే కరెక్ట్ అన్పించింది..యుఎస్‌లో ప్రీమియర్ వేశాం. అద్భుతమైన స్పందన వచ్చింది. హరీష్‌శంకర్‌గారు, సినిమా చూసి చాలా ఇంప్రెస్ అయ్యారు.. రోహిత్ నాట్యం సినిమాఅలో చేశాడు.. తను మంచి డ్యాన్సర్. చాలా యీజ్ ఉంది.. ఈ పాత్రకు తను చక్కగా సరిపోయాడు.. హీరోయిన్ పక్కింటి అమ్మాయిలా ఉండాలి.. ఈ కథలో ఆమె పాత్ర చాలా కీలకం.. ఆ పాత్రలో అపర్ణ చాలా బాగా చేసింది.. హీరో,హీరోయిన్లు తెరపై చూడటానికి ముచ్చటగా ఉంటారు. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే మూడు వెబ్‌సిరీస్‌లు రెడీ అవుతున్నాయి.. అలాగే దశరథ్ పెద్ద ప్రాజెక్టు చేయబోతున్నారు. త్వరలోనే అనౌన్స్ చేస్తారు.

# పాలకు ప్రత్యామ్నాయంగా..



పాల వాసన కొందరికీ నచ్చక తాగరు. మరికొందరేమో సరిపడక తీసుకోరు. అయితే ప్రొటీన్, క్యాల్షియంతో పాటు ఇతర పోషకాలు పుష్కలంగా ఉండే వీటికి ప్రత్యామ్నాయాలు ఏమున్నాయి అని వెతుకుతున్నారా? అవి మీ కోసమే..

**కొబ్బరి పాలు :** పచ్చి కొబ్బరిని ముక్కలుగా కోసి మిక్సీ పట్టి పాలను తీయొచ్చు. వంటకాల్లోనూ విరివిగా ఉపయోగిస్తారు. ఈ పాలకు కాస్త పంచదార కలిపి తీసుకుంటే ఎముకలు దృఢంగా మారతాయి. అర్థరైటిస్ సమస్య అదుపులో ఉంటుంది.

**కాజూ మిల్క్:** ఇది చిక్కగా, కమ్మని రుచిలో ఉంటుంది. పోషకాలెన్నో. ఇందులోని క్యాల్షియం ఎముకల్ని బలంగా మారుస్తాయి. రకరకాల ఫ్లేవర్స్‌లో దొరికే ఇవి ఎంతో రుచికరం.

**బాదం పాలు :** ఇవి చాలామంది ఫేవరెట్. బాదం గింజల్ని నానబెట్టి పాలు తీయం కూడా సులువే. ఈ పాలల్లో తగినన్ని ప్రొటీన్‌లూ, యాంటీ ఆక్సిడెంట్‌లూ, విటమిన్ ఈ ఐరన్, ఒమేగా 6 ప్యాటీ యాసిడ్ల వంటివన్నో విరివిగా లభిస్తాయి. ఇవి అనారోగ్య సమస్యల్ని అదుపు చేయడంతో పాలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. ❑

**రైస్ మిల్క్:** ఇప్పుడిప్పుడే పాపులారిటీ సంపాదించుకుంటున్నాయి. ఈ రైస్ మిల్క్ ముఖ్యంగా బ్రౌన్‌రైస్‌తో చేసే పాలల్లో ఇది సహజంగానే గ్లూటెన్ ఫ్రీ, కెలొరీలు తక్కువగా ఉంటాయి. క్యాల్షియం, విటమిన్ డి పుష్కలంగా లభించడం వల్ల గుండె, ఎముకలు ఆరోగ్యంగానూ ఉంటాయి.

**సోయా పాలు :** పాలకు తగిన పోషకాల ప్రత్యామ్నాయం సోయాపాలు ఎండిన సోయా బీన్స్‌ని నీళ్లల్లో నానబెట్టి ఈ పాలను తీయవచ్చు. లాక్టోజ్ పడనివాళ్లు కూడా దీన్ని ప్రయత్నించవచ్చు. ఈ పాలను తాగితే రక్తనాళాలు బలపడతాయి. మెనోపాజ్ చిక్కులకు పరిష్కారం లభిస్తుంది దీనిలో తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, చక్కెరా ఉంటాయి.

# తనలాంటివాళ్ల చదువు కోసం..

మైకా గనుల్లో బాలకార్మికురాలైన ఆమెకు ఓ స్వచ్ఛంద సంస్థ చేయూత నందిస్తే విద్యార్థిగా మారింది. తనలాంటి మరెందరినో బడివైపు నడిపించడానికి కృషి చూస్తూ. 'దయానా' వంటి పురస్కారాలను దక్కించుకున్న చంపాకుమారి స్ఫూర్తి తెలుసుకుందాం.



బాల్యంలోనే స్వేచ్ఛను కోల్పోయిన చంపాకుమారిది జార్ఖండ్ గిరిధి జిల్లా, జమ్‌దర్ గ్రామం అయిదేళ్ల వయసు లోనే తల్లిదండ్రులతో కలిసి మైకా గనుల్లో పనిచేయడానికి వెళ్లిన బాలకార్మికురాలీమె. అనుకోకుండా జరిగిన ఓ సంఘటన ఆమె జీవితాన్నే మార్చేసింది. గనుల్లో పనిచేసే చిన్నారులను రక్షించి విద్యనందించడానికి కృషి చేసే 'కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఓ రోజు చంపా పనిచేసే గనులకు వెళ్లింది. ఆమెను చూసిన స్వచ్ఛంద సంస్థ వలంటీర్ల సాయంతో అక్కడి నుంచి బయటపడిన చంపా తన 12వ ఏట ఆరో తరగతిలోకి అడుగుపెట్టగలిగింది.

**తనలాంటివాళ్లకు...** చంపాకు చదువుకోవాలనిపించినా అక్కడి పరిస్థితులు ఆమెను విద్యకు దూరం చేశాయి. అయిదోతరగతిలో చాలా చురుకుగా ఉండేది. మంచి మార్కులు తెచ్చుకొనే విద్యార్థిని అని టీచర్లు అనేవారు. అయితే తన చదువు అక్కడితోనే ఆగిపోయింది అంటుంది చంపా. 'మా ప్రాంతంలో పిల్లలుసహా ఇంటిల్లపాదీ గనుల్లో మైకా సేకరిస్తేనే అందరి కడుపూ నిండుతుందని ఆలోచిస్తారు దాంతో స్కూల్‌కు పంపకుండా పిల్లలను తల్లిదండ్రులే తమతోపాటు గనులకు తీసుకెళతారు. అందువల్ల స్కూల్ అంటేనే ఇక్కడ చాలామందికి తెలీదు. అటువంటి అమ్మాయినే నేను కూడా అమ్మానాన్నతో గనుల్లోకి పనికి వెళ్లేదాన్ని. చదువుకోవాలని ఉందని చెప్పినా నాన్న వినేవారు కాదు. నాలాంటి పిల్లలెందరో ఇక్కడి గనుల్లో బాలకార్మికులుగా పనిచేస్తున్నారు. ఇటువంటి వారందరికీ నా వంతు సాయం చేయాలనిపించేది. పెద్దైన తర్వాత న్యాయవాదినై ఈ పిల్లలందరికీ చట్టపరంగా విముక్తి ఇప్పించాలని కలలు కనేదాన్ని. అందరినీ స్కూల్‌కెళ్లేలా చేయాలనిపించేది. చదువుకు మాత్రమే ఈ పిల్లలు దూరం కాలే. వీరిపై అఘాయిత్యాలు, దాడులు, హింస జరుగుతుంటాయి. ఓసారి ఎన్జీవో వలంటీర్లు నేను పనిచేస్తున్న గని వద్దకు రావడంతో నాకు విముక్తి దొరికింది. ఆ తర్వాత నేను చదువుకోవడానికి అమ్మానాన్నను వాళ్లు ఒప్పించడంతో స్కూల్‌లో తిరిగి చేరగలిగానని చెబుతున్నారామె.

**సేవా మార్గంలో...** స్కూల్‌లో విద్యార్థినిగానే ఉంటూనే మరోవైపు ఎన్జీవోలో వలంటీరుగా చేరింది చంపా. చదువుకొంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని చెప్పే అవగాహనా కార్యక్రమాలు, విద్య వల్ల పొందే ప్రయోజనాలపై ప్రచారం చేయడం మొదలుపెట్టింది. బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో పాల్గొనే చంపా, మరెన్నో బాల్య వివాహాలను ఆపి వారినీ స్కూల్ వైపు అడుగులేయిస్తోంది. అలా దాదాపు తొమ్మిదివేలమంది పిల్లలను ఈమె ప్రభావితం చేయగలిగింది. 2019లో ఈమె సేవలను గుర్తించిన జార్ఖండ్ ప్రభుత్వం, అప్పటి మాజీ గవర్నరు, ప్రస్తుత రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా 'దయానా అవార్డు'ను అందించి గౌరవించింది. గిరిధి మహిళా కళాశాలలో డిగ్రీ చదువుతున్న చంపా సొంత కుటుంబంలోనూ బాల్యవివాహాన్ని ఆపింది. 'ఆ సమయంలో ఊరంతా నాకు వ్యతిరేకంగా మారినా, విమర్శించినా నేను ఆ వివాహాన్ని ఆపగలిగా. భవిష్యత్తులో న్యాయవాదినై, నాలాంటి వారందరికీ న్యాయం అందేలా చేయడమే నా ఆశయం. నాకొస్తున్న ప్రశంసలను చూపి ప్రస్తుతం చంపాకుమారి ఊరు మాది అని అందరూ గొప్పగా చెప్పుకొంటున్నారు. అంతేకాదు, నన్ను తమ కూతురంటూ చెప్పి గర్వపడుతున్నారు అంటున్న చంపాకుమారి మరెందరికో మార్గదర్శకురాలు కదూ. ❑

# మర్దన చేస్తే ఎంతో మేలు..



కాలం ఏదైనా, కారణాలు ఎన్ని చెప్పినా నిత్యం ఒత్తిడి విసిరే సవాళ్లు ఉక్కిరిబిక్కిరి చేస్తేనే ఉంటాయి. ఈ పరిస్థితికి చెక్ చెప్పి సాంత్వన పొందేందుకు మర్దన ఎంతో మేలు చేస్తుంది అంటారు సౌందర్య నిపుణులు.


- లావెండర్, మల్లె, గులాబీ వంటి పూల పరిమళాల్లో సాంత్వననిచ్చే సుగుణాలెన్నో ఉన్నాయట. మరి ఇంకేం అలాంటి పూల సుగంధాల నూనెల్లో మీకు నచ్చినదాన్ని ఎంచుకుని పావు కప్పు బాదం నూనెలో ఓ రెండు చుక్కల ఈ సువాసన తైలాన్ని కలిపి ఒంటికి రాసి మర్దన చేయండి. ఒంట్లో రక్త ప్రసరణ చక్కగా జరుగుతుంది. మేను వన్నెలీనుతుంది.
- కొబ్బరినూనె వేడి చేసి దానికి కాస్త తేనె, చిటికెడు కర్పూరం పొడిచేసి కలపండి. ఈ మిశ్రమాన్ని ఒంటికి రాసి మృదువుగా మర్దన చేయండి. ఇది ఒంటి మీద ఉన్న మురికి శుభ్రపరుస్తుంది. ఇలా కనీసం వారంలో రెండు సార్లైనా చేస్తుంటే ఒత్తిడీ పరారవుతుంది. ❑

# చెలి చిట్కా

వయసు పైబడే కొద్దీ చర్మం ముడతపడుతుంది. కొంతమంది వయసు కన్నా పెద్దగా కనిపిస్తారు. కరిగించిన చాక్లెట్‌లో రెండు, మూడు చుక్కల లావెండర్ ఆయిల్, పెసరపిండి కలిపి పేస్ట్ చేసి చర్మంపై రక్తప్రసరణ జరిగేలా మసాజ్ చేయాలి. దీంతో చర్మం నిర్జీవంగా కాంతివంతంగా ఉంటుంది.❑

# చిట్టి చిట్టి పునుగులు

సాయంత్రం వేళల్లో, వాతావరణం చల్లగా ఉన్న సమయాల్లో వేడివేడిగా ఏమైనా తినాలనిపిస్తుంది కదా! అలాంటప్పుడు ఈ చిట్టి చిట్టి పునుగులు చేసుకొని టమాటా పచ్చిమిర్చి పచ్చడి లేదా కొబ్బరి చట్నీతో తింటే ఎవరైనా అమోఘమనాల్సిందే.



**కావలసినవి పదార్థాలు :** బియ్యం-రెండు కప్పులు, మినపప్పు-కప్పు, జీలకర్ర-అరచెంచా, ఉల్లిగడ్డ-1, సోడా చిటికెడు నూనె వేయించడానికి సరిపడ, ఉప్పు-తగినంత.

**తయారీ విధానం :** కప్పుమిన పప్పుకి రెండు కప్పుల బియ్య తీసుకుని ముందు రోజు కనీసం 8 గంటలపాటు నానబెట్టుకోవాలి. దాన్ని దోశపిండిలా మెత్తగా కాకుండా కొంచెం బరకగా రుబ్బుకోవాలి. పిండి పులిస్తేనే పునుగు రుచం ఇబావుంటుంది. మరుసటి రోజు ఆ పిండిలో తగినంత ఉప్పు, చిటికెడు సోడా, జీలక్ర, తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి కలుపుకోవాలి. పాన్‌లో డిప్‌ఫ్రైకి తగినంత నూనె పోసుకోవాలి. నూనెకాగిన తర్వాత కలుపుకొన్న మిశ్రమాన్ని చిన్న చిన్న పునుగులుగా అందులోవేసుకొని బాగా వేగ నిచ్చి తీస్తే సరి వేడి వేడి చిట్టి పునుగులు రెడీ. ❑

# పొరపాటు జరిగిందా ..



**పని పూర్తి అయ్యిందని తీరిగ్గా కూర్చున్నప్పుడో. మీటింగ్ పూర్త య్యాకో.. ఒక్కసారిగా గుర్తిస్తుంది. పొరపాటు జరిగిందని. తెలిస్తే ఏమవు తుందోనన్న కంగారు అమ్మాయిల్లో సహజమే. బయటకు చెప్పడానికీ మొహమాటమో, భయమో అడ్డొస్తుంది. అలాగని మిన్నకుండి పోతున్నారా? అదే వద్దంటున్నారు నిపుణులు.**

- ఏమంటారో.. కోప్పడతారేమో.. అన్న సందేహమే తప్పుని దాచేలా చేస్తాయి. చిన్నదైతే పర్లేదు.. అదే తెలియక పెద్దదానికి దారి తీస్తే? అయినా కోపగించు కుంటారనేముంది? ఒకవేళ ఆ క్షణం కోపగించుకున్నా అది మీ నిజాయతీనే చూపిస్తుంది. కాబట్టి.. ముందు పొరపాటుకి కారణాలేంటో ఆలోచించండి. తర్వాత పైవాళ్ల దృష్టికి తీసుకెళ్లండి. మీవల్లే తప్పు జరిగితే ఏం చేయాలో కనుక్కోండి. మిగతా ఎవరైనా కారణమైతే వాళ్లనూ సంప్రదిస్తే సరి. వీలైతే మార్పులు చేయొచ్చు.. పర్లేదనిపిస్తే వదిలేయొచ్చు. ఏదేమైనా మనసు మీద భారం తప్పుతుంది.
- పొరపాటు జరిగిందనగానే చాలామంది భయంతో బిగుసుకుపోతారు. తేరుకొనే సరికి జరగాల్సిన నష్టం జరుగుతుంది. మిమ్మల్ని మీ పనితీరును అర్థం చేసుకునే వారెవరు? ఆఫీసులో స్నేహితులు, బాస్, మెంటార్.. ఇలా మీకు అండగా ఉండే వ్యక్తికి విషయం చెప్పండి. దేన్నీ దాయొద్దు. అలాగే వాళ్ల నుంచి ఆశిస్తున్న సాయమేంటో కూడా ఎలా ఎప్పుడు కావాలో కూడా చెప్పండి. కొన్నిసార్లు కేవలం మన మాటే సరిపోదు అన్నప్పుడు సాయంగా ఎవరోకరు అవసరమవుతారు. మరి అలాంటి స్నేహితులు/సాయం ఆఫీసులో మీకుందా అన్నదీ చూసుకోవాలి.
- పొరపాటు అయ్యిందని ఒప్పుకొంటే..ప్రాజెక్టు నుంచి పక్కకు వచ్చేయాలి. లేదూ మళ్లీ ముఖ్యమైన పనుల్ని అప్పగించరు. చాలామంది ఆలోచన ఇదే! ఇప్పటిదాకా చేసిన పనులు ఏమయ్యాయ్? ఇంట్లోనో.. స్నేహితుల దగ్గరో.. నేనిలా చేశా తెలుసా? మా బాస్ ఇలా మెచ్చుకున్నారు అంటూ ఏదో ఒక సందర్భంలో చెప్పి మరిసిపోయి ఉంటాంగా! అదే ఇప్పుడు చేయండి. గతంలో చేసినవి చెప్పి మరో ఛాన్స్ అడగండి. వాటికి మీ ప్రణాళికలూ జోడిస్తూ.. అవకాశం ఇవ్వక ఎందుకుంటారు? ఆత్మవిశ్వాసం చూపండి.. తప్పిదాన్నీ అవకాశంగా మార్చుకోవచ్చు. అయితే.. దానిలో ఇతరులను ఇరికించాలన్న తపన మాత్రం మంచిది కాదు. ❑

# సంరక్షిస్తూనే భవిష్యత్తుకు..

తల్లులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పుతారు. వారిని నీడలా వెంటాడరు. ఏం తింటే ఆరోగ్యకరమో వివరిస్తారు. ప్రతి విషయంపై అవగాహన కలిగిస్తారు. దీన్నే 'ఎలిఫెంట్ పేరెంటింగ్' అంటున్నారు నిపుణులు. పిల్లలను సంరక్షిస్తూనే భవిష్యత్తుకు అవసరమైన పాఠాలనూ అందించే ఈ తరహా పెంపకం మంచి ఫలితాలిస్తోందని ఇటీవల పలు అధ్యయనాలూ తేల్చి చెప్పాయి.

చిన్నప్పటి నుంచి పిల్లల ఆలోచనలు, ఆశయాలను తల్లిదండ్రులు గుర్తించాలి. వారి మనసును తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. పక్కింటివాళ్లు లేదా బంధువుల పిల్లలు క్రీడల్లో తమని తాము నిరూపించుకుంటున్నంత మాత్రాన మన ప్లిలలూ అదే మార్గంలో అడుగులేయాలని లేదు మన పిల్లల ఆలోచనలు తెలుసుకోవాలి. వారికిష్టమైన రంగంలో అడుగుపెట్టి సాధించాలనే ఆశయాలను నిరుత్సాహ పరచకూడదు. వారి అభిప్రాయానికి విలువనివ్వకుండా, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోకుండా పెద్ద వాళ్లు చెప్పినదాన్నే పాటించాలనే నియంతృత్వధోరణి ప్రదర్శించకూడదు. కావాల్సిన మార్గన్ని ఎంచుకొనే స్వేచ్ఛ, అవసరమైనప్పుడు ప్రోత్సాహాన్ని అందించగలిగితే చాలు. వారికిష్టమైన రంగంలో విజయాలు సాధించి చూపిస్తారు.

**ఫలితాలెన్నో...** ఎలిఫెంట్ పేరెంటింగ్‌తో పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సొంతంగా నిర్ణయం తీసుకోవడం మొదలుపెడతారు. అందంలో ఎదురయ్యే కష్టాలను తెలుసుకుంటారు. వైఫల్యాల నుంచి కొత్త పాఠాలు నేర్చుకుంటారు. తల్లిదండ్రుల నుంచి పొందే అవగాహన వారిని ప్రతి విషయంలో ఆలోచించేలా చేస్తుంది. కొంచెం ప్రోత్సాహమందిస్తే చాలు. ధైర్యంగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉంటారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను



ఛాలెంజ్‌గా తీసుకుని పరిష్కరించుకోగల సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంచుకుంటారు. ఇతరులకూ స్ఫూర్తిగా నిలుస్తారు. తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్న విలువలను తమ పిల్లలకు అందించి అదే మార్గంలో పెంచడానికి ఆసక్తి చూపిస్తారు. ❑

# అసమాన శూరుడు అభిమన్యుడు

**మహాభారత మహాయోధులతో** అగ్రగణ్యుడిగా ఖ్యాతిగాంచిన అభిమన్యుడు పాండవ మధ్యముడైన అర్జున సుభద్రల సుపుత్రుడు. అతని పరాక్రమం ఎంతటిది అంటే ఎవరూ అతనిని యుద్ధ విద్యలో ఓడించలేనంతటిది. తండ్రినిమించిన తనయుడిగా అభిమన్యుడు తల్లి గర్భంలో ఉన్నప్పుడే అర్జునుడు తన భార్యతో పద్మవ్యూహరచనను వివరించేవేళ ఆమె పద్మవ్యూహ ప్రవేశం వరకే విని, నిద్రించింది. అది గమనిచి అర్జునుడు పద్మవ్యూహంనుండి బయటపడే విధానాన్ని ఆపివేయగా అభిమన్యుడు అంతవరకే తెలుసుకోవడం జరిగింది. పద్మవ్యూహ రహస్యాలు శ్రీకృష్ణుడికి, అర్జునుడుకి, ప్రద్యుమ్నుడు వరకే తెలుసు. కురుక్షేత్ర మహాసంగ్రామంలో కురువృద్ధుడు అయిన భీష్ముడు అంపశయ్యపై నిర్యాణం చెందగా, ఆ తరువాత యుద్ధపెద్దగా కౌరవులు ద్రోణాచార్యుడిని నియమించారు. పాండవులను మట్టు పెట్టడంలో విఫలుడైన వాడిగా ద్రోణాచార్యుని దుర్యోధ నుడు కించపరచగా క్రోధుడైన ద్రోణుడు పాండవసేనను ఎదుర్కొని వారిని ఓడించతగ్గ పద్మవ్యూహ పన్నాగానికి సిద్ధపడ్డాడు. ధర్మరాజు చేసేదిలేక బాధపడుతూనే పద్మయవ్యూహఛేదనకు అతి పిన్న వాడైన అభిమన్యుని రణరంగంలోకి ప్రవేశపెట్టి ఆయనను వెన్నంటి తాము ఉండి తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చాడు. అతి రథమహారథులైన, కుటిలులైన కర్ణుడు, దుశ్యాసనుడు, దుర్యోధనుడు శకుని సైంధవుడు, అశ్వద్ధామ, కృపాచార్యుడు, శల్యుడు మొదలైన వారంతా పద్మవ్యూహంలో మధ్యగా నిలిచి పోరుకు సిద్ధమయి పాండవులను ఎదుర్కొనే ప్రయత్నంచేసారు. ఈ సమయంలో అదను



చూసుకుని కౌరవులు ధర్మరాజుని అడ్డుకుని, చాకచక్యంగా అర్జునుని దక్షిణ మార్గంలో పయనింప చేసిన తరుణంలో అభిమన్యుడు తన సారధి సుమిత్రుని హితసూక్తులను, సూచననలను పెడచెవిన పెట్టి యుద్ధ ప్రాంగణంలోకి చొచ్చుకుపోయి కౌరవసేనని చీల్చిచెండాటంతో భీతిచెందిన కౌరవులు అవినీతిమార్గాలు అనుసరించి, బాలుడైన అభిమన్యుని భీకరంగా హతమార్చే యత్నంగా, ఒక్కుమ్మడిగా ఆయనను చుట్టుఉట్ట ఆయధాలతో గాయపర్చి చంపివేసారు. కురుక్షేత్ర సంగ్రామం భీకరంగా జరిగేవేళ, పాండవులపై పగపట్టిన సైంధవుడు ఒక్కరోజు వారిని యుద్ధంలో ఆపేవరాన్ని, పరమ శివుడి వద్ద పొంది వారిని అభిమన్యునికి సహాయంగా వెళ్లనీకుండా ఆపడంతో పద్మవ్యూహంలోకి వెళ్ళిన పాండవులు నిస్సహాయులై నిలబడి పోయారు. ఐనా ఏ మాత్రం ధైర్యం కోల్పోని అభిమన్యుడు కర్ణ కవచాన్ని పగులకొట్ట మిగతా కౌరవ సైన్యంలోని వారి నెందరినో చీల్చిచెండాడి తన శౌర్య ప్రతాపాలతో వారిని ఆశ్చర్య చకితుల్ని చేసి తుదకు అసువులు బాసి వీరస్వర్గం పొంది. మహాభారత పుణ్యకావ్యంలో విశిష్ట వీరుడిగా నిలిచాడు. అత్యంత ఆసక్తి దాయక అంశంగా కురుక్షేత్రంలో అభిమన్య చరిత్ర మరపురాని ఘట్టంగా మహాయోధాలకు వయసు ప్రధానం కాదనే సత్యాన్ని మనకి బోధిస్తుంది.

**-యం.వి. రవణకుమారి**

ఆధ్యాత్మికం

# క్షమాగుణాన్ని అలవర్చుకోగలిగితే ..

**కోపతాపాలకు సెలవు !** ఎదుటివాళ్లు చేసిన పనులు, మాటల వల్ల మనకు కోపం రావడం సహజం. అయితే కోపాన్ని అదుపు చేసుకోగలగడమే మన గొప్పతనం. అలాగని లోపం విపరీతమైన కోపం ఉన్నా.. బయటకు వారిని క్షమించేసి, లోలోపల



ఉడికిపోవడం సరికాదు. కాబట్టి ఎదుటివారిని మనస్ఫూర్తిగా క్షమించగలగే క్షమాగుణాన్ని అలవర్చుకోగలిగితే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

**క్షమాపణ.. ఇలా !.** అయితే క్షమించమని అడగడం మన చేతుల్లోనే ఉంది కాబట్టి, ఎంత పెద్ద పొరపాటైనా చేసేయొచ్చు. తర్వాత సింపుల్‌గా సారీ అంటే సరిపోతుందనుకుంటే అది మన మూర్ఖత్వమే అవుతుంది. క్షమించమని అడగడమంటే జస్ట్ సారీ చెప్పి వెళ్లిపోవడం కాదు.. క్షమాపణ కోరడంలోనూ వివిధ దశలుంటాయి. మనం చేసే తప్పు తీవ్రతపై అవి ఆధారపడి ఉంటాయి.

**మొదటి దశ :** చిన్నచిన్న పొరపాట్లైతే దానికి మనం ఫీలవుతున్నామన్న భావన ఎదుటివారికి తెలిసేలా సారీ చెప్పాలి.

**రెండో దశలో..** జరిగిన పొరపాటుకు మనదే బాధ్యత అని తెలియజేయడం ముఖ్యం. ఇంకోసారి ఈ పొరపాటు జరగనివ్వమనే హామీ మన మాటల ద్వారా వారికి అర్థం కావాలి.

**మూడో దశలో...** మనం చేసిన పొరపాటు ఏ పరిస్థితుల్లో జరిగింతో వారికి వివరించే ప్రయత్నం చేయాలి. ఈ సందర్భంలో జరిగిన దాంట్లో మన తప్పు లేదని చెప్పే ప్రయత్నం చేయకూడదు. మన తప్పును ఒప్పుకుంటూనే దానికి దారితీసిన కారణాలను వివరించాలి. ఇవి మూడు చేసిన తర్వాత వారిని క్షమాపణ అడగగలిగితే వారు తప్పక క్షమిస్తారు. ఆ తర్వాత దశలో మనం చేసిన తప్పును ఒప్పుకుంటున్నామన్న భావనను వీలైతే స్పర్శ ద్వారా తెలియజేయాలి. చేతులు పట్టుకోవడం, మరీ దగ్గరివారైతే కౌగిలించుకోవడం ద్వారా మన మనసులోని భావాలను వ్యక్తం చేయచ్చు.

**క్షమించే గుణమూ ఉండాలి! ....** పొరపాటు చేసినప్పుడు ఎదుటివారిని క్షమాపణ అడగడమే కాదు. .ఎదుటివారు క్షమాపణ చెప్పినప్పుడు వారిని మన్నించగలిగే మనసత్తత్వమూ ఉండాలి. వాళ్ల తప్పులను క్షమించడం వాళ్లకెంత అవసరమో మనకూ అంతే అవసరం. లేకపోతే దానికి సంబంధించిన ఆలోచనలు మన మనసులో ఉండిపోతాయి. తీవ్రంగా బాధిస్తాయి.



అవతలివారు తప్పు చేసినప్పుడు వారేం చెప్పదల్చుకున్నారో.. ఒకసారి పూర్తిగా వినండి. వాళ్లే పరిస్థితిలో ఆ పని చేశారో కనుక్కోండి. వాళ్ల చెప్పే కారణాలు నిజాయతీగా అనిపిస్తే మనసారా వాళ్లను క్షమించండి. దీనికోసం ఒక్కసారి మిమ్మల్ని మీరు వాళ్ల పరిస్థితిలో ఊహించకొని ఆలోచించండి. ఓసారి క్షమించిన తర్వాత మళ్లీ వారి తప్పును గుర్తు చేసుకోకండి. ❑




# ఐసిసి వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల!

**దుబాయి:** క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ప్రపంచకప్ వన్డే షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. అక్టోబరు ఐదవ తేదీనుంచి 19వరకూ ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో భారత్ తన తొలిమ్యాచ్ ఆడుతుంది. దేశంలోని పది స్టేడియాల్లో ఈమ్యాచ్‌లు జరుగుతాయి.
మొత్తం 46 రోజులుపాటు మెగా టోర్నీ క్రికెట్ ఫ్యాన్స్‌కు మజా ఇస్తుంది. టోర్నీ మొత్తంభారత్‌లోనే జరుగుతుంది. ప్రపంచకప్‌కు తొలిసారి భారత్ పూర్తిస్థాయిలో ఆతిథ్యం ఇస్తోంది. వరల్డ్‌కప్ షెడ్యూలును బిసిసిఐ తొలుత ఐసిసితో పంచుకుంది. తర్వాత మిగిలిన దేశాలకు పంపించి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాక ప్రపంచకప్ ఫైనల్ షెడ్యూలును ఐసిసి ప్రకటించింది.ఇ మొత్తం పదిజట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 8జట్లు నేరుగా అర్హత సాధించాయి. ప్రస్తుతం జింబాబ్వే వేదికగాజరుగుతున్న క్వాలిఫయర్స్‌లో తొలిరెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఐసిసి విడుదలచేసిన షెడ్యూలుప్రకారం వన్డే వరల్డ్‌కప్ 2019ఫైనల్‌లో ఆడినజట్లమధ్య మ్యాచ్‌తో అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంది.
అక్టోబరు ఐదున డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్ రన్నరప్ జట్టు న్యూజిలాండ్ ఈమ్యాచ్‌లో ఆడతాయి. ఈమ్యాచ్తఓపాటు నవంబరు 19న జరిగే ఫైనల్‌మ్యాచ్‌కు కూడా అహ్మదాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. సెమిఫైనల్ మ్యాచ్‌లు ముంబై కోల్‌కత్తా వేదికగాజరుగుతాయి.
టోర్నీ మొత్తంరౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఉంటుంది. ఒకజట్టు మిగతా తొమ్మిది టీమ్‌లతో లీగ్‌దశలో తలపడుతుంది.లీగ్‌దశ మ ఉగిసేసరికి టాప్ ఫోర్‌లోనిఇచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌దశలో చివరిమ్యాచ్‌నవంబరు 12న ఇంగ్లండ్, పాకిస్థాన్‌జట్లమధ్య ఉంటుంది. ప్రపంచకప్‌లో మూడు మ్యాచ్లకు హైదరాబాద్ ఉప్పల్‌స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగా తొలిమ్యాచ్ ద్వారా భారత జట్టు కప్ వేటను ప్రారంభించనుది. చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో అక్టోబరు 15న టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగానే ఈమ్యాచ్‌జరుగుతుంది.




## స్పెషల్ ఒలింపిక్స్‌లో భారత్‌కు 202 పతకాలు

**బెర్లిన్:** స్పెషల్ ఒలింపిక్స్ వరల్డ్‌గేమ్స్‌లో భారత్‌జట్టు ఏకంగా 202 పతకాలతో ముగించింది. వీటిలో 76 స్వర్ణపతకాలు, 75 రజత పతకాలు, 51 కాంస్యపతకాలున్నాయి. బుద్ధిమాంద్యంతోబాధపడుతున్నవారిని ప్రోత్సహించేందుకు స్పెషల్ ఒలింపిక్స్ పేరిట క్రీడలు నిర్వహిస్తారు. ఓవరాల్‌గా భారత్ నుంచి 198 మంది క్రీడాకారులు బరిలోకి దిగారు. ఆంధ్ర ప్రదేశ్‌నుంచి గుజ్జల అలివేలమ్మ, మహిళల టేబుల్‌టెన్నిస్ డి3 కేటగిరీ సింగిలన్స్‌లోను, డి02 డబుల్స్‌లో స్వర్ణపతకాలుసాధించింది. బ్యాడ్మింటన్ సింగిల్స్ డబ్ల్యు-7కేగిరీలో దూదేకుల షమీలా కాంస్యపతకం సాధించింది.

## ధోనీని కలవడమే నాకు మధురక్షణాలు: యశస్విజైస్వాల్

**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీకి ఉన్న క్రేజ్ ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. కుదిరితే జీవితంలో ఆతడితో ఒక్కసారయినా ఫోటో దిగాలని ఎంతోమంది అభిమానులు కోరుకుంటారు. అభిమానులేకాకుండా చాలామంది యువక్రికెటర్లుకూడా ఇలాగే అనుకుంటారని అన్నాడు. ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున యశస్విజైస్వాల్‌కూడా ఈ కోవకే చెందుతాడు. ధోనీని తొలిసారి కలిసినపుడు ప్రత్యేక అనుభూతిని పొందానని, ఆయనను కలవడం తన జీవితంలో ఒక మధుర క్షణమని యశస్విజైస్వాల్ అన్నారు. ధోనీని కలవడం నాజీవితంలో ఒక గొప్ప మధురక్షణమని ఆయనను అంత దగ్గరనుంచి చూడటం అదే తొలిసారి అన్నాడు. క్రికెట్ షాట్లు ఆడుతూనే ఉండాలని,మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పాడని, మనపై మనకు నమ్మకం ఉండాలన్నాడు. ఇవిసాధారణ విషయాలే అయితే నిజజీవితంలో అమలుచేయడం చాలా కష్టం. చాలా ఓపిక కావాలి. ఏంచేయాలో దానిగురించి మాత్రమే ఆలోచిస్తానని ఇతర విషయాలగురించి పెద్దగా ఆలోచించనని అన్నాడు.

# భారత్ ఆడే వన్డేమ్యాచ్‌లు ఇవే!



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్ అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ భారత్ వేదికగాజరగనున్న వన్డే వరల్డ్‌కప్‌షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. ఈమేరకు అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ మెగా టోర్నీ జరగనుంది. పదిజట్లు పాల్గొనే ఈ టోర్నీలో ఒక్కోజట్టు తొమ్మిది టీమ్‌లతో తలపడుతుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా ప్రపంచకప్ వేటనుప్రారంభించనుంది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియం వేదికగా మ్యాచ్ జరగనుంది. ఇక భారత్ చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో మ్యాచ్ అక్టోబరు 15న జరుగుతుంది. భారత్ ఆడే అన్ని మ్యాచ్లఉ మధ్యాహ్నం రెండు గంటలకుప్రారంభం అవుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చేపాక్ స్టేడియంలోను11న ఆఫ్ఘనిస్థాన్‌తో ఢిల్లీ అరున్‌జైట్లీ స్టేడియంలోను, 15న భారత్ పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోను జరుగుతుంది. ఇక 19న బంగ్లాదేశ్‌తో పూణెలోను, 22న న్యూజిలాండ్‌తో ధర్మశాలతోను, 29న ఇంగ్లండ్‌తో లక్నోలోని ఏకనా క్రికెట్‌స్టేడియంలోను, నవంబరు2న క్వాలిఫయర్2 జట్టుతో ముంబయి వాంఖడే స్టేడియంలోను జరుగుతాయి. నవంబరు ఐదున భారత్ దక్షిణాఫ్రికాతో కోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్‌లో మ్యాచ్ ఆడుతుంది. అలాగే క్వాలిఫయర్‌వన్ టీమ్‌తో చిన్నస్వామిస్టేడియం బెంగళూరులోను జరుగుతుందని బిసిసిఐ వెల్లడించింది.

## పాక్ కెప్టెన్ పుట్టినరోజునే భారత్‌పాక్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో భారత్ ఆడే మ్యాచ్‌కు ఒక ప్రత్యేకత కూడా ఉంది. అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో దాయాదిని ఢీకొట్టేందకు టీమిండియా సిద్ధం అవుతోంది. అక్టోబరు 15వ తేదీ ఈమ్యాచ్‌జరుగుతుంది. అదేరోజు పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పుట్టినరోజు. ఆరోజుజరిగే మ్యాచ్ ఎలాగైనా గెలిచి తమ కెప్టెన్‌కు బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలని పాకిస్థాన్ టీమ్ మొత్తం భావిస్తుందనడంలో సందేహంలేదు. దానికితోడు మోడీ స్టేడియం ఎక్కువగా బ్యాటర్లకు పేసర్లకు అనుకూలంగా ఉంటుంది. పాక్‌పేస్ బ్యాటర్‌గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. షాహీన్ అఫ్రిది, నసీమ్‌షా, హారీస్ రవూఫ్ వంటి పేసర్లతో పాక్‌బౌలింగ్‌యూనిట్ బలంగా ఉంది. అహ్మదాబాద్‌లో ఎదుర్కొనడం అంత సులువేమీ కాదు. అహ్మదాబాద్‌లో పాక్‌రికార్డుకూడా మెరుగ్గా ఉంది. ఇక్కడ పాక్‌జట్టు కేవలం ఒకే ఒక్కమ్యాచ్ ఆడింది. 2005 ఏప్రిల్ 12న ఈ మ్యాచ్లఓభారత జట్టు భారీ స్కోరుచేసినా గెలవలేకపోయింది. ఈమ్యాచ్‌ను 48ఓవర్లకు కుదిస్తే భారత్‌తొలుత బ్యాటింగ్ చేసింది. సచిన్ టెండూల్కర్ 123పరుగులుచేసాడు. దీనితో భారత్ జట్టు 315 పరుగులు చేసింది. అయితే పాక్‌జట్టులో టాపార్డర్‌తోపాటు కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హక్ అద్భుతంగా రాణించాడు. అందరూ సమిష్టిగా బ్యాటింగ్‌చేయడంతో ఈ మ్యాచ్‌పాక్ మూడు వికెట్ల తేడాతో గెలిచింది.

# క్వాలిఫయర్ మ్యాచ్‌లకే ఉప్పల్ పరిమితం!

### టీమిండియా మ్యాచ్‌లేకపోవడంపై ఫ్యాన్స్ ఆగ్రహం




**హైదరాబాద్:** ఐసిసివన్డే వరల్డ్‌కప్ పోటీలు పది స్టేడియంలు ఎంపిక చేసినా హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్‌ను కూడా ఆడించకపోవడంపై స్థానిక ఫ్యాన్స్ గుర్రుగా ఉన్నారు. హైదరాబాద్ మినహాయించి దేశంలోని అన్ని స్టేడియాల్లో టీమిండియా మ్యాచ్లకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ ఉప్పల్‌స్టేడియాన్ని మాత్రం విస్మరించిందిజ. మొత్తం పది స్టేడియాలు ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. అహ్మదాబాద్, ధర్మశాల, ఢిల్లీ, చెన్నై, లక్నో, పూణె, బెంగళూరు, ముంబయి, కోల్‌కత్తాలుంటే వీటిలో హైదరాబాద్‌మినహా ప్రతిస్టేడియంలో టీమిండియా మ్యాచ్ ఉంది. ఒక్కోస్టేడియంలో నాలుగుమ్యాచ్‌లు జరగుతాయి. కొన్నింటిలో అంతకంటే ఎక్కువే జరగనున్నాయి. హైదరాబాద్‌లోమాత్రంమూడు మ్యాచ్లఏ నిర్వహిస్తారు. అవికూడా క్వాలిఫయర్స్ టీమ్‌తోనే. అక్టోబరు ఐదునుంచి 19వరకూ టోర్నీ జరుగుతున్నది. హైదరాబాద్‌లో అక్టోబరు ఆరున పాకిస్థాన్‌టీమ్ క్వాలిఫయర్‌వన్‌తో తలపుడుతుంది. 12న పాకిస్థాన్ క్వాలిఫయర్2తోను, తొమ్మిదిన న్యూజిలాండ్ జట్టు క్వాలిఫయర్‌వన్‌తోను జరుగుతాయి. ఉప్పల్‌స్టేడియంలోజరిగే మ్యాచ్‌లు కేవలం క్వాలిఫయర్ టీమ్స్‌వే. అనామక మ్యాచ్‌లన్నింటినీ ఉప్పల్‌కు తరలించి కీలకమ్యాచ్‌లు ఇతరస్టేడియంలో ఆడించడంపై బిసిసిఐపై హైదరాబాద్ ఫ్యాన్స్ ధ్వజమెత్తుతున్నారు. మొత్తం 45 లీగ్‌మ్యాచ్‌లు, రెండు సెమీఫైనల్, ఒక ఫైనల్‌మ్యాచ్ ఉంటే హైదరాబాద్‌కుకేవలం మూడు క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఇవ్వడంపై ఫ్యాన్స్ ఆగ్రహంతోఉన్నారు. టీమిండియా ఆడే మ్యాచ్‌లు ఉప్పల్‌కు కేటాయించకపోవడంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అటు మొహాలిస్టేడియంలోమ్యాచ్‌లు లేకపోవడంపై పంజాబ్‌క్రీడామంత్రి గుర్మీత్‌సింగ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజకీయంగానే మొహాలిస్టేడియంను విస్మరించారని ఆయన ఆరోపించారు.


# స్వార్థ ప్రయోజనాల కోసమే హిండెన్‌బర్గ్ నివేదిక: అదానీ

**న్యూఢిల్లీ, జూన్ 27:** అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్ బర్గ్ ఐదు నెలల కిందట వెలువరించిన నివేదిక సంచలనం సృష్టించిన విషయం విదితమే. మోసపూరిత లావాదేవీలు, స్టాక్ ధరల తారుమారు వంటి అవకతవకలకు అదానీ గ్రూప్ సంస్థలు పాల్పడ్డాయంటూ అందులో ఆ సంస్థ ఆరోపించింది. దీంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అవ్వడమే కాకుండా రాజకీయంగానూ దుమారం రేగింది. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ నివేదికపై గౌతమ్ అదానీ తాజాగా స్పందించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంస్థ ప్రతిష్టను దెబ్బ తీయడానికి తప్పుడు సమాచారాన్ని హిండెన్‌బర్గ్ నివేదించిందని దుయ్యబట్టారు. ఈ మేరకు వాటాదారులకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. 'దేశంలోనే అతిపెద్ద ఫాలో ఆన్ పబ్లిక్ (ఎఫ్‌పిఒ)కు వెళుతున్న వేళ అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ నివేదిక వెలువరించింది. సంస్థను అప్రతిష్ట పాల్జేసేందుకు తప్పుడు, చౌకబారు ఆరోపణలు చేసింది. ఈ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ధరలు ప్రభావితం అయ్యాయి. ఎఫ్‌పిఒను అర్ధాంతరంగా ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఇన్వెస్టర్లకు సొమ్మును తిరిగిచ్చేశాం. షార్ట్ సెల్లర్ నివేదికతో కంపెనీ అనేక ప్రతికూల పరిణామాలూ ఎదుర్కోవాల్సి వచ్చింది' అని వార్షిక నివేదికలో అదానీ పేర్కొన్నారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం షార్ట్ సెల్లర్ చేసిన ఆరోపణలను కంపెనీ సమర్థంగా తిప్పికొట్టింది. సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ కూడా గ్రూప్ కంపెనీలు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని తేల్చింది. కమిటీ సమర్పించిన నివేదిక ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడానికి దోహదపడింది. కంపెనీ వెల్లడించిన వివరాల్లోగానీ, నియంత్రణ పరమైన లోపాలుగానీ లేవని వెల్లడించిందని అదానీ పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో సెబి నివేదికను సమర్పించబోతోందని, ఈ విషయంలోనూ పూర్తి విశ్వాసంతో ఉన్నామని పేర్కొన్నారు. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత అదానీ గ్రూప్ కంపెనీలు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న విషయం విదితమే. ఆతర్వాత కోలుకున్నప్పటికీ, మునుపటి మార్కెట్ విలువను ఇప్పటికీ అందుకోలేకపోయాయి. తాజాగా అదానీ గ్రూప్‌లో భారీగా పెట్టుబడులు పెట్టిన అమెరికాకు చెందిన సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి ఆ దేశ నియంత్రణ సంస్థలు సమాచారాన్ని కోరాయన్న వార్తలతో గత వారం అదానీ గ్రూప్ స్టాక్స్ మరోసారి నష్టాలు చవి చూశాయి.



## జులై 1న హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్ విలీనం

**న్యూఢిల్లీ, జూన్ 27:** ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మార్టిగేజ్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి తేదీ ఖరారైంది. జులై 1 నుంచి ఈ విలీనం అమల్లోకి రానుందని హెచ్‌డిఎఫ్‌సి ఛైర్మన్ దీపక్ పరేఖ్ తెలిపారు. జూన్ 30న ఇరు సంస్థల బోర్డులు సమావేశమై విలీనానికి ఆమోదం తెలపనున్నట్లు పరేఖ్ తెలిపారు. అలాగే హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ డీలిస్టింగ్ ప్రక్రియ జులై 13 నుంచి ప్రారంభమవుతుందని హెచ్‌డిఎఫ్‌సి వైస్ ఛైర్మన్, సిఇఒ కెకె మిస్త్రీ విలేకరులకు వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి గతేడాది ఏప్రిల్ 4న బీజం పడింది. తర్వాత ఈ విలీనానికి సెబి, సిసిఐ, ఆర్‌బిఐ సహా ఇతర నియంత్రణ సంస్థలు ఆమోదం తెలిపాయి. కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద విలీనం అయిన దీని విలువ 40 బిలియన్ డాలర్లు. విలీన అనంతరం ఇరు సంస్థల ఆస్తుల విలువ రూ.18 లక్షల కోట్లకు చేరనుంది. విలీనం అనంతరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సికి 41 శాతం వాటా ఉంటుంది. హెచ్‌డి ఎఫ్‌సికి చెందిన ప్రతి 25 షేర్లకు గానూ హెచ్‌డి ఎఫ్‌సి షేర్‌హోల్డర్లకు 42 షేర్లు చొప్పున లభిస్తాయి. విలీన సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుగా కొనసాగుతుంది.




## యాక్సిస్ నుంచి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్

**ముంబై, జూన్ 27:** యాక్సిస్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తాజాగా నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఇది జూన్ 27న ప్రారంభమై జులై 11తో ముగుస్తుంది. కనీసం రూ.5వేలు నుంచి ఇందులో ఇన్వెస్ట్ చేయొచ్చని సంస్థ సిఇఒ బి.గోప్‌కుమార్ తెలిపారు. నిఫ్టీ ఐటి టిఆర్‌ఐ దీనికి ప్రామాణికంగా ఉంటుందని వివరించారు. ఈ ఫండ్ ద్వారా సేకరించే నిధులను ఐటి సూచీలోని స్టాక్స్‌లో దాదాపు అదే నిష్పత్తి కింద ఇన్వెస్ట్ చేయనున్నట్లు చెప్పారు. తదనుగుణంగా ఇందులో సిప్, ఎస్‌టిపి, ఏకమొత్తంగా ఇన్వెస్ట్ చేయొచ్చని చెప్పారు. అన్ని




వ్యాపారాల్లోనూ టెక్నాలజీ కీలకంగా మారుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఐటి రంగానికి మరింత డిమాండ్ ఉండగలదని, తదనుగుణంగా మరింత మెరుగైన రాబడులు అందుకోవడానికి ఆస్కారం ఉందని గోప్‌కుమార్ తెలిపారు.

## చిన్న సంస్థల కోసం వినూత్న బీమా పథకాలు

**ముంబై, జూన్ 27:** జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ లాంబార్డ్ తాజాగా చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఇ) కోసం మూడు వినూత్న బీమా పథకాలను ప్రవేశపెట్టింది. ఎంఎస్‌ఎంఇ సురక్షా కవచ్ పాలసీ, ప్రాపర్టీ ఆల్ రిస్క్ (పిఎఆర్) పాలసీ, ఐ-సెలెక్ట్ లయబిలిటీ పాలసీ వీటిలో ఉన్నాయి. అంతర్జాతీయ ఎంఎస్‌ఎంఇ దినోత్సవం సందర్భంగా వీటిని ప్రవేశ పెట్టినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ మంత్రి తెలిపారు. సురక్షా కవచ్ పాలసీ, విపత్తుల నుంచి వాటిల్లే ఆస్తి నష్టాన్ని భర్తీ చేస్తుందని, ప్రమాదాల వల్ల జరిగే ఆస్తి నష్టాల కోసం పిఎఆర్ కవరేజీ ఉపయోగపడుతుందని వివరించారు. ఆభరణాల వంటి విలువైన వాటికి ఐ-సెలెక్ట్ లయబిలిటీతో అదనపు కవరేజీ పొందవచ్చని పేర్కొన్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరి వరకు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంకు స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. హెచ్‌డిఎఫ్‌సి విలీనం జులై 1 నుంచి అమల్లోకి వస్తుందన్న ప్రకటన దీనికి కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 446.03 పాయింట్లు పుంజుకొని 63,416.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 126.20 పాయింట్లు పెరిగి 18,817.40 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## టాటా టెక్నాలజీస్ ఐపిఒకు లైన్ క్లియర్..

**ముంబై, జూన్ 27:** దాదాపు 20యేళ్ల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లోకి టాటా గ్రూప్ తన కంపెనీని ఐపిఒ ఫ్లోటింగ్ కోసం తీసుకొస్తోంది. దీంతో ఈ కంపెనీ షేర్ల కోసం అనేక మంది ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒకు మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆమోదం తెలపడంతో ఇన్వెస్టర్ల ఎదురుచూపులకు బ్రేక్ పడింది. రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి వస్తున్న మొదటి పబ్లిక్ ఇష్యూ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లుగా ఉన్న టాటా మోటార్స్ తన 81.13 మిలియన్ షేర్లను, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ తన 9.72 మిలియన్ల షేర్లతో పాటు టాటా కేపిటల్‌కు చెందిన 4.86 మిలియన్ల షేర్లను విక్రయిస్తున్నాయి. ఐపిఒ ద్వారా మొత్తం 95.71 మిలియన్ షేర్ల విక్రయం ఒఎఫ్‌ఎస్ రూపంలో జరుగుతోంది. ఇందులో మెజారిటీ వాటా అంటే 74.69 శాతాన్ని టాటా మోటార్స్ హోల్డ్ చేస్తోంది. ఈ ఐపిఒకు జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బఫ్‌ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఇదే సమయంలో సెబి మరో రెండు కంపెనీల ఐపిఒలకు కూడా ఆమోదం తెలిపింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ లిమిటెడ్ కూడా తమ ఐపిఒలను మార్కెట్లోకి ప్రవేశపెట్టడానికి అనుమతి లభించింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ మార్చిలో సెబీకి డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను రీఫైల్ చేసింది. ఈ క్రమంలో తన ఐపిఒ నిధుల సమీకరణ లక్ష్యాన్ని రూ.1,600 కోట్ల నుంచి రూ.1,200 కోట్లకు తగ్గించింది. ఇందులో రూ.750 కోట్ల తాజా ఇష్యూ ఉంటుండగా, 450 కోట్ల రూపాయలు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుందని వెల్లడించింది.




## అధిక పెన్షన్ దరఖాస్తుకు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 27:** అధిక పెన్షన్ ఎంచుకునేందుకు దరఖాస్తు గడువును రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఒ మరోసారి పొడిగించింది. గతంలో మే 3 నుంచి జూన్ 26 వరకు సమయం ఇవ్వగా, ఇప్పుడు జులై 11 వరకు అవకాశం కల్పించింది. ఇలా జరగడం ఇది రెండోసారి కావడంతో, మరో దఫా పొడిగింపు ఉండకపోవచ్చని భావిస్తున్నారు. అర్హులైన పింఛన్ దారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని పరిష్కరించుకునేందుకు 15 రోజుల పాటు చివరి అవకాశం ఇస్తున్నట్లు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్‌గా నిర్ణయించింది. కెవైసి అప్‌డేషన్‌లో సమస్య కారణంగా ఆప్షన్-జాయింట్ ఆప్షన్ ధృవీకరణలో ఇబ్బంది తలెత్తితే ఏమి చేయాలో ఇపిఎఫ్ఒ సంస్థ వెల్లడించింది. అర్హతగల బాధిత పెన్షనర్ పరిష్కారం కోసం వెంటనే ఇపిఎఫ్ఐజిఎంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. అనంతరం కంప్లైంట్‌కు సంబంధించి రికార్డు నమోదవుతుందని ప్రకటించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.